20 పేజీలు అణా

చందా రు. 4.

R. M. No. 3152.

స్వరాజ్యము

ఆనంద భవనం

మీరు నెల్లూరు వచ్చి
మాకాహారాటలకు
దయచేయుడి.

పి. యల్. రెడ్డి
చాకలవీధి, నెల్లూరు.

సంపుటం 9 | శుక్రవారము - నెల్లూరు - 2-12-38. | సంచిక 47

ఎన్నెటున్న ల్యాండుఆక్టు కమిటీ



పల్లంరాజు



వెంకటాచలంపిళ్లై



జోగయ్య



కుమారస్వామిరాజా



ప్రకాశంపంతులు




రంగస్వామయ్యంగారు



మహబూబ్ అలీబేగ్



వి. నారాయణస్వామినాయుడు



మీర్జాపురం
దివాన్‌బహదూర్

రైతులోకం

బీహార్

మాంఘీర్ జిల్లాలో పారిడిహా అనే గ్రామంలో రైతులు భూమి దున్నుకొంటుండగా జమీందారు మనుష్యులు కర్రలతోనూ, కత్తులతోనూ, పైబడి రైతులను కొట్టారు. ఒకరు చనిపోయారు. ఇద్దరికి బలమైన గాయాలు తగిలాయి. ఈ జిల్లాలోనే [illegible] గ్రామంలో 8 మంది రైతులను 107 సెక్షను క్రింద పోలీసులు అరెస్టు చేసి కేసులు పెట్టారు. [illegible] విధింపబడింది. అక్కడనే సంబంధించిన 21 మంది రైతులు ఒక్కొక్కరు రు 25 లకు డిపాజిట్ చేయవలసి వచ్చింది.

సారన్ జిల్లా రైతుమహాసభ.

కొన్ని శాసనముల విషయమై కాంగ్రెసు జమీందారు ఒడంబడికను, ఇతర శాసనముల చేయుటకు బాధ్యులైన బీహారు మంత్రివర్గము వారిని, కాంగ్రెసు నాయకులను, తీవ్రముగా విమర్శించిరి.

జమీందారులకు అనుకూలముగానుండు పైఖరిని కాంగ్రెసువారు మార్చుకొనకపోయినయెడల, శాసనముల రైతులు సత్యాగ్రహము నవలంబించవలసియుండునని తీర్మానము గావించబడెను.

యు. పి. జమీందారులు

[illegible] ప్రతిఘటించుచున్నా, దీనిని గురించి [illegible] రైతులు జమీందారులు [illegible] సంప్రదింపులద్వారా పర్యటించు చేసుకొనబడవలెనని, కాంగ్రెసు [illegible] మధ్యవర్తిత్వమువలన [illegible] చర్యలను, ప్రతి గ్రామంలో [illegible] ఏర్పాటు చేయవలెననియు సీతాపూరులో జరిగిన జమీందారుల సభలో తీర్మానం గావించబడెను.

గుజరాతు

సూరత్ జిల్లాలో, మాండ్వీ తాలూకా రైతులు శిస్తు నిరాకరణోద్యమం అవలంబిస్తున్నారు. ఆ శిస్తు విధాల జమీందార్లు భయపెట్టారుగాని, రైతులు ఏమాత్రం చలించలేదు. జిల్లా మెజిస్ట్రేటుగారి హెచ్చరికలు కూడా రైతులు పెడచెవిని పెట్టారు. జమీందార్ల స్వంతకమతాల్లో పనిచేసే కూలీలు కూడా యీ ఉద్యమాన్ని ప్రోత్సహిస్తున్నారు.

రేపూడి యస్టేటు

యీయస్టేటులో రైతులకు పట్టాలు సుమారు 40 సంలు క్రిందట యివ్వబడియుండెను.

ఎస్టేటువారు పట్టాలు యిచ్చినప్పుడు రైతాధీనంలోయుండే భూములు సర్వేలో [illegible] పెరిగినచో పెరిగినభూమికి శిస్తుమాత్రం పుచ్చుకొనవలెనేగాని భూమిని స్వాధీనపరచమని రైతులకు కోరగలవారము కామని వ్రాసియిచ్చిరి. తిరిగి సుమారు 7, 8 సంవత్సరముల క్రిందట ఆగ్రామమును ఎస్టేటువారు ప్రైవేటు సర్వే యించునప్పుడు రైతాధీనంలోయున్న భూములకు [illegible] సర్వే చేయించినారు.

[illegible] సంవత్సరం ఎస్టేటువారు [illegible] జమీందారుగారు తాము [illegible] పట్టాలో యున్నదానికంటె హెచ్చుభూమి [illegible] భూములున్నదని [illegible] చేయించి [illegible] [illegible] ప్రయత్నాలు [illegible] రైతులనైనా తాము చేసినది [illegible] కలుగ [illegible] చేయుచున్నారట.

లంకశిస్తు రెమిషను దరఖాస్తులు

తూ. గో. జిల్లాకలెక్టరు సర్క్యులరు

గత అక్టోబరునెలలో విపరీతమగు గోదావరి వరదలవలన లంకలలోని పంటలకు కలిగిన అపార నష్టమునకు రెమిషన్లు ఇవ్వవలసినదిగా జిల్లాలోని రైతులందరినుంచి వచ్చిన కోర్కెలకు ఫలితంగా జిల్లా కలెక్టరువారు క్రింది సర్క్యులరును జారీచేసినారు.

కామిని, మునకపల్లి, పిల్లంక, పెంజెపులంక, మాకేపల్లి, నాగుల్లంక, గ్రామాలలంకలకు శిస్తు రెమిషను దరఖాస్తులు పెట్టుకొనుటకు ఆఖరుతేది 15-2-39 మిర్చి, పాశాలు గాక ఇతరపైర్లు పండించే అన్ని యితర లంకలకు దరఖాస్తు పెట్టుకొనుటకు ఆఖరు తేది 25-1-39 ప్రతి రైతు ఎవరి పట్టాకువారు తమకు కలిగిన నష్టాల వివరాలతో ప్రత్యేకంగా దరఖాస్తులు జిల్లా కలెక్టరువారికి పైతేదీలలో చేరునట్లు పంపుకొనవలెను.

లంక రైతులకు కలిగిన యీనష్టమును దరఖాస్తులతో నిమిత్తంలేకుండా స్వయంగా పరిశీలించి రెమిషన్లు యిచ్చుట ప్రభుత్వ ధర్మమైయుండగా ప్రతి రైతు ప్రత్యేకంగా దరఖాస్తులు పంపుకోవలెనని చెప్పుట రైతులకొరకు నష్టదాయకము. ఎప్పుడు ఎవరికి ఏవిధంగా దరఖాస్తు చేసుకొనవలెనో తెలియని రైతులనేకమందియున్నారు. వీరందరి దరఖాస్తులు వివరాలతో సమయానికి చేరునట్లు ప్రతిచోట రైతుప్రచారకులు కృషిచేయవలెను.

పెన్మెత్స సూర్యనారాయణ,

తూ॥ గో॥ జిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శి

చీమలపాడు ఎస్టేటులో అక్రమాలు

జమీందారి ఉద్యోగస్తులు 1846 ఫసలీకి రైతులవద్ద శిస్తు పూర్తిగా తీసుకొని రసీదులిచ్చి మరల అఫసలీకి వసూలుచేశారు.

1847 వ ఫసలీగాను 1938 లో యిచ్చిన శిస్తును, బకాయి క్రిందకట్టి 1846 వ ఫసలీకి జమకట్టుకొని 1847 వ ఫసలీకి బకాయి వుంచారు

ఈ బకాయిగోరకు రైతుల పశువులను జప్తు నోటీసులు లేకుండానే, అక్రమంగా తోలుకొనిపోయి, కాటాలో కట్టివేశారు.

అనాదినుంచీ అడవిలో పశువులకు పుల్లరిలేకపోయినా, యీసంవత్సరం అక్రమంగా [illegible] వసూలుచేస్తున్నారు.

సూరవరం ఎస్టేటు

చెర్వులోనీరు కమతంభూమి రు 200 లకు పగటిపూట యిస్తున్నా, రాత్రిపూట [illegible] రు 1000 ల భూమికిన్ని వంతులు చేర్పాటు [illegible] ఇచ్చుచున్నారు; చెర్వు [illegible] చేయుట జమీందారుగారి [illegible] అయివున్నది

రు 200 ల భూమికి పగలు 12 గంటలున్నూ రు 1000 ల భూమికి రాత్రి 12 గంటలున్నూ వంతు చేయుట చాలా అన్యాయముగా వున్నది రైతులు రాత్రిపూట కటిక చీకటిలో రాయటకు, [illegible] పాములకు, [illegible] చాలా అవస్థ పడుచున్నారు. కాబట్టి మద్రాసు గవర్నమెంటు వారు మా [illegible] రైతుల [illegible] కలిగించి [illegible] గవర్నమెంటువారు స్వాధీనము చేసుకొనకోరెదము.

యీగ్రామంలో పల్లం యకరం 1 కి అఖరుశిస్తు నెంబ్రులతో రు 13-0-0 ల వరకు గలదు, [illegible] చెర్వులోనికి నీరురాక [illegible] [illegible] జమీందారుగారి శిస్తులు ముందుపుచ్చి చెల్లించవలసిన్ది నే! రెమిషన్ లేదు క్రిందటిసంవత్సరం అనగా సన్ 1847 ఫసలీలో చెర్వులోనికి నీరురాక పంటలు [illegible] [illegible] శిస్తులు వసూలుచేయుచున్నారు.

జమీందారుగారితో మునిచేసుకుంటే మాకు పంట పండినప్పుడు మాకు ఎక్కువశిస్తు ఇస్తున్నారా? రెమిషన్ ఎందుకు ఇవ్వకూడదంటారు.

—ఒక రైతు.

కృష్ణజిల్లా రైతుసంఘ ప్రకటన.

కృష్ణాడెల్టాలో పంటకాల్వల మరమ్మతులు ఎక్కడెక్కడ జరుగవలెనో వాటివిషయమై సి. ఇ. యగ్జిక్యూటివ్ ఇంజనీయరుగారికి పిటిషనులు పెట్టుకొని, వీటికాపీలను జిల్లారైతు సంఘానికి పంపవలెనని రైతుసంఘాధ్యక్షుడు కామినేని వెంకటప్పయ్యగారు ప్రకటించుచున్నారు.

విద్యావతియగు

వైశ్య బ్రాహ్మణకన్య కావలెను.

విద్యావతియైనట్టిగాని లేక విద్య నభ్యసించుచున్నట్టిగాని రూపవతిగాని కుటుంబమునకు చెందిన 16 మొదలు 24 సంవత్సరముల వయస్సుకు మించని ప్రథమ వివాహయోగ్యయగు కన్యగాని లేక పునర్వివాహయోగ్యయగు బాలవితంతు కన్యగాని వివాహము చేసుకొన నిశ్చయించుకొనియుంటిని. ఈ క్రింది చిరునామాకు తమ విద్యారోగ్యతలను, జీవితములోని తమ ఆశయములను తెలుపుచు సంప్రదించగోరుచున్నాను.

(సంస్కర్త)

చిరునామా:—

పుత్తేటి సుబ్రహ్మణ్యాచార్యులు,

[illegible], కరణం,

[illegible], నెల్లూరుజిల్లా.



బీహారుదేశపు జనసంఖ్య 87 కోట్లు. జరుగుచున్న యుద్ధంలో ఇంతవరకూ చనిపోయినవారు 18 లక్షలు. జపానుదేశపు జనసంఖ్య 10 కోట్లు. యుద్ధంలో ఇంతవరకూ చనిపోయినవారు 8 లక్షల 50 వేలు. దీన్నిబట్టి ఒక్కొక్క జపానువానికి 4 గురు చీనావారు చనిపోయినారు. కాని చీనా జనసంఖ్యలో చనిపోయిన చీనావారు ఎన్నో భాగమో, జపాను జనసంఖ్యలోనూ చనిపోయిన జపానువారు అన్నోభాగమే. జపానువారుపరిగెంచే కత్తికి రెండువైపుల పదునున్నట్లుంది!

* * *

చార్లెస్ ఈటన్ అను బ్రిటిషుఆఫీసరు క్రొత్తగా పెండ్లిచేసుకొని భార్యతో చెరూపలేము నుండి హైఫాకు ట్రేన్లు బయలుదేరాడు. తమ కారుమీద ఎక్కడ బాంబులు పడతవో? ని మేము క్రొత్తగా పెండ్లిచేసుకున్నాం. దయ్యల్ని కాల్చొద్దో అని కారుకు వెనకభాగంమీద వ్రాసుకొన్నాడట! దానితోనూ ఉపద్రవములేకుండా చేయించుకొన్నట్లయితే బాగుండేదేమో! ఇది రహస్యం యేమనుకున్నారో!

* * *

ప్రపంచంలో ఉన్న బంగారంలో నూటికి 58 పాళ్ళు అమెరికాసంయుక్త రాష్ట్రాల్లోఉంది.

* * *

ఇస్తాంబుల్ పట్టణంలో దే పెండ్ అనే 94 ఏండ్ల వాడున్నాడు. అతనికిఏండ్లు ముదిరినా వయసు మదగలేదు. ఇప్పటికి పదిమంది పెండ్లాలతో కాపురం చేశాడు. పదోపెండ్లాం అతనిపాలిట రాక్షసట. అదీగాక ముసలిదయింది. అందుకని ఆమెను వదిలిపెట్టి ఆమెకంటే చిన్నదానిని కట్టుకోవాలనుకున్నాడు. విడాకు లివ్వదానికి కోర్టుకెళ్లాడు. పదిమందితో కాపురం చాలక పదకొండోది కీని? అంతవరకుచాలని, ఆయీయనకు అంత మందితో అనుభవించిందిచాలని అతనికి వ్యతిరేకంగా జడ్జీ తీర్పుచెప్పాడట! అతడి మీద కనికరం లేదేమో జడ్జీకి.

* * *

ఇంగ్లాండులో నిరుద్యోగియగు ఇంజనీయరొకడు ఏమీతోచక మోటారుసైకిలు లొకటి తయారుచేశాడు. ఆ సైకిలుబరువు రెండుపౌనులు కూడా లేదట. కాని గంటకు 20 మైళ్లు పోతుంది. ప్రపంచంలో ఇంతకంటె చిన్న మోటారుసైకిలు మరొక్కటిలేదట! ఉద్యోగం లేకపోయినా ఈ మోటారుసైకిలు తెచ్చింది అతనికి సంతోషం.

పుల్లరి తగ్గింపు.

పంచాయితీ అడవులవిషయంలో, అటవీశాఖ వారిక్రిందవుండే అడవులలోకె, రైతుల పశువుల మేతకై పుల్లరి [illegible] వసూలుచేస్తుండే శిస్తులో 100 కి 50 వంతు తగ్గించవలెనని ప్రభుత్వం వారికి ఆలోచనవున్నట్లు వినవచ్చినది. ఈతగ్గింపును పంచాయితీ అడవుల మేనేజిమెంటు అంగీకరించునట్లు తిరిగి వ్రాసుకొన్నప్పుడు ప్రభుత్వంవారు తగ్గింపుకొరకు ప్రకటనచేసెదరని తెలియుచున్నది.


శ్రీమాన్ పండిత చక్రవర్తి శ్యామయ్యంగారు

నెల్లూరు మున్సిపల్ ధర్మ ఆయుర్వేద వైద్యాలయ ప్రధానవైద్యులు ఇట్లు వ్రాసిరి:—

వైద్య పెంచలు నారసింహుని

పెంచలస్ చరర-జక్ (రిజిష్టరు)

చర్మరోగములు కిడిమి పెంపటి దిర్వానథ మున [illegible] కనుగొంటిని. ఒక్కపూటలోనే గుణమియ్యకున్న సొమ్ము వాపసు



చర్మరంజన్ డిపో (రిజిష్టరు),

ట్రంకురోడ్డు, నెల్లూరు.

అంతర్రాతీయ జాతీయ రాజకీయాలు

జర్మనీ అబద్ధాలకు బ్రిటన్ దాసోహం!

శ్రీ జవహరలాల్.



నేడు యూరోపు ఖండంలో ఫాసిజం- సామ్రాజ్య తత్వం నైరాశ్యనీతితోవున్న తాండవ మాడుతూంది. పశుబల ప్రయోగంతో అపరిమితమైన మానవుని జన్మహక్కు అయిన స్వాతంత్ర్యం ఇచ్ఛేయమైన ఆత్మశక్తి నాశనమవుతూవుంది. చిన్న చిన్న స్వతంత్రరాజ్యాలు ఫాసిస్టు దురహంకారానికి బలిఅవుతూ వున్నాయి.

బుద్ధి బలప్రయోగం మూలబడి శస్త్రప్రయోగంల్లో రక్తపు టేరులు పారుతూంది. నేటి ఫాసిస్టు దురహంకార రాజ్యాలు.

కాని మానవుని సహజవాంఛ మైన స్వాతంత్ర్య కృష్ణా అణచిట్టడం శాశ్వతంగా అసంభవమని అర్థమవుతూంది. మారణహోమం వృధా కాలని ఫాసిస్టు తీవ్రమైన రక్తపిపాసుల అంతరంగిక గాథనిది. కాని అది వాళ్ల నాశనానికి దారితెచ్చునన్న తర్కించవలసినది లేదు.

అందుకే బ్రిటిషు సామ్రాజ్య అంతిమ దశలో ఆశ్రయానికివుంది.

ప్రపంచ శాంతికి, న్యాయానికి నీతికి భంగకారి బ్రిటను గతి ఏమవుతుందో భవిష్యత్ కాలగర్భంలో ఏమి ఇమిడివుందో దురూహ్యం అగమ్యం.

నేటి యూరోపు రాజకీయాలమీద ధీమతుడు మాతీరాష్ట్రపతి జవహరలాల్ పండితుడు "నేషనల్ హెరాల్డు"కు ఒకవ్యాసాన్ని ప్రసాదించాడు అదే ఇది:

బ్రిటిషు ప్రధాని ప్రజాపరిపాలనా ద్రోహి.

ఫాసిస్టు దౌర్జన్యానికి యూరోపుఖండంలో ప్రధమ బలిపశువు స్పెయిను దేశంపట్ల బ్రిటను దొరతనంవారి వైఖరి అప్పుడే విశదమయింది. తరువాత ఆస్ట్రియాను తమ దేశంతో చేర్చుకోవలెను అని బ్రిటను ప్రధానామాత్యుడు ఛేంబర్లేను గారు బహిరంగంగానే చెప్పాడు. బహిరంగంగానే అతడీలాగున చెప్పినప్పుడు రహస్యంలో యింకా ఎంతగట్టిగా చెప్పివుంటాడో అని మనం వూహించడానికి మంచి అవకాశంవుంది. బ్రిటను ప్రధానమంత్రి ఫాసిజాన్ని అభిమానిస్తున్న పద్ధతి వల్ల యూరోపుఖండంలో జర్మనీకి అత్యధికమైన బలం కలుగుతూంది. ఛేంబర్లేనుగారు జర్మనీతో నాజీపార్టీకి అనుకూలంగా వుండడంవల్ల అతడు విదేశీకార్యాలయంవారి సలహాను కూడా తిరస్కరించాడు. విదేశీకార్యాలయంలో స్థిరంగా ప్రధానాధికారిగావున్న అధికారిని తొలగించాడు. విదేశీకార్యాలయం కార్యదర్శి ఈడెనుగారుకూడా రాజీనామా యిచ్చారు. బ్రిటను జాతీయప్రభుత్వం కొన్నిరోజులపాటు దౌర్బల్యం కలిగింది.

అది క్వీరంలోనే అంతరిస్తుందనికూడా చాలమంది అనుకున్నారు. పార్లమెంటులో ప్రతికూలపక్షంగా వున్న లేబరుపార్టీవారు బాధ్యతను వహించడానికి భయపడ్డారు. అందువల్ల ఛేంబర్లేను మంత్రివర్గానికి గండం తప్పింది.

* * *

హిట్లరు అబద్ధాల కోరు:

జర్మనీవారు ఆస్ట్రియాను వశపరచుకొన్న తరువాత జెకోస్లోవేకియాను కూడా ఆక్రమించాలనే బుద్ధివారికి పుట్టింది. 'జెకోస్లోవేకియా ప్రభుత్వాన్ని గురించి మాకేవిధమైన దురుద్దేశములేదు' అనివారు చాలా వాగ్దానాలు చేశారు. అప్పటికి నెల్లాళ్లకు పూర్వం ఆస్ట్రియాను గురించి కూడా హిట్లరు ఈలాగే చెప్పాడుగాని, నెలరోజులు తిరక్కముందే దానిని కబళించేశాడు 'సంధిఒడంబడికలకు విరుద్ధంగా జర్మనీవారు ఏ పనిని చెయ్యరు. ఇతర దేశాలను వశపరచుకోవాలనే దురుద్దేశం జర్మనీవారికిలేదు' అని 1935 లోనే హిట్లరు రాజ్యాంగసభలో చెప్పాడు. మధ్యవర్తుల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని జెకోస్లోవేకియాతో ఒడంబడిక చేసుకున్నాడు. కాని యీవాగ్దానముల నన్నిటిని హిట్లరు భంగపరిచాడు.

* * *

17-3-1938 వ తేదీన బ్రిటిషు విదేశీకార్యదర్శి హాలిఫాక్సు ప్రభువు పార్లమెంటు సభలో హిట్లరు వాగ్దానాలను గురించి యిలా ఉపన్యసించాడు.

'పైన తెలిపినప్రకారం జర్మనీ ప్రభుత్వం వారు తన్ను, చాలాసార్లు నమ్మకంగా వాగ్దానము చేశారు గనుక వారు వాటిని భంగపరచరనే మనం గ్రహించవలసివుంది యూరోపుఖండంలో శాంతికి భంగం కలగకుండాచేయదని వారు జర్మనీవారు కూడా కోరుకున్నారనే నేను నమ్ముతున్నాను. వారాలాగు నమ్మేయెడల తమవాగ్దానాలకు ఎంతమాత్రం భంగం పరచకూడదు' అని పార్లమెంటుసభలో హాలిఫాక్సు ప్రభువు చెప్పాడు

* * *

హిట్లరు లోకవంచకుడు

లోకాన్ని వంచించడానికి హిట్లరువంటి నియంతలు మొదట ఈలాగే వాగ్దానాలు చేస్తూవుంటారు. కాని, వాటిని నెరవేర్చాలనే వుద్దేశం వారికించిత్తుమాత్రం వుండదు. అమాయక ప్రజలకీ మోసం తెలియక వారు యీ వాగ్దానాలను నమ్ముతారు. తరువాతవారు ఆవాగ్దానాలను పూర్తిగా భంగపరుస్తారు.

తే 7-4-38 దిన జర్మనీలో జాతేల వుద్దేశం ఎలావుందో మనం ఆలోచిస్తే తెలుస్తుంది మన బలం అధికమైన కొద్దీ ప్రపంచం మనకు తగ్గిపోతూవుంటుంది. వెనుక ప్రపంచం మనలను కొన్ని వరకులు కోరింది. అప్పుడు మనమే ప్రపంచాన్ని కొన్నివరకులు కోరుతున్నాం అని హిట్లరు వాదన.

* * *

హిట్లరు వాదన:

ప్రపంచంలో శాంతి ఏర్పడాలి, ప్రజా పరిపాలన స్థిరపడాలి. అని బ్రిటను దొరతనమువారు మనః పూర్వకంగా కోరేయెడల వారు ఫ్రాన్సు, రష్యా, జెకోస్లోవాకియా దేశాలవారితో గాఢమయిన సంబంధం కలిగివుండాలి. జర్మనీవారు సైనిక బలంవల్ల యితర దేశాలను వశపరచుకోడానికి ఎంతమాత్రము అంగీకరించకూడదు ఫ్రాన్సు, రష్యా, జెకోస్లోవేకియా దేశాలవారు యేకీభవిస్తే అమెరికా సంయుక్త రాష్ట్రంవారు కూడా వీరికి తోడ్పడుతారు. అప్పుడు వీరినిర్ణయానికి హిట్లరు బద్ధుడయి తీరుతాడు. వీరినెవరున్నూ ప్రతిఘటించలేరు. ఇందువల్ల ప్రపంచములో స్వతంత్రం వున్నదని చాటుతుంది. అప్పుడే రాజ్యాల కన్నిటికీ స్థిరమైన రక్షణ కలుగుతుంది. వాదాలు రేగితే మధ్యవర్తుల ద్వారానే పరిష్కారాలు జరుగాలికాని యుద్ధాలవల్ల జరుగకూడదు. ఇంగ్లాండు దొరతనం వారీలాగు చేసివుంటే నాజీలు పూర్తిగా లొంగిపోయేవారు. కాని బ్రిటను దొరతనంవారు కావాలని దీనికి విరుద్ధమైన పద్ధతి నవలంబించారు. మేము జెకోస్లోవేకియా దేశంవారికి సహాయం చెయ్యము అని ప్రకటించారు. అందువల్ల నాజీలకు ధైర్యం అధికమయింది. మీరు జర్మనీవారి వరకులకు అంగీకరించక తప్పదని చెక్కులను భయపెట్టడానికి బ్రిటను దొరతనంవారు రన్సిమను ప్రభువును జెకోస్లోవేకియాకు పంపించారు. జర్మనీవారు గొర్పవైఖర్యాన్ని సిద్ధపరుస్తూవుంటే బ్రిటిషువారు మౌనం వహించారు. జర్మని ప్రభుత్వంవారు క్వేషనులతో కట్టిఅబద్ధాలను కల్పించి ప్రపంచానికి వెల్లడిస్తూవుంటే ఆ అసత్యవార్తలను ఖండించడానికి కూడా బ్రిటిషువారికి ధైర్యం లేకపోయింది.

అసలు అప్పటికి జర్మనీకి ఆయుధబలంగాని, అంగబలంగాని తక్కువ. అదితనిపెట్టే కట్టిలూకరింపుల్లో బ్రిటనును గడగడలాడించి లక్కు వశం చేసుకొన్నాడు.

బ్రిటీషురంగు తేలింది

మనం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఆకాంక్షిస్తున్నాము. ప్రజాపరిపాలనాన్ని కోరుతున్నాం. కాబట్టి ప్రజాపరిపాలనానికి ఫాసిజానికి సంఘర్షణ తప్పింది. అప్పుడు మనం ఫాసిజాన్ని బలపర్చే బ్రిటీషు సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తూ మనదేశసంపదను తినికొనిపోవడానికి అంగీకరించడం తగిందేనా?

అసలు బ్రిటీషు సామ్రాజ్యవాదులు ప్రజాపరిపాలనాన్ని బలపరిస్తే సామ్రాజ్యతత్వాన్ని వదులుకోక తప్పదు.

ఆసంగతి బ్రిటను దొరతనానికి బాగా తెలుసును.

కాబట్టే వారు ఫాసిస్టులకు పూర్తిగా సహాయం చేసారు. వారు అనేకసంవత్సరాలకు పూర్వమే ఫాసిజంను తోడ్పడడానికి నిర్ణయించారు కాని, యిటీవల న్యూకాసిల్ లోను అంతకుపూర్వం గోడెన్ బర్గులోను చానితీహందు జెర్మనీగాడెను లోను నిర్ణయించలేదు. ప్రపంచంలో ఫాసిజంకు అనుకూలపరిస్థితు లేర్పడాలిగాని ప్రజాపరిపాలన పద్ధతికి అనుకూలపరిస్థితు లేర్పడకూడదు అనే వుద్దేశంతోనే అనేకసంవత్సరాలనుంచి బ్రిటనులో జాతీయప్రభుత్వంవారు పనిచేస్తున్నారు ఇంగ్లాండు దేశంలోను ఇంగ్లాండు మంత్రివర్గంలోను ఫాసిజంకు ప్రతికూలురైనవారు కొందరున్నారు. దీనిని నిరోధించ ఫ్రాన్సులో చాలామంది ప్రయత్నించారు కాని లాభంలేకపోయింది.

ఇందువల్ల అమెరికా దేశంవారికి వైమనస్యం చాలా అధికమౌతోంది కాని ప్రస్తుతం బ్రిటిషు దొరతనాన్ని నడిపిస్తూవున్న వర్గంవారు బుద్ధిపూర్వకంగాను దీక్షగాను పెంచుతూంచి యూరోపు ఖండంలో ఫాసిజంనే బలపరుస్తున్నారు.

భారతదేశం- కాంగ్రెసు

ఈవిషయంలో భారత కాంగ్రెసు మహాసభవారు మొదటినుంచీ ఫాసిజంకు ప్రతికూలంగానే వున్నారు. కాంగ్రెసువారు స్వరాజ్యాన్ని కోరుతున్నారు ప్రపంచంలో శాంతి ఏర్పడడం తమ భావ్యపరమని గట్టిగా నమ్ముతున్నారు. ప్రజలందరున్నూ నిష్కళంకంగా జీవనులుగా వుండాలని కోరుతున్నారు. మనుష్యులను దాస్యమునుండి విముక్తులను చేసి ప్రజలను మహోత్కృష్టంగాను, దాయాదంగాను, సాధించడానికి ఇవి దేశాలలో పంచాయతి విషయము లో యితరదేశాల నుంచి వస్తూవున్నటిని భంగపరచడం ఫాసిజంకు మూలాధారాలు కనుక కాంగ్రెసువారు దీనిని పూర్తిగా నిరసించడంలో ఏమిన్నీ ఆశ్చర్యంలేదు.

* * *

సాధుపుంగవునిచే కనిపెట్టబడిన కామామృతం



మొసలితనము లేకుండ చేయుటకు వీర్య పటుత్వము లేని వారికి నూతన శక్తి కలిగించుటకు సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ఈ మహారోగరాజము వెల్లడి చేయుటకు కలగా నేము గలిగితిమి. వాడి తీరుడు లేగా వినా రించిన ఆ ధియున్నారా! గుణము లేనిచో డబ్బు వాపసు యిత్తుము. అర గంటలో వీర్యము రాయి నట్లే చేయును

30 దినముల సీసా రు 4-8-0 చిన్నది రు 2-8-0

(రతిశాస్త్రం ఉచితం)

డాక్టర్. ఎ. కనకరాజు,

చికాకోల్.

మాడుగుల ముఠాదార్ల చేతుల్లో కొండజాతులు పడు హింసలు

—P—

మామూళ్లు జబర్దస్తీ- నిర్బంధపు వెట్టిచాకిరి- లంచాలు- దాస్యపు 'గొత్తి' పద్ధతి- పోడు నిర్బంధాలు—

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘాధ్యక్షులు రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారి విచారణ.

ఆంధ్రరాష్ట్ర జమీన్ రయిత సంఘాధ్యక్షులును, ఆంధ్రరాష్ట్ర ఉపసంఘ కార్యదర్శులు నగు శ్రీ ర. మందేశ్వరశర్మగారు ఈనెల 15 తేది రాత్రి శ్రీ వెంకటాచల శ్రీరామమూర్తిగారును, ధన్వంతరాజు విశ్వేశ్వరరావుగార్లతో ఏజన్సీజాతులవారి పరిస్థితుల విచారణకై వెడలిరి. ఈ విచారణకు సుమారు 1000 మంది కొండజాతులవారు 40 మైళ్లనుంచి 60, 70 మైళ్లదూరము నుండి నడచి శ్రద్ధతో వచ్చిరి. విచారణ మాడుగులలో జరిగినది. వీరి విచారణకు శ్రీ కృష్ణదేవవర్మ, ఏజన్సీజాతులలో పెద్దయైన మల్లి రామయ్యగార్లను కూడా చేర్చుకొనిరి. విచారణ నిజముగా చరిత్రాత్మకమయినదని చెప్పవచ్చును. సుమారు 100 కొండజాతులవారు విచారించబడిరి. విచారణఫలితంగా తేలిన ప్రధానాంశములేవనగా ముఠాదారులు కొండజాతులవారియొద్ద జబర్దస్తీగా వసూలుచేయు మామూళ్ళు, చేయించు కొను వెట్టిచాకిరి. కొండవాని యింటిలో వివాహమయితే, ఆ ముఠాదారునకు రు 50 లు 10 కుంచముల బియ్యము, 1 మేకపోతును కట్నముగా యిచ్చితీరవలెను. ముఠాదారునియింట్లో వివాహమయితే, రయితులంతా చందాలు వేయవలెను. "మగనాలి" అనే కట్నం ముఠాదారులకు ఇవ్వవలెను. అనగా కొండవాని భార్య భర్తను వదలి వేసి మరియొకనిని వివాహమాడితే, పూర్వ పు భర్తకు వారిసంఘము ఇప్పించే జరిమానాలు (సుమారు 30 మొదలు 60 రూపాయలు) మూడవ వంతు ముఠాదారునకు ముట్టవలెను. వెట్టిచాకిరితో కొండవాళ్ళు స్త్రీ పురుషులు కూడా ముఠాదారు తాలూకు సేరిభూమి 100 ల కొలది యెకరాలలో ఊడ్పుట, కలుపుతీత, కూర్పుట, ధాన్యం యింట్లోపోయుట మొదలయినదంతా ఉచితంగా చేసితీరాలి.

2. గొత్తి:—గొత్తి అనగా ఈ కొండజాతి మనుష్యులు తన తాతగారు రూ 100/- లు బదులు పుచ్చుకుంటే, ఋణదాతకు 3 తరముల నుంచి వీరి నాకరీచేస్తున్నా ఋణము తీరలేదని ఇంకా చేయించుకుంటూనే యుంటారు. ఇట్లాంటి వందలకొలది కేసులు మొట్లు విచారణలో మా ఎదుట ఇచ్చినారు.

3 పోడునిర్బంధాలు:—ఇట్టి దాకిరీ ముఠాదారికి కొండవాళ్లు చేస్తున్నా వీరిపోడు వ్యవసాయపు హక్కులను ముఠావారు వకీ నిర్బంధిస్తున్నారు. అదేమంటున్నారంటే రు 150- వరకు పాంపాందాలు విధిస్తారు వందల కొలది మందిని జైలుకు పంపించినారు. ఈవిధంగా వేలకొలది కొండజాతులవారు ముఠాదారుల లాభాల కొరకు నిర్బంధింప బడి వారికన్న ఫలితముగా వుంచి ధనవంతులయి భోగించుచు నివరకు వారికిచ్చిన ధారమయిన వ్యవసాయమును కూడా నిర్బంధిం చుట చాల అధర్మము. ఈ కాంగ్రెసు సర్కారులో ఈనాటికిని కొండలచాటున పడియున్న ఈ కొండజాతివారిని ముఠాదారులు సాగించుచున్న అమానుష చర్యలు రద్దుగావాలి. వీరిలో కాంగ్రెసు సభ్యులుగాను, రయితు సంఘ సభ్యులుగాను చేరినందుకు ముఠాదారులు హింసించుచున్నట్లు తెలియుచున్నది. ఈవిచారణ ఫలితంగా తేలిన అనేక అంశాలతో సమగ్రమయిన రిపోర్టు త్వరలోనే ప్రచురింపబడును.

కొండజాతుల ప్రథమ మహాసభ.

16-వ తేదీని శర్మగారి అధ్యక్షతను మాడుగుల ఏజన్సీ కొండజాతుల ప్రథమసభ సమావేశమైనది 1000 మంది ప్రతినిధులు హాజరయిరి. శ్రీ శర్మగారు ఉపన్యసించుచు తాము సత్య అహింసలను వీడక అధర్మమైన గొత్తినాకరి చేయుట నిరాకరించవలెననియు, ముఠాదారులకు ప్రతిఫలములేని వెట్టిచేయ నవసరములేదనియు, కాంగ్రెసు నందును, ఎస్టేటు జమీన్ రైతుసంఘము నందును సభ్యులుగా ఉండవలెననియు, తమ పరిస్థితులను గూర్చి యదార్థవిషయములతో రిపోర్టును తయారుచేసి ప్రభుత్వమునకు, కాంగ్రెసునకు తమ ఎస్టేటువారికిని పంపించవలెననియు, రానున్న ఎస్టేటులాండు చట్టసవరణలో ముఠాదారీ పద్ధతి రద్దగుటకున్ను పోడు వ్యవసాయపు హక్కులు స్థిరపడుటకున్ను తీవ్రమైన కృషి సల్పవలెనని తెలిపిరి. వారికి ప్రస్తుత రాజ్యాంగమును గూర్చి తెల్పుచు ఇంకను నిజమైన స్వరాజ్యము రాలేదనియు, అందులకై కాంగ్రెసువారు అవసరమైతే చేయబోవు సత్యాగ్రహమునకు తామందరు అహింసా ప్రతిజ్ఞగైకొనవలెను సిద్ధముగా నుండవలెనని హెచ్చరించిరి. మరియు తాము మద్యపానమును పశుమాంసమును వదలవలెననియు ముఠాదారీ సంస్థను తొలగించుటకు తీవ్రమయిన ఆందోళనచేయుచు, వ్యక్తిగతముగా ఏ ముఠాదారునందును ద్వేషముండరాదని అహింసాతత్వమును తీర్థము చేసుకొనవలెనని చేటతెల్లముగా తెల్పిరి. తిరిగి సమయములలో ఆయుర్వేద ఔషధముల దుకాణములుకూడా తమ కొండప్రాంతములలో దొరికే అనేకరకములైన వనమూలికలను త్రవ్వి సహకారపద్ధతిని గవాజాచేయుట, వెదురు, ఈత మొదలైన జాతులలో అల్లికపనులు, రాటము వడకుటచేత పరిశ్రమలను స్త్రీ పురుషులు అవలంబించవలెనని దానియుపయోగములను గూర్చి హెచ్చరించిరి పిమ్మట ఈక్రింది తీర్మానములు అనేకమంది కొండజాతులవారు తమకష్టములను గూర్చి తెల్పుకొనిన పిమ్మట అంగీకృతములైనవి

(1) మాడుగుల ఏజన్సీ గ్రామములలో ముఠాదారీ పద్ధతి అక్రమముగను, అమానుషముగను, కొండజాతులను అత్యాచారముగా హింసించుచున్నందున వెంటనే యీ పద్ధతిని ప్రభుత్వము వారు రద్దుచేయవలెను

2 ఏజన్సీ ప్రాంతములలో వ్యవసాయకులకు ఆనాదిగా ఉన్న పోడుహక్కులను సంపూర్ణముగా రక్షించుటకు యెస్టేటు ల్యాండు చట్టసవరణలో ప్రభుత్వమువారు ప్రయత్నించవలెననియు, తేనెమొదలగు కొండజాతులవారు ప్రస్తుత జమీందారీలలో తీరువాధారామే వసూలు చేయుచున్నందున యీ సభవారు ఆశ్చర్యమునకతో కోరుచున్నారు.

3. మాడుగుల ఏజన్సీ కొండజాతుల ముఠాదార్లవల్ల పొందుచున్న బాధలను గూర్చియు, వారికిగల తదితర కష్టముల గూర్చియు తగువిచారణచేసి వానిని తీర్చవలెనని ప్రభుత్వము వారిని, కాంగ్రెస్ వారిని ఆంధ్రరాష్ట్ర జమీందారీ రైతు సంఘము వారిని కోరుచున్నారు.

4. మాడుగుల ఏజన్సీ జాతులకు అవసరమైన సహాయము చేయుటకు ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘము వారికి అనుబంధ సంఘముగా తాత్కాలికంగా అనగా సక్రమమైన మాడుగుల ఏజన్సీ జమీన్ రైతు సంఘం యేర్పడు వరకున్నూ పనిచేయుటకు యీ క్రిందివారు ఒక సంఘముగా నుండుటకు తీర్మానించడ మయినది.

5. మంగబంద బైలు, బాగులుగడ్డ వగైరాలకు వరకోర్ధింది కట్టలుకట్టి ఏజన్సీ వ్యవసాయమును వృద్ధిచేయ ప్రభుత్వమువారి నీసభవారు కోరుచున్నారు.

6. మాడుగుల ఏజన్సీలలో అధికంగా ప్రబలి పోయిన, దారుణమున్ను, ప్రాచీనకాలపు బానిసత్వమును మరపించునట్టియు "గొత్తి" పద్ధతి (డబ్బుయిచ్చి తరతరముల కుటుంబముల చాకిరీ చేయించుకొనుటను) గూర్చియు, ఋణ నివారణ చట్టము సరిగా అమలు జరగనందున దానిం గూర్చియు విచారణ చేయించి ఏజన్సీ కొండజాతులకు రక్షణ నొసగవలెనని యీసభవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

7 లో అపకేటివు Loan and Sales సంఘమును ఏజన్సీ పర్కు విడుదల నిమిత్తం స్థాపించ వలెనని జిల్లా కోఆపరేటివ రిజిష్ట్రారు వారిని యీసభవారు కోరుచున్నారు

బ్రిటిషు పరిపాలనవల్ల ఇండియాకు బహుమానాలు.

—X—

150 సంవత్సరాల బ్రిటిషువారి పరిపాలనా ఫలితంగా క్రింది మహోపకారాలు భారత దేశానికి కలుగజేయ బడ్డాయి.

1. ఇండియాఋణం రు 1160 కోట్లు-అంటే- మనిషి 1 కి రు 50 లు,
2. ప్రజల ఋణగ్రస్తత రు 1600 కోట్లు-అంటే మనిషి 1 కి రు 65 లు
3. ఆదాయం 1929 లో మనిషి 1కి రు 40 లు, ఇప్పుడు రు 22 లు
4. నిరుద్యోగులు షుమారు 4 కోట్లు
5. స్వంతకమతంలేని వ్యవసాయ కూలీలు

1921 లో 100 కి 29; 1931 లో 100కి 40; ఇప్పుడు 100 కి 50

కృష్ణజిల్లా రైతాంగ విద్యాలయము.

రైతాంగ విద్యాలయ యావరణ యందు మద్రాసు వ్యవసాయ శాఖ డిపార్టుమెంటు వారిచే ఎగ్జిబిషను యేర్పాటు చేయబడినది. ఎగ్జిబిషను 28 వ తేదీన తెరువ బడినది. యీనెల 30 వ తేదీ వరకు వుంచబడును.

గుంటూరు డిమాన్ స్ట్రేటరు మద్దిపల్లి నరసింహారావుగారు 24 వ తేది వుదయం విద్యార్థులకు వ్యవసాయ శాఖవారు చేయుచున్న పని- రైతుల కర్తవ్యమును గురించిన డిమాన్స్ట్రేటరు సాంబశివరావుగారు కృషి శాస్త్రమును గురించి బోధించిరి.

బెజవాడ తాలూకా డిమాన్స్ట్రేటరు దాసరి బాపయ్యగారు సాయంత్రం 3 గంటల వరకు వ్యవసాయ శాస్త్రమునకును యితర శాస్త్రములకును ఎట్టి సంబంధమున్నదో తెలుపుతూ అన్ని శాస్త్రముల సమన్వయమే వ్యవసాయ శాస్త్రమని నిరూపించుచూ విపులముగా ఉపన్యసించిరి.

***

28-11-38 తేది సాయంత్రం 3 గంటలమొదలు 6½ గంటలవరకు శ్రీ రెబ్బా ప్రగడ మందేశ్వరశర్మగారు 10 . పెర్మనెంటు సెటిల్ మెంటును గురించియు, దానివల్ల రైతులకు కలిగిన కష్టములను గురించి ఉపన్యసించుచూ, పెర్మనెంటు సెటిల్ మెంటు రద్దుకావలసిన ఆవశ్యకతలను గురించియు విపులముగా వివరించిరి. తరువాత జమీందారీ విద్రోహము తొలగిపోతేకాని రైతులు అభివృద్ధి పొందుటకు అవకాశములేదని దానికి విధానమును గురించికూడా ఉపన్యసించిరి.

—తలశీల వెంకటనారాయణ

బహిరంగ లేఖలు-

నెల్లూరు జిల్లాబోర్డు ఎలెక్షను భారతం-

అత్తారపు వెంకట్రామిరెడ్డిగారికి-

గత జిల్లాబోర్డు ఎలెక్షనులో కాంగ్రెసు టిక్కెట్టు మీద పోటీచేసిన మీరు ఈనాడు కాంగ్రెసును బహిరంగంగా ధిక్కరించారు. ఇంత పెద్ద అపరాధాన్ని కట్టుకట్టిన మీరు ఇవాళ ఏ మొహం పెట్టుకొని ఓటర్ల వద్దకొస్తారు? తమకు పార్టీ మర్యాదలు తెలిసియుంటే వెంటనే సభ్యత్వానికి రాజీనామాయిచ్చి తిరుగా పోటీయడం గావడం మర్యాద.

—జమీన్ రైతు.

***

దామరపు రంగారెడ్డిగారికి-

రాపైంపాడు.

Sir

కోదండరాంరెడ్డిమీదుండే విరోధంతో కాంగ్రెసుకు ద్రోహంచేయడం న్యాయమా?

—జమీన్ రైతు.

***

అక్కిపనాయుడుగారికి-

కాపువీధి, నెల్లూరు.

ఆర్యా!

తామూ కొండంత మనిషి వనుకొన్నాం. ఇంత పలచగా ప్రవర్తించారేం! శ్రీ రేపి వెంకట్రామయ్యా! ఏం నీసమాధానం?

—జమీన్ రైతు.

***

కృష్ణారావుపంతులవారికి-

సనాతనమందిరం

(Via) భమ్మనకీతీరం

ఆర్యా!

ఈ ఎలెక్షనులో తమకు కూడా పనికలిగిందనిపించిది? తామూ రిటైరైనారుగదా! ఇంకా ఎందుకీ కబ్బులురద?

—జమీన్ రైతు.

***

వేమూరు లక్ష్మయ్యపంతులవారికి-

లాలాచీ ఆశ్రమం,

నెల్లూరు.

మిత్రమా!

20 తేది సాయంత్రం తేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారితో "నిన్ను సెలెక్టుచేయలేదుగదా? నీవు ఆత్మగౌరవంతో నీయిష్టప్రకారం ఎవరికో ఓటు చేయకూడదు?" అని సలహాయిచ్చారట. 20 తేది రాత్రి రామమూర్తిసంధానంతో గోవిందరెడ్డిగారితో మీరు రహస్యంగా సంభాషించారట. పార్టీలు రెండు నీకుమీదొంగా! ఏం చెప్తావు?

—జమీన్ రైతు.

***

అత్తివరపు వెంకట్రామరెడ్డిగారికి-

మీరు గత జిల్లాబోర్డు యెలక్షనులో కాంగ్రెసు పక్ష అభ్యర్థిగా కాంగ్రెసు టిక్కెట్టు మీద నిలచి జయమును పొందితిరి. నిన్న జరిగిన జిల్లాబోర్డు అధ్యక్షుని యెన్నికలో కాంగ్రెసు అభ్యర్థికి ఓటుచేయక ప్రతిపక్షులకు ఓటుచేసి కాంగ్రెసు అభ్యర్థిని ఓడించుటకు తీవ్ర ప్రయత్నములు కూడా చేసితిరి. మీరు విద్యావంతులు అయివుండి కూడా పార్టీమర్యాదలు తెలిసివుండి కూడా అభ్యర్థిత్వము వదలుకొని తిరిగి యెన్నికలో నిలబడవలసి వుండెను. అట్లు నిలబడేదు సరే గదా! అధమం పార్టీసభ్యత్వానికైనామీరు రాజీనామానిచ్చి అన్యపక్షాన్ని స్వీకరించివుండినబాగుండెడిది. అట్లుచేయకపోయినందులకు మేమెంతయో విచారపడు చున్నాము. మీరు యింతటితోనైనా సభ్యత్వమునకు రాజీనామానిచ్చి తిరుగా మీకు యిష్టమున్న యెడల యెలక్షనుకుపోటీ చేయుడము ధర్మము దీనికి మీరు ఏమి జవాబు చెప్పెదరు?

—మవ్వూరు బలరామిరెడ్డి.
— చేవూరు చినపిచ్చిరెడ్డి.

పార్టీ మీటింగు.

నెల్లూరు జిల్లాబోర్డులోని కాంగ్రెసుపార్టీ సభ్యుల 22-11-38 తేది సమావేశములోని తీర్మానాలు-

(1) పార్టీ కార్యదర్శిత్వానికి తేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు యిచ్చిన రాజీనామా అంగీకరించిరి.

(2) పార్టీ సెక్రటరిగా మనుబోలు రంగారెడ్డిగారిని ఎన్నుకొనిరి.

(3) పార్టీచీఫ్ విప్పుగా పొట్లపల్లి గురప్ప నాయుడుగారిని, పార్టీవిప్పుగా రావి అచ్చప్ప నాయుడుగారిని ఎన్నుకొనిరి.

వి. కోదండరామిరెడ్డి,
అధ్యక్షుడు.

వెంకటగిరి లాలూచీ!

ఎవరీ కాంగ్రెసు వర్కరులు?

"వెంకటగిరి లాలూచీ నిజమేనా" అను శీర్షికకు జవాబుగా ఇటీవల "కాంగ్రెసు వర్కర్లు" అనుపేరుతో వెంకటగిరినుండి కొన్ని కరపత్రములు వెలువడినవి. ఈకాంగ్రెసు వర్కర్లు ఎవరో మాకు తెలియదు. నిజమైన కాంగ్రెసువర్కర్లకు పేర్లిచ్చుటకు భయమేల? ప్రస్తుతము ప్రచురించియుండు ఈ కరపత్రములలో ఈ క్రొత్తనీతి గాంధీ వరండోయ్? కాంగ్రెసును- జమీన్ రైతు ఉద్యమమును అణచుటకుగాను జమీందారుని సి. ఐ. డీలు కొంతమంది ప్రచారము చేయుచున్నారు. దాని మానుకోవలెను. మరు కరపత్రములోనైన పేర్లు ప్రకటించ ప్రార్థన.

-పొట్టిముత్యాలుగారి సుబ్బరామయ్య

ప్రెండ్సువారి చిత్రనళీయం.

నలుడు తన రాజ్యంతోకూడా పాత్రాభినయాలు కూడ ఓడాడు.

కామరాజుగడ్డవారి బాహుకపాత్ర నాదవదానికి గేదు- జీవనదానికి రాదు-

సుదేవపాత్రధారి సుబ్రహ్మణ్యం ఫస్టు మార్కులు తీశాడు యిరామర్కుల్లో-

పుష్కరుడు- వీరిని చూస్తే ఏంవ్రాయమంటారు?

వార్ష్ణేయుడు:— చెప్పదగిన విశేషాలేమీ లేవు-

ఋతుపర్ణుడు:— సో- అండ్ సో-

దమయంతి:— పాట మాధుర్యంగా ఉన్నది-

భారతి:— ఫరవాలేదు చతురమతిగా వుంది-

ఫ్రెండ్సుగారూ!

రిహార్సల్సు లేవా ఏమిటి?

—చిత్రగుప్తుడు.

వెంకటగిరి.

వెంకటగిరి తహశీల్దారీ చేసి రైతుల్ని గోడు గుడిపించినందుకు పారితోషికంగా రాఘవులు నాయుడుగారికి దివాన్ పేష్కారీ యిచ్చారు.

పెళ్లూరుపేదల రక్తాన్ని ఓడ్చినందుకు ఉల్లాసంగా వంకతలపాగా కోటయ్యకు వెంకటగిరి తహశీల్దారీ ప్రసాదించారు.

ఇక అధిక శేషాలుడికి దివాన్‌గిరి యిస్తారు కాబోలు?

—ఒక విలేకరి.

పి. సుందరయ్యపై

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీపుచ్చలపల్లి సుందరయ్యగారు ప్రతివారము బెజవాడనుండి సైక్లుచేసి వివిధ ప్రొవిన్షియల్ కాంగ్రెస్ సోషలిస్ట్ ఆఫీసులకు పంపుచుండు వార్తాలేఖలు యికమీదట పంపకూడదనియూ, పంపదలచేయెడల ముందుగా తన అనుమతిని పొందవలెననియూ, కృష్ణాజిల్లా మెజస్ట్రేటు గారు 14 తేదీన ఉత్తర్వు గావించిరి. రాఘవయ్యకు యిచ్చిన నోటీసుకు ఇది తమ్ముడు కాబోలు?

కాల వైపరీత్యం

అందాలరాణి వీధుల్లో
అడుక్కుతినింది.

ఒక పెద్ద భూస్వామికూతురు ఆంటోనియా క్లోటిల్డా అనే ఆమెకు 1888 లో అతికొంతలోని అందక శైలిలో ప్రథమ బహుమానం వచ్చింది. "అందాలరాణి" అని పిలువబడింది. గతవారే ఒక రష్యన్ జమీందారు పెండ్లిచేసుకొంది. కొంత కాలానికి కాలచక్రం మారి దారిద్ర్యములలో అడుక్కుతినింది. ఒకరోజు ఆవు రోడ్డుమీద స్పృహతప్పి పడివుండగా పోలీసులు చూచి, యీమె ఎవరని విచారణ గావించారు వారివిస్మయానికి యీమె అందాలరాణియని కనుగొన్నారు.

సర్వసుధ

నపుంసకత్వమును బలహీనతను నశింపజేయును. కండపుష్టిని ధాతుపుష్టిని కలిగించి శరీరమునకు మిక్కిలి బలమును చేకూర్చును.

1 నెలకు 60 మాత్రలు రు10-0-0 లు.

స్త్రీసుధ

స్త్రీల సమస్త వ్యాధులకు
20 సంవత్సరములనుండి మా అనుభవములో నున్నది.
సైల సరిగ కాకుండుట, బుకుకూల,
తెల్లబట్ట.
సైల అధికముగ అగుట మొదలగువానికి
1 నెలకు 1 తులం రు 3-0-0 లు.

N.B. ఇంకను 250 రకముల ఔషధములును, మరికొన్ని అనుభూత మందులును, మాచే రచింపబడిన ప్రసిద్ధములగు ఆయుర్వేద గ్రంథములును మావద్ద దొరకును.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ.

మాఅనుభవమందులకును గ్రంథములకును ప్రసిద్ధముగు ప్రతిపాపులోను అడుగవలయును.

ఆంధ్రహోరాం-

—మద్రాసులో.

ఆంధ్రుల ప్రత్యేక వ్యక్తిత్వం
కోసం స్థాపించాము దీన్ని—
పచ్చళ్లు- పులుసులు- ఊరగాయలుఅన్నీ ఆంధ్రపద్ధతి మీదనే.
భోజనమేగాదు- బసలు గూడ.

ఆంధ్రహోరాం,
61- లక్ చర్చిరోడ్డు
మైలాపూరు- మద్రాసు

గ్రామ మునసబుల పరీక్షా ప్రదర్శిని

మొదటిభాగము 1938.

శ్రీయుత వాకంద్రిగారగు బాలేమర్తి లక్ష్మీనరసింహంగారివల్ల రచియింపబడినటువంటి గ్రామమునసబుల పరీక్షాప్రదర్శిని మొదటిభాగము అను పుస్తకము నూతనముద్రణ- (1938 సెప్టెంబరు)
కావలయువారు:
బాలేమర్తి నాగభూషణరావు,
అరండలుపేట, గుంటూరు.

కామాక్షీ మెడికేటెడ్ పండ్లపొడి.

ఈ పండ్లపొడి సమస్త దంతవ్యాధులను నిర్మూలించి దంతములను కాపాడును. దీనికి సాటిలేదు. వెల స్వల్పం- ఫలమధికం.
అన్నిచోట్లదొరుకును. వెల 0-0-6 మాత్రమే.
కామాక్షీ మెడికేటెడ్ పండ్లపొడి
ట్రంకురోడ్డు, నెల్లూరు.

కందుకూరు తాలూకా వార్తలు.

—X—

రాళ్లపాడు ప్రాజెక్టు

ఈ ప్రాజెక్టు కందుకూరు తాలూకాలోని రాళ్లపాడు గ్రామముదగ్గర సుమారు 78 మైళ్ల నుండి ప్రవహించు పిల్లాపేరుకు 18 మైళ్లనుండి ప్రవహించు మన్నేరును యీరెండు యేర్లయొక్క ప్రవాహమును అడ్డకట్టుటకే యేర్పాటు చేయబడుచున్నది. యీనీటిచే సుమారు 18000 యకరముల భూమిపారుదల అగుననియు, యీ ప్రాజెక్టు నిర్మాణమునకై 27 లక్షల రూపాయలు గవర్నమెంటువారు ఖర్చుపెట్టవలసియుండుననియు, యిది మెట్టపాడు ప్రాజెక్టుకన్న శ్రేయస్కరమైనదనియు తెలియుచున్నది.

యీప్రాజెక్టు యేర్పాటుచేయు విషయమై చాలాకాలమునుండి ఆలోచనలు జరుగుచున్నవి సుమారు 80 సంవత్సరముల క్రిందట యిది యేర్పాటు చేయవలయునని ప్రయత్నములు జరిగెననియు కొల్లలు వగైరాలువేసి నీరు పారుదల కాలువకై కొంతభూమిని పినపోయించినట్టును, ఆహద్దురాళ్లు నేటికిని కనుపించుచున్నట్టును గూడా తెలియుచున్నది. అప్పుడు ఆప్రయత్నము యెందులకు విరమింపబడినదో తెలియదు గాని యిటీవల సుమారు 2 సంవత్సరముల క్రిందట గవర్నమెంటువారు యీప్రాజెక్టు యేర్పాటుచేయుటలకు రైతులు యీపొలములకుగాను నీటితీర్వ వారికిష్టమొచ్చిన యెంతయిచ్చుకొనగలరో తెలియజేయవలయునని కోరగా రైతులు అందరును సంప్రదించుకొని ప్రాజెక్టుకలని వ్యాకోపాహముతో యకరం 1 కి రు 7 లు వరకు నీటితీర్వ కట్టగలమని వొప్పుకొనియుండిరి.

యిప్పుడు మరల గవర్నమెంటువారు యీ ప్రాజెక్టునకై ఖర్చుపెట్టు 27 లక్షల రూపాయలకు 100 కి రు 4 లు వడ్డీగిట్టుటకు 18000 యకరములకు దామాషా ప్రకారం యకరం 1 కి రు 9—10—0 లు నీటి తీర్వకట్టుటకో, ఆయకట్టులోని రైతులు Inclusion Fee కట్టుటకో వ్రాతమూలకముగా తెలియపరిస్తే యీప్రాజెక్టు పని తలపెట్టుదుమని తెలుపగా పంటలు సరిగాలేక బుణగ్రస్తులై కృంగి కృశించియున్న రైతులు ప్రాజెక్టుకవస్తున్న కరవు లేకుండాను అందులో Inclusion Fee కట్టజాలమనియు, యకర 1 కి నీటితీర్వ రు 9-10-0 లు కట్టుటకు సమ్మతింతుమనియు తెలుపుకొనిరి. మెట్టశిస్తు, సెస్సులు వగైరాలు కలిసి యకరం 1 కి రు 15/- లు శిస్తు అగుచున్నది. యీపొలములను మాగాణిక్రిందికి మార్చుటకై యెంత వ్యయపెట్టవలసియుండునో తాను సంవత్సర మంతయు రెయింబవళ్లు కష్టపడిన యీపొలములో యెంత పండించగలరో సేద్యపు ఖర్చులు వగైరాలు యీశిస్తుపోను రైతుకు యేమి మిగులునో దేవునికే యెరుక. అయితే శ్రీ కందుకూరు తహశీల్దారు వారు యీవిషయమై గుడ్లూరు, బద్దిపూడి, పూరేటిపల్లె వగైరా 18 గ్రామముల రైతులను వకచోటచేర్చి వారికి ప్రస్తుత ప్రభుత్వ వైఖరియు, రైతుయొక్క యీ అవకాశమును అన్నియు నచ్చచెప్పి వారలను కార్యోన్ముఖులుగా చేసినందులకు ప్రశంసార్హులు.

రెడ్డికాలువ

మాచవరం చెర్వులోకి సుమారు 7, 8 మైళ్ల దూరమునుండి (పిగ్రాభువా అను కోటదగ్గరనుండి) పూర్వము ఎవరో రెడ్డిగారు వక కాలువను త్రవ్వించెననియు ఆకాలువనుండి మన్నేరు యీచెర్వులోకి ప్రవహించుచు పంటలు పుష్కలముగా పండుచుండేవనియు ఆకాలువక్రమేణా పూడి పోయినదనియు దానిగట్లు మాత్రం యిప్పటికిని ఇరుప్రక్కల కనుపించుచునే వున్నవనియు తెలియుచున్నది. యీ కాలువ పూడిపోయిన పిమ్మట చుండిగుండమునుండి సుమారు 15 మైళ్లనుండి రావలసిన చిన్నప్రవాహము మాత్రం యీచెర్వులోకి ప్రవహించుచున్నది కాని దీనివల్ల తగినంత నీరు చెర్వుకు వచ్చుటయు పంటలు సరిగా పండుటయు లేదు.

యిటీవల సుమారు 84 సంవత్సరముల క్రిందట గవర్నమెంటువారు యీరెడ్డికాలువను బాగుచేయుటకు 60 వేలు రూపాయలు కావలయునని యు అందులకై రైతులు 80 వేలు రూపాయలు యివ్వవలయుననియు కోరిరి. దానిమీద రైతులు 8000 యకరములకు యకరం 1-కి రు 10/ లు వంతున దామాషా పెట్టుకొని సర్కారువారికి 80 వేలు రూపాయలు వసూలుచేసియిచ్చిరి. అంతట గవర్నమెంటువారు సదరు కాలువకై 8 లక్షల రూపాయలు యెస్టిమేటు కావలయుననియు యీ 60 వేలు రూప్యములు చాలవనియు అందుచే యీద్రవ్యము వుపయోగమూలేదనియు తిరిగా రైతులకు యిచ్చివేసిరి. రైతులు మిక్కిలి అభిమానతో నీటిసౌకర్యము లభింపగలదని వసూలు చేసి యిచ్చిన 80 వేలు రూప్యములు గవర్నమెంటువారు తిరిగి వారికి యిచ్చివేయుటయు రైతులకు ఆశాభంగము కల్పించి మరల ఆపనిని ప్రభుత్వము తలపెట్టకుండుటయు మిగుల శోచనీయము.

రైతాభ్యుదయమునకు రైతే మూలపురుషుడై యున్నాడు. అట్టి రైతుఅభ్యుదయము సస్యముల మీదనే ఆధారపడియున్నది. ఆసస్యోత్పత్తి తగినంత నీటివసతిలేనిదే కలుగుటలేదు. కాబట్టి రైతుల కష్టములను తీర్చుటకు కంకణము కట్టుకొన్న నేటి కాంగ్రెసుప్రభుత్వమైనను యీ రైతుల దీనాలాపము నాలకించి సదరు రెడ్డికాలువ వలన గాని వేరువిధముననగాని తగినంత నీటివసతిని కలిగించుటకు కృషిచేసి దీనరైతులకు జీవనాధారము కలిగింపవలసినదని ప్రార్థన.

గుడ్లూరు.

చిత్రమైన దొంగతనము:

తే 28-9-88 ది రాత్రి వచ్చిపుణుకు కింగయ్యగారి కొట్టుకు దొడ్డిమైపు కన్నముచేసి యింట్లో యినుపపెట్టె, ధాన్యము, బంగారు వస్త్రములు, నగలు వగైరా అన్నియు తీసుకొనిపోయిన చిత్రమైన దొంగలు 1982 సం॥ పూర్వపు అచ్చాటెండు బొమ్మలు రెండుమాత్రము తీసుకపోయినారని కింగయ్య రిపోర్టు యిచ్చినాడట. పాపము సబ్ యిన్స్పెక్టరుగారు కేసును త్రిప్పు అపుటు చెయ్యాలని అచ్చట నేలమీద కాలిఅడుగులకు, గోడమీద అనించబడిన చేతివేళ్ళకు ఫోటోలు తీయించి మెడ్రాసు F. P. ఆఫీసుకు పంపుట, కన్నపు వైశాల్యము తీయుట, గ్రామంలోవుండే అనుమానస్తులందరిని పట్టిచూచుట యీ వగయిరా పనులన్నీ చేశాడు. యీ కన్నము వైశాల్యము 14 X 7½ అంగుళములని తేలింది. యీ కన్నము గుండా మనిషిలోపల ప్రవేశించడమంటే కైలులోని మూడిబెజ్జంలో యేనుగ దూరే సామెత స్ఫురణకొచ్చే టట్టున్నదట. సబ్ యిన్స్పెక్టరుగారి శ్రమకు కేసు నిజమైతే నిలకడమీదనైనా తేలదంటారా.

శ్రీమాన్
ఆయుర్వేదభూషణ
పండిత

ఏటూరు శ్రీనివాసాచార్యులవారి సుప్రసిద్ధ ఔషధములు.

పూర్ణచంద్రోదయము:- స్వర్ణమిశ్రితము, స్వర్ణము సిందూరరూపముగ నిండు చేరియున్నది. బుద్ధి బలమును, భుజబలమును, కామోద్దీపనమును, కలిగించును. క్షయాది సమస్తరోగములను కుదుర్చును. ఆయుర్వృద్ధిని కలిగించును.

(తయం తులం 1 కి రు 12-0-0)

స్వర్ణమాలినీవసంతము:- ధాతుగతజ్వరము, పురాణజ్వరము, క్షయజ్వరము, మలేరియాజ్వరము, సన్నిపాతజ్వరము, వీనికి దివ్యౌషధము, బలకరము. తు॥ 1 కి రు 12/- మోతాదు 1 కి రు 0-2-0.

వసంతకుసుమాకరము:- మధుమేహము మొదలగు సమస్తమూత్రవ్యాధులు, కాస మొదలగు శ్వాసకోశవ్యాధులు, వీనిని పోగొట్టును. శరీరమునకు బలమొసంగి ఈ యౌషధసేవనము చేసినవారినందరిని వసంతకాలమున వృక్షములు, లతలు, చిగిర్చి పుష్పించి ఫలవంతములగునటుల నవయౌవనులనుచేసి, వసంతకుసుమాకర మనుపేరును సార్థకము చేయుచున్నది. తులం 1 కి రు 16-0-0 లు మోతాదు 1 కి రు 0-8-0 లు.

రజత చంద్రోదయవటి:- 'సవామేహము' అనశ్వేవాయు, గనోరియా, ఉపదంశ వ్రణములు వీనికి దివ్యౌషధము. క్షీణించిన అంటువ్యాధులను మొదలంట పోగొట్టి శుక్రధాతువునకు బలము నొసగును. దీనికి పారిజాద్యరిష్టమును అనుపానముగ సేవించుటయుక్తము. తు. 1 కి రు 5-0-0 లు మోతాదు రు 0-1-0 లు.

స్మృతిసాగరరస:- ఉన్మాదమును గంటలలో కుదుర్చును. మోతాదు 1-కి 0-1-0 దీనికి మాలకంగంధారిష్టమునుగాని, మాకులుంగ రసాయనమునుగాని, అనుపానముగ సేవించవలెను

(ప్యాకింగ్ పోష్టుఖర్చులు ప్రత్యేకం)

గవర్నమెంటు ఇండియన్ మెడిసన్ స్కూలు సెంట్రల్ బోర్డువారిచే ప్రకటింపబడిన పుస్తకములోని సమస్తౌషధములును - ఓషధులును మావద్ద సిద్ధముగనున్నవి.

ఇండియన్ మెడికల్ స్టోర్సు అండ్ డిస్పెన్సరీ,
టవున్ హాలుకు ఎదురుగ, నెల్లూరు.

గంజాయి కేసు:

తే 2-11-88 ది యీ గ్రామంలోని గవుళ్ళ మునిపి. వకరు గంజాయి వల్లమందు వైనెప్పు లేకుండా అమ్మకుంటే హఠాత్తుగా సబ్ యిన్స్పెక్టరు వచ్చి పట్టుకొని కేసుపెట్టినాడని తెలియుచున్నది.

దొంగలు పట్టుబడుట

తే 8.—11—88 ది రాత్రి సుమారు 10 గంటలప్పుడు చాటూరు లక్ష్మంగాడు, చంద్రుగాడు అనువాండ్లు యేలూరుపాడునుండి మేకలను దొంగతనముగా పట్టుకొనివచ్చి కోయుచుండగా అలాటు మీద సబ్ యిన్స్పెక్టరు గ్రామాధికార్లతోటి అక్కడమునకు వెళ్లగా నేరస్తులు వీరి రాకడ గ్రహించి పారిపోవసాగిరి. వెంటనే సబు యిన్స్పెక్టరు వగయిరాలు పాహసించి వారల తరిమి లక్ష్మంగాడు అనువానిని మాత్రం పట్టుకొనిరి. తక్కినవాడు పరారుతో వున్నాడు.

ఆరోగ్యం

గ్రామంలో జనము మొలలోతులురదలో నడుస్తున్నా, వీధులు రాళ్లు రప్పలు పుల్లాకులతో నిండియున్న గ్రామముయొక్క శానిటేషన్ విషయం పంచాయతీబోర్డువారికి యేమీ పట్టకపోయినా సబ్ యిన్స్పెక్టరువారి ధర్మమైనా గ్రామమునకు అనారోగ్యకరమైన వీధులలోకి మురుగు కాల్వలనీళ్లు రావడం, పెంటదిబ్బలు దార్లలోనే పోయడం, వీధుల్లో యెప్పుడూ సరకుబండ్లు నిలిపియుంచి రాకపోకలకు ఆటంకము కలుగచేయడం లేకుండాపోయింది. రోగముతప్పినతర్వాత మాత్రం కట్టుకు చేదానికన్నా రాకుండా చేసుకోవడమే మేలు అనేసామెత ఆరోగ్యముయొక్క ప్రథమ సూత్రమేగా గమనిస్తే!

పంచాయతీబోర్డు.

మిట్టపాలెమునకు వేసిన వీధి లాందరు సంవత్సరమునకు వెలుగా తే 16-11-88 ది శుభముహూర్తమున మరల బయిటికి తీసుకొని వచ్చి వెలిగించబడింది పంచాయతీబోర్డుగారూ! ఇన్నాళ్లనుంచి అది యే సౌధములో వెలుగుతుండేదో తమకు తెలియదంటారా! తమకుండే వ్యాపకంలో పట్టదంటారా!

—లోకసంచారి.

బుచ్చిరెడ్డిపాళెం

డి. పి. డబ్లువారి మరీకు.

బుచ్చి, కశ్వేరు మట్టిరోడ్డు కంకరవేయు కంట్రాక్టరు జస్టీసుబంధువు పొట్ల వెంకటసుబ్బయ్యగారి కంట్రాక్టు వారది.


దీనికి కావలసిన కంకర దూరాన్నుండే లోకల్ ఫండువారి క్వారీనుండి. ఎస్టిమేటు రేటుగూడా ఆదూరాన్నిబట్టే వాస్తిచేశారు.

కాని కంట్రాక్టరు ఆక్వారీనుండిగాక దగ్గరగా వుండే డి. పి. డబ్లు దగ్గర క్వారీనుండి తోలి దూరపు రేటు తీసుకొంటుండేవాడు.

దీన్ని లోకల్ఫండు అసిస్టెంటు యింజనీరు పట్టుకొన్నాడు. అటే జిల్లాబోర్డు ప్రెసిడెంటు జస్టిసు గోయిందన్న ఉంటే ఎన్నిగుండెలున్నవి అసిస్టెంటుయింజనీరు పట్టుకోవడానికి. అందుకనే ఎంత ప్రయత్నించినా నెంబర్లు వినపోయిరి.

డి. పి. డబ్లు క్వారీలో కంకర తీస్తుంటే కండ్లు తెరుచుకొని చూస్తున్న డి. పి. డబ్లు డిపార్టుమెంటును మరీకు అంటే తప్పా!

— బుచ్చి విశేషకరి.



—రవి.

మన టాకీలు

మనఫిల్ముల ప్రకటనలు చూస్తే దేనికది అత్యుత్తమ ఫిల్మని- కళావంత మైన గొప్ప చిత్రమని సవాల్ చేస్తున్న ట్టు వుంటుంది.

తీరా ఫిల్ము విడుదలై తెరమీద చూడడం తటస్థిస్తే మనటాకీలు ప్రకట నలో వున్న కళా మయత్వం గాని, వుండదు. దీనినిబట్టి మనఫిల్ము ప్రకట నలు నేటిబీరకాయల సామెతంట బాగుటుందా?భావ్యమా?

***

రాజన్ మంత్రి రాద్ధాంతం

మొన్న మద్రాసులో రాజన్ మంత్రి ఒక అరవవాళ్ల సభలో "ఆం ధ్రులు ప్రత్యేక రాష్ట్రం ఆసించడం సంకుచిత తత్వమని విశాల విశ్వజా తీయతకు విరుద్ధంగావుందని" చాటాడు

కాని రాజాజీ ప్రధాని ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రం కోరడం నాకు సమ్మ తమే దానికి నేనూ నాశక్తికొలది సహా యం చేస్తానని చెప్పాడు.

కాని భాధ్యతగల రాజన్ మంత్రి ఆలా సంకుచిత బుద్ధితో ఆంధ్రుల్ని అన డం దురుసుతనమా? తెలివి తక్కువ తనమా?

లేదు కాంగ్రెసు భాషా ప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతానికి ప్రతికూలుడా?

రాజాజీ రంగు తేల్తోందీ?

అధికార పదవుల్ని స్వీకరించక ముందు రాజ్యాంగ చక్రాన్ని నడపడం మహా కష్టమను కున్నాంకాని, అది యిప్పుడు మాకరతలామలకమైంది. మే మెటు తిప్పితె అటు తిప్పగలం- రాజ్యాంగ నిర్వాహణ మా చేతిలో వుంది, గవర్న మెంటు మనపై రుద్ది నా దానిని నడిపించి చూస్తే మనకు తగియున్నగవర్నమెంటుగా మారిపోయె విశేషం దాని లోనే వుంటుందని మద్రాసు ప్రధానామాత్యుడు చక్రవర్తు ల రాజగోపాలా చారిగారు చెప్పారు ఒక సభలో. నిజంగా అలాంటి మాట లు బాధ్యతగల కాంగ్రెసు ప్రధాని చెప్పడం చూస్తే ఆ పదవికి ఆయన తగినట్టుంది.

అసలు కాంగ్రెసు ఆశయాల్ని కాం గ్రెసు మానిఫెస్టోను మరచి వాళ్ల యిష్ట ప్రకారం ప్రజా ప్రతినిధులై తల్కడం వాళ్ల వ్యక్తిగత నిరంకుశమా?

అదే అయితే ప్రజల అవిశ్వాసానికి గురికావలసిందే. పదవీ నిర్వహణానికి చేతకానితనాన్ని చూపవలసినదే. ఆయ న మాటల్లో వుద్యోగ స్వీకరణలో చెపినట్టు ప్రభుత్వమే కాంగ్రెసు- కాం గ్రెసే ప్రభుత్వం అని చాటింది జ్ఞాపక మొస్తుంది.

అందులో మనరాజాజీకి మితవాద తత్వం శల్యశల్యానికి జీర్ణించి పోయి నట్టుంది.

రాజాజీగారి ధోరణిలో ఫెడరేష న్ను కూడా చవిచూసేటట్టు ధ్వనిస్తుంది.

***

నిజంగా ఫెడరేషన్ కు ప్రధాని రా జాజీ అనుకూలుడయితే ఏరు దేశానికి చేసిన సేవంతా విఫలమైనట్టే- అసలు వారేమీ చేయనట్టే అవుతుంది.

కార్మిక కర్షక వర్గానికి ద్రోహం చేసిన వాడవుతాడు.

బ్రిటిషు ప్రభుత్వం నూతన రాజ్యాం గాన్ని దాస్యబద్ధుల్నిచేసి మనపై రుద్ద డంలో విజయంగాంచింది.

ఇక దాని స్వరూపం ఫెడరేషన్ను కూడా అన్నమాట.

***

అసలు బ్రిటిషు రాజకీయ వేత్తలు చెప్పేది అదేగా. ఫెడరేషన్ను మొదట రుచి చూడండి - సరిపడకపోతే తోసె య్యండి అనేగా. మరి రాజాజీగారి మా టలు బ్రిటిషు ప్రభుత్వానికి ఎంత బలం యిస్తాయో వేరే చెప్పాలా?

***

అటు సుభాసుబాబు జనహార లాలు ఫెడరేషన్ను దగ్ధంచేయాలని ప్రకటిస్తూ భారత రాజ్యాన్ని భారతీ యులే నిర్ణయించుకొని పాలించాలని ఒకరు తెచ్చిపెట్టిన రాజ్యాంగ విధానం పనికిరాదని ఘంటా పదంగా చాటుతూ త్వరలో బ్రిటనుకు తన కాంగ్రెసు అం త్య సందేశాన్ని యివ్వటానికి దేశాన్ని ఆయత్నంచేస్తూ సంయుక్త ప్రతిఘట నకు సంసిద్ధంగా శక్తులు ఐక్యంకావా లని పుద్బాటిస్తూంటే-

ఏమి రాజాజీగారి దాసోహంధోరణి! కాంగ్రెసుమంత్రులు జోహుకుం వాలా స్వతంత్ర ప్రియులా? అందుకే పదవులు పనికి రావన్నారు సంపూర్ణ స్వాతంత్ర కాంక్షాపరులు కాంగ్రెసు సోషలిస్టులు తీవ్రవాదులు, యువకులుకమ్యూనిస్టులు.

***

అఖిలభారత సంస్థానాలదివాన్ల రాష్ట్రపతి.

'సంస్థానాధీశులు కాలాను గతంగా నడుచుకోవాలి సంస్థాన ప్రజల స్వతంత్ర సమరం సమసిపోదు వాళ్లకు బాధ్యతా యుత ప్రభుత్వం ప్రసాదించవలసినదే'' అని హెచ్చరిక చేసాడు బొంబాయిలో ఓడదిగిందే జవహార్ పండితుడు.

అంతకంటె లండన్ టైమ్సు పత్రిక ప్రవేటుగా చెప్తూంది.

"సంస్థానాల్లో బాధ్యతాయుత ప్ర భుత్వాన్ని ప్రవేశపెట్టవలసిందే!

ఈసమయంలో కాంగ్రెసు వైఖరి సక్రమమైంది."

అంతేకాదు

"సంస్థానాలలో రాజకీయ సంస్క రణలను ప్రవేశపెట్టమనడం మాకు స మ్మతమే"అన్నాడు భారతమంత్రి జట్లం డు ప్రభువు.

మరి దివానుల రాష్ట్రపతి సర్. సి పి. సచివోత్తంగా రేమంటారు?

సర్!

మాస్టరు: (కొత్త పిల్లవాడితో): అబ్బాయి నీపేరు ఏమిటి?

పిల్లవాడు: 'రామస్వామి'

మాస్టరు: టీచరును సంభోదించే ముందు మర్యాదసూచకంగా 'సర్' అనాలి తెలిసిందా. మరి యీసారి చెప్పు నీపేరేమిటి?

***

పిల్లవాడు: 'సర్' రామస్వామి,

ఆలాగావుంది రామస్వామి నాయ కర్ ను 'మహాత్ముడ'ని ఆంటీ హిం దీ వీరులు జస్టిసు వాలాలు అనడం పొగడడం. జనవాణి ప్రచారం చే యడము. అసలు రామసామినాయ కర్, బాసుదేవుగారిద్దరు అన్నద మ్ములు అసభ్య ప్రవర్తన్నల్లో. ఇక జనవాణిఆంటీ హిందీ కూలి పత్రిక.

***

తెలుసా!

ఒకడు: తామేనా ధర్మారావుగారు?

ఇంకోడు: అవును నిన్నుఎప్పుడు చూ సినట్టు జ్ఞాపకం లేదే!

ఒకడు: సంవత్సరం క్రిందట తమకు నెల్లూరులో గొప్ప అఖిలఆంధ్ర కాం గ్రెసేతర సభ జరిగింది జ్ఞాపకం వుందా?

ఇంకోడు: వుంది. అయి తేఏమంటావు?

ఒకడు: ఆసభలో మీకు నల్ల జెండా లు చూపించిన వాడిలో నేనొకణ్ణి.

***

మగ నర్సులు

నాగరికత- సభ్యతా జీవనం ఎక్కు వగా మగవాళ్ల దగ్గరే వుందంటుంది అఖిలభారత మహిళా సంఘానికి అధ్య క్షత వహించిన బీగం అమురుద్దీన్ శ్రీ మతిగారు. అందుకే కాబోలు మగమం త్రసానులు శిశూష్రకు కావాలంటూ డాక్టరు రాజన్ మంత్రిగారు గోలచేస్తు న్నారు.

కాని ఇప్పుడున్న నర్సులకే వుద్యో గాలు లేక అల్లాడుతూంటే గోరు చుట్టు పైన రోకటిపోటా?

కిసాను సంఘాధ్యక్షుని ప్రకటన

యు. పి. ప్రభుత్వమువారు యింత వరకును రైతులకు ఎట్టిమేలు చేయలేద నియు, జమీందారులు కాంగ్రెసువారి తో లాలూచీపడి కిసానులను హాతమా ర్చి, వారి ఆస్తులను తీసుకొన ప్రయత్నిం చుచున్నారనియు, శాంతంగా తిరుగ బడుటయే రైతుల కికన యుండేమార్గ మనియు, ప్రస్తు పరిస్థితులలో అట్లుచే యక తప్పదనియు అఖిలభారత కిసాను సభాధ్యక్షులు స్వామి సహజానందగారు ప్రకటించుచున్నారు- —

రామకృష్ణ ఖాదీ భాండారం

ట్రంకురోడ్డు — నెల్లూరు.

మావద్ద అన్నివిధములైన శుద్ధఖద్దరు రకాలు దొరుకును.

సన్నము - జరీపేటు - రాజపాళెం- పొందూరు - గనుపూరు అన్నిరకాలు ధోవతులు - అంగవస్త్రములు - సాదాగీరల వర్టి గు రకాలు, తుండ్లు అన్నివిధములైనవి కలవు.

ఇంకా అవసరమయిన రకాలు ఆర్డరిస్తే నేయించియిస్తాము గూ క.

వెల సరసం - ఫల మధికం.

రాయవరపు జగన్నాథం,

ప్రొప్రయిటరు.



మన ఫిల్ములు బాగుపడాలంటే

మన తెలుగు టాకీలు బాగా రాణించడంలేదు అని ఒక విమర్శకుడు అన్నాడు. అసలు మన ప్రొడ్యూసర్లు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోకుండా ఏవో లక్షలు లక్షలు ఖర్చుచేసి పౌరాణిక చిత్రాలు తీయడం ఆరంభించారు.

గుర్రపుపందేల లాటరీలాగ యీ దెబ్బతో వస్తాంది లేకపోతే పోతుంది.

అదృష్టం ఎలాపట్టుకుంటుందో అని మన ప్రొడ్యూసర్ల తలంపు. కాని మంచిఫిల్ము నిర్మాతలు ఒక క్రమపద్ధతితో లక్ష్యసిద్ధికి పాటుపడి చిత్ర నిర్మాణానికి దారితీస్తే తెలుగులోకూడా ఉత్తమ చిత్రాలు రావడానికి ప్రజాదరణ పొందడానికి అవకాశముంటుంది. లేకపోతే యిప్పటి తెలుగుటాకీల్లాగ రాబోయే ఫిల్ములుకూడా అక్కడక్కడే అలా తిరగడాల్సిందే. "గ్రామీణుల్ని ప్రొడ్యూసర్లు సంతృప్తిపరచకపోతే ఆ చిత్రం నాశనం ఆయినట్లే"

ఒకవేళ అదిబాగా డబ్బున్న డైరెక్టరే తయారైందయినాసరే దానికి ధంగం కలగక తప్పదు.

***

షేక్‌స్పియరుగారన్నట్లు 'చక్కని పౌరాణిక చిత్రాలను చూస్తూ వింటూ అలాంటి చిత్రాలు మనదేశీయ ప్రొడ్యూసర్లు ఎప్పటికయినా తయారు చేయించగలరా అనేది ఒక ప్రశ్న.

మనదేశంలో ఇంగ్లీషు విద్యాభ్యాసం చేసినవారు నూటికి 7 మంది మాత్రమేవున్నారు. అయితే వీరిని సంతృప్తి పరిచే చిత్రాలను తయారు చేయడమే కొంచెం కష్టం.

కాని వీళ్లను సంతోషపరిచే చిత్రాలను తయారుచేయుకపోవని భయపడవలసిన అవసరం లేదు

ఎందుకంటే 100 కి 97 మంది వున్నారు వాటినిచూసి తృప్తిపడనివాళ్లు.

వీరికి ఎనిమిదోవంతు ఆనానికి వచ్చేట్లు చిత్రాలు తయారుచేస్తే చాలు.

ఎనిమిదోవంతు అనడానికి కారణం లేక పోలేదు.

విలాసాలను వీక్షించగలవారు యింతమంది వున్నారు. ఆదీకాక్కవారు యిలాంటి విలాసాలకు డబ్బు చెల్లించరు.

ఇక ఫిల్ములు చూడదల్చినవాళ్లకు రుచించేటట్లు చిత్రాలను తయారుచేస్తేచాలు

మనఫిల్ముపరిశ్రమ బ్రతుకుతుంది.

అభివృద్ధిచెందుతుంది. తప్పదు.

విదేశ ఫిల్ములు

విదేశీఫిల్ముల ముందు మన ఫిల్ములు నిల్చుకోగలవా పోటీకి అని సందేహించనక్కరలేదు-

బాగా విజయవంతంగా మనఫిల్ములను తయారుచేస్తేచాలు మనం విదేశీపాటీని ఎదుర్కోగలం- క్రమపద్ధతిలో తయారు అయిన చిత్రాలు ఎప్పుడూ మంచి ఫలితాలే ఇస్తాయి.

ఇదే అందరూ గమనించ వలసిన విషయం.

***

హాలివుడ్డులో దావాగ్ని

ఒక పెద్ద అరణ్యం తగులబడి అగ్ని విస్తరిల్లడం వల్ల హాలీవుడ్ ఫిల్ముతారలనేకులు సుప్రసిద్ధుల భవనాలు వందలకొలది భస్మీపటలము అయినది. శాంటామోనికా మండి మాలిబూ సముద్రతీరం దాకా ఈ అగ్ని చుట్టుకొన్నది. ఇంతవరకు 200 ఇళ్లు, ఒక ప్రొత్త హోటేలు కాలిపోయినట్లు తెలుస్తున్నది. వీటిలో అభినేత రిచర్డ్ డిక్స్ డైరక్టరు ఫ్రాంక్ లాయిడ్ మొదలగువారి ఇళ్లు వున్నవి.

రమారమి 8 వేల ఎకరాల విస్తీర్ణంగల భూభాగంగల కొండచోట్ల అగ్నిపాదమూపి ఎట్టి ప్రమాణాలకు లొంగలేదు. ధననష్టం 20 లక్షల డాలర్లదాకా వుంటుంది.

అకస్మికంగా గాలిమారడంవల్ల రిచార్డ్ డిక్స్, ఫ్రాంక్ లాయిడ్‌ల ఇళ్లు కాలిపోలేదనీ, ఇతర విఖ్యాత నటీనటుల ఇళ్లుకూడా సురక్షితంగానే వున్నవనీ తెలుస్తున్నది.

భయగ్రస్తులైన స్త్రీ పురుషులు అగ్నినుండి తప్పించుకోవడానికి సముద్రంలోనికి నడుచుకు పోయారు దక్షిణ కాలిఫోర్నియా చరిత్రలో ఇంత అగ్నిప్రమాదం ఎన్నడూ కనివిని యెరుగమని పోలీసులు తెలియచేస్తున్నారు

పశువులు, కోళ్లు, వన్యజంతువులుకూడా భయపడి పరుగెత్తుతూ కలవరం పొందినవి. ఎవ్వరూ చచ్చిపోయినట్లు తెలియదుగాని రమారమి ఇరవైమంది చనారా తెలియలేదు. చాలామంది ఒళ్లు కాలిపోయి ఆసుపత్రిలో చేరారు. అని రాయిటరు వార్త.

***

వందేమాతరం

వాహినీ పిక్చర్స్‌వారి సమాజిక చిత్రం "వందేమాతరం లేక మంగళసూత్రం" టాకీషూటింగు త్వరితంగా చురుకుగా జరుగుతోంది- ఈఫిలిములో కొన్ని స్వతంత్ర పోకడలు కనుపర్చాలని డైరెక్టరుగారు ఎక్కువ శ్రమతీసుకుంటున్నారు- జనవరి మాసాంతరంలో షూటింగు అంతా పూర్తయి విడుదలకు సిద్ధంఅవుతుందని తెలుస్తూవుంది-

***

రాధా కృష్ణ: శ్యామ సుందర్

లక్ష్మి సినీటోన్ వారి రాధాకృష్ణ శ్యామసుందర్ తెలుగు తమిళ చిత్రంబాలు దిగ్విజయంతో తమ షూటింగులను పూర్తిచేసికొని డిసెంబరు మాసాంతరంలోనో జనవరిలోనో విడుదలై ఆంధ్రతమిళ దేశాల్ని అన్నిఫిల్ముల కంటె మేటి ఫిల్ములని చాటగలవని తెలుస్తూంది.

***

రైతుబిడ్డ

నెల్లూరు నవీన భారతపిక్చర్సువారు తీయబోయే 'రైతుబిడ్డ' చిత్రంలో పాల్గొనడానికి నటీనటబృందాన్ని ఎన్నుకోవడం పూర్తయి షూటింగు ప్రారంభించారని వార్తలు. వీరిచిత్రం త్వరలో నవీనదృష్టితో రైతులోకానికి ఆదర్శకంగా వెలుగగలదని ఆశిస్తున్నాం

***

వెంకటేశ్వర మహాత్మ్యం.

పేమస్ ఫిలిమ్సువారి "వెంకటేశ్వర మహాత్మ్యం"లో అభినేత్రి శాంతకుమారి సుప్రసిద్ధ నటుడు సి. యస్. ఆర్ ప్రముఖభూమికల్ని నిర్వహించడంలో ప్రేక్షకులో కాన్ని ఆకర్షిస్తూ ఉత్తమచిత్రంగా తయారవుతుందనడంలో సందేహం లేదు.

చలోక్తులు

టిక్కెట్టు:

సోమయ్య: ఏమయ్యా! నీభార్య లావాటిమనిషా?

రామయ్య: (కష్టపడుతూ పుకుంటూ) అవును. అయితే ఏమి?

సోమయ్య: రైలులోనుండి పడిపోయింది.

రామయ్య: అయితే గొలుసులాగి బండిని ఆపి వెయ్యలేక పోయావు? టిక్కెట్లు నా భార్య దగ్గర వున్నాయి తీసికోవాలి


***

విందు:

అతిథి: మాకు ఆఖరువిందు ఎప్పుడండి?

పెద్దమనిషి: ఇందాక జరిగిందే.

బలహీనమైన నరములకు
శక్తి కలిగించుటకును, రక్తపుష్టి
కలుగ జేయుటకు, ముఖవికాసము
యిచ్చుటకు
పండిట్ డి. గోపాలాచార్యులవారి
జీవామృతము
సాటిలేనిది. జీవామృతము నూతన
జవసత్వములు కలిగించి సౌఖ్య
మనుభవింప జేయును.



జీవామృతము
ఆయుర్వేదాశ్రమం, పోస్టుబాక్సు 287-మద్రాసు.

శ్రీ రామకృష్ణ గ్రంథాలయం.

నవాబుపేట - నెల్లూరు.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీకాంచీ కామకోటిపీఠాధీశ్వర జగద్గురు శ్రీశంకరాచార్యస్వాములవారు ఈనెల 31 తేది సోమవారము రాత్రి 9 ఘంటలకు మాగ్రంథాలయమునకు విజయముచేసి గ్రంథాలయమును పావనము జేసిరి. శ్రీవారు గ్రంథాలయములోని కొన్ని పుస్తకములను స్వయముగాచూచి యీ గ్రంథాలయము వృద్ధికావలెనని ఆశీర్వదించిరి. తదనంతరము శ్రీవారు లిఖితపూర్వకమైన యీ క్రింది మంగళశాసనమును వారి మోహరుతో గూడ మాకు దయచేసిరి

శ్రీవారి మంగళాశాసనము

"శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీకాంచీకామకోటిపీఠాధీశ్వర జగద్గురు శ్రీశంకరాచార్య స్వాములవారు యీబహుధాన్యనామ సం॥ కార్తీక బ॥ అమావాస్య సోమవారము రోజున నెల్లూరు నగరమునకుచేరిన నవాబుపేటలో స్థాపింపబడియుండు శ్రీరామకృష్ణగ్రంథాలయమును చూచినారు ప్రాచీనగ్రంథములయందు కాని నవీన గ్రంథములందు కాని అత్యద్భుతవిషయములెన్నియోగలవు. అట్టి విషయసారములను గ్రహించి కృతార్థులగుటకు గ్రంథములను కాపాడుటయే ముఖ్యకర్తవ్యమని యీ వ్యాఖ్యానమును దలచి యీగ్రంథాలయము స్థాపింపబడియుండుటవల్లను యీ గ్రంథములనుదగిన రీతిని సురక్షితముగనుంచియుండుటవల్లనూ శ్రీవారు చాలాసంతసించినారు. ఇట్టి లోకోపకారమొనర్చియుండు స్థాపకులు శ్రీచంద్రమౌళీశ్వర కృపచేత సకలశ్రేయస్సులనుపొందుదురుగాకయని శ్రీవారను గ్రహించినారు"

చుండూరు కన్నయ్యశెట్టి,
ప్రెసిడెంటు.

భార్య ఆత్మహత్య.

బొంబాయిలో ఒకనిభార్య ఆలస్యంగా నిద్రలేచినందున భర్త కోపగించినందులకు నల్లమందుమింగి ఆత్మహత్య గావించుకొనినది.

***

అమెరికాలో మంచుతుపాను.

తుఫానువలన అమెరికాలో మూడోవంతు నగరు మంచుతో నిండిపోయింది. న్యూయార్కు వీధులలో 5, 6 అడుగుల ఎత్తువరకు మంచుగడ్డ కట్టుకుపోయింది. దీనిని తొలగించడానికి 40 వేల మంది పనివారు నియోగింపబడిరి.

***

100 రాజకీయ ఖైదీల నిరసనదీక్ష.

కాల్సియా సంస్థానంలో 100 మంది రాజకీయఖైదీలు తమకు వైద్యసహాయమూ, దుస్తులు కావలెనని కోరగా జైలు అధికారులు అంగీకరించకపోగా 100 మంది 25 తేదినుండి నిరశనవ్రత మారంభించిరి.

***

జనపనారపంట నిర్బంధము.

బెంగాలు ప్రభుత్వంవారి ప్రాత్సాహంమీద బెంగాలు, బీహారు, అస్సాము రాష్ట్రములు వ్యక్తసహాయార్థమై జనపనారపంటను నిర్బంధంగా తగ్గించుటను గురించి ఆలోచించడానికి జనవరిలో సమావేశమయ్యెదరు.

జమీందారీ విచారణరిపోర్టు

• తే 28 ది ప్రకటించారు.

• జనవరి తే 28 ది చర్చ.

ఎస్టేట్సులాండుకు అథవ కమిటీని 25-9-37 తేదీ మద్రాసు అసెంబ్లీవారిచే జమీందారీ ప్రదేశాల్లో రైతుల స్థితిగతులగూర్చి విచారించి నివేదిక పంపుటకు ఎన్నుకొనిరి. ఇందులో కౌన్సిలుసభ్యులు 3 గురు, అసెంబ్లీసభ్యులు 6 గురు మొత్తం తొమ్మిది మంది. ఈకమిటీకి ప్రెసిడెంటు రివిన్యూమినిస్టరు శ్రీగా॥ ప్రకాశం పంతులుగారు.

కౌన్సిలుసభ్యులు వరుసగా (1) వి. వి. జోగయ్య పంతులు (2) బి. నారాయణస్వామి నాయుడు (3) ఎ. రంగస్వామి అయ్యంగార్.

అసెంబ్లీసభ్యులు 6 గురు- (1) శ్రీ టి. ప్రకాశం పంతులుగారు (2) బి. వెంకటాచలంపిళ్లె (3) యం. పల్లంరాజు (4) బి. యస్. కుమారస్వామి రాజా (5) పిఠాపురం జమీందార్ (6) మహబూబ్ అలీబేగ్ సాహెబ్ గారలు.

ఇందులో బి. నారాయణస్వామి నాయుడు, మహబూబ్ అలీబేగ్, పిఠాపురంరాజా, ఎ. రంగస్వామి అయ్యంగార్ గారలు 4 గురుమాత్రం ప్రధానరిపోర్టుకు వ్యతిరేకాభిప్రాయం ప్రకటించారు. తక్కిన 5 గురు ఏకాభిప్రాయంగా కలిశారు. కమిటీ 9 మందిలో మెజార్టీ యీరిపోర్టుకు అనుకూలమన్నమాట.

28-11-38 తేది మధ్యాహ్నం శాసనసభ సమావేశం అయినప్పుడు ప్రశ్నోత్తరాలు అయిన వెంటనే శ్రీ ప్రకాశంపంతులు ఈరిపోర్టును ప్రవేశపెట్టారు. దీనిమీద చర్చ 20-1-1939 తేదీన ప్రారంభించబడునని ప్రకటించారు.

నివేదిక, సలహాలు కలిసి 265 పేజీలు. చిత్తుబిల్లు 160 సెక్షనులు కలిసి 67 పేజీలున్నవి.

వ్యతిరేకాభిప్రాయాలు

ఎ. రంగస్వామయ్యంగారు 8 పేజీలు,
మహబూబ్ అలీబేగ్ సాహెబు 7 పేజీలు,
బి. నారాయణ స్వామినాయుడుగారు 18½ పేజీలు,
పిఠాపురం రాజాగారు 92 పేజీలు వ్యతిరేకాభిప్రాయాలు ప్రకటించారు.

రిపోర్టు సారాంశంమాత్రం యీ క్రింద ప్రకటింపబడింది. ఇకముందు ప్రతిసంచికలో పూర్తినివేదిక, సలహాలు- చిత్తుబిల్లు ప్రకటించబడును.

నివేదిక సారాంశము.

భూమికి రైతే స్వంతదారుడు.

భూమికి రైతే స్వంతదారుడు. జమీందారుకు హక్కులేదు. జమీందారుకు కేవలం శిస్తు వసూలు చేసే అధికారం మాత్రమే. ప్రైవేటుభూములకు (కమతం భూములు) మాత్రం జమీందారు స్వంతదారుడు. భూమిశిస్తు సరిగ్గా చెల్లిస్తుంటే రైతువారీ రైతులకుండే (గవర్నమెంటురైతు) సర్వ స్వాతంత్ర్యాలు జమీందారీ రైతుకు కూడా వుంటవి.

భూమిలోపల మైనింగ్ హక్కు కూడా రైతుదే.

శిస్తునిర్ణయం.

పర్మనెంటు సెటిల్ మెంటు జరిగిన సంవత్సరానికి ముందు సంవత్సరంలో స్థిరంగా నిర్ణయించబడ్డ భూమిశిస్తుకంటే హెచ్చుకాకుయుండి—

పర్మనెంటు సెటిల్ మెంటు కాలంలో రైతు జమీందారుకు చెల్లించేశిస్తు రెంటు అన్నారు. అదిపొరపాటు— అప్పుడు శాశ్వతంగా నిర్ణయించబడ్డ శిస్తు ల్యాండు రివిన్యూ అవుతుంది కాని రెంటుకాదు—

పర్మనెంటు సెటిల్ మెంటుకు ముందు సెటిల్ మెంటువారు రైతుపాలంలో పండిన పంటలో ప్రభుత్వంవారికి చెల్లించవలసిన భాగాన్ని నిర్ణయించారు అదికొన్ని జమీందారీల్లో మాత్రమే! కొన్నిచోట్ల జమీందార్లు ప్రభుత్వంపట్ల చూపే రాజభక్తినిబట్టి పేష్కష్ నిర్ణయించారు, కొన్నిచోట్ల యీర్థపాయాన్నిబట్టి పే ష్ క ష్ నిర్ణయించారు.

భూమిశిస్తు హిందూరాజుల కాలంలో ఆదాయంలో పదోవంతు, మహమ్మదీయుల కాలంలో ఆరోవంతు, కొంతకాలం సగం, తర్వాత మూడోవంతు, పుచ్చుకున్నారు. బ్రిటిషు పాలనలో పర్మనెంటు సెటిల్ మెంటునాటికి భూమిశిస్తు పద్ధతి మారుతూ వచ్చింది. తర్వాత బ్రిటిషువారు శిస్తు నిర్ణయం ఖాయంచేయదలచారు.

ఇప్పుడు సాక్ష్యమిచ్చిన వారిలో కొందరు ఆదాయంలో ఆరోవంతు శిస్తునిర్ణయించవచ్చునన్నారు. మరికొందరు ప్రస్తుత గవర్నమెంటురేటు ప్రకారం నిర్ణయించవచ్చునన్నారు పాపం! వీరికి పర్మనెంటు సెటిల్ మెంటులో శిస్తుస్థిరంచేసిన విషయం తెలియదు. చాలా సంవత్సరాల సంగతిగాన మరచి వుంటారని కూడా. రైతులు ఆందోళన చేస్తున్నా యేమిలాభం కలగనందున నిరాశచే వారు ఇంకా శిస్తు హెచ్చిస్తారేమోనన్న భయం చేవారు అలాగు చెప్పియుంటారుగాని వారిహక్కులేమో తెలుసుకొని చెప్పినమాటకాదు. కాబట్టి ప్రభుత్వంవారు వెంటనే (1801 సం॥ ప్రాంతంలో) నిర్ణయించిన శిస్తుకే ఖాయమనీ, అది మార్పు కూడదనీ ప్రభుత్వం ప్రకటించాలి.

పర్మనెంటు సెటిల్ మెంటులో నిర్ణయించబడ్డ రేటుప్రకారం రైతులవద్ద శిస్తుమాత్రం వసూలు చేస్తాంగాని మరేమీ వసూలుచెయ్యము అని అపుడు జమీందార్లు దొరతనంవారికి వ్రాసి యిచ్చిన ముచ్చిలికా (ఒప్పుదల పత్రం) లో ఒప్పుకొన్నారు. అప్పుడు ప్రభుత్వానికి, జమీందార్లకు ఒడంబడిక జరిగిందే గాని రైతుకు జమీందారుకు ఒడంబడిక యేమీ జరగలేదు. కావున రైతుమీద శిస్తును హెచ్చించేహక్కు జమీందారుకు లేదు. అది పర్మనెంటు సెటిల్ మెంటుకు భంగకరం, ఒడంబడికకు విరుద్ధం.

1802 సం॥ పర్మనెంటు సెటిల్ మెంటు రేటు ప్రకారమే జమీందార్లు ప్రభుత్వానికి పేష్కష్ చెల్లిస్తున్నారు. అదిఎవ్వరూ మార్చలేదు. అలాగే రైతుశిస్తుకూడా అప్పటికంటే మారడానికి లేదు. జమీందారు రైతుమీద శిస్తు హెచ్చిస్తుండడం వల్ల ప్రతిదశా పర్మనెంటు సెటిల్ మెంటు విధులు ఉల్లంఘింపబడుతున్నాయి.

పర్మనెంటు సెటిల్ మెంటు నాటిరేట్లు మార్చడానికి రాష్ట్రీయప్రభుత్వాలకు ప్రత్యేకహక్కు వుండరాదు.

పర్మనెంటు సెటిల్ మెంటు పూర్వసంవత్సరం రేటు ప్రకారమే శాశ్వతపట్టాలు యివ్వాలి. ఇప్పుడు బంజరుగావున్న భూములు సాగుకుతెచ్చినా కూడా ఆరేట్లప్రకారమే శాశ్వతపట్టాలు యివ్వాలి.

శిస్తువసూలు.

అరెస్టువారంటు పనికిరాదు. జప్తుచేసి యేలం వేయించడానికి జమీందారుకధికారం వుండకూడదు. భూమిలో పండిన పంటవల్లనే శిస్తురాబట్టుకోవాలి. జమీందారుకు రావలసినంత శిస్తుకు సరిపోయ్యేట్టే జప్తుచెయ్యాలి. దొరతనంవారు పేష్కష్ వసూలుకు అవలంబిస్తున్నపద్ధతే జమీందార్లుకూడా అవలంబించాలి. జప్తీలు రివిన్యూ డిపార్టుమెంటుద్వారా జరగాలి—

నీటివసతుల రిపేరు.

ఇప్పటివున్న పొసీజరు ప్రకారం జరుగా పని జరుగదు. వెంటనే చేస్తావా? కమ్మల చేయమంటావా అని ప్రభుత్వం అడిగి త్వరగా జరిగేట్టు చూడాలి. జమీందార్లు యిప్పుడుండే 189 సె॥ చాలునంటారు. అది లాభంలేదు.

స్టాంపు డ్యూటీ.

స్టాంపుడ్యూటీ 0-8-0 లలో కావాలి. ఖర్చు తగ్గుతున్నది. తక్కువ ఖర్చులో పని జరగాలి.

వాటరు రేటు.

పర్మనెంటు సెటిల్ మెంటువాడు జమీందారుకు యివన్నీ గమనించే పేష్కష్ స్థిరీకరించారు. కాబట్టి ఎన్నికాల్వలు సాగుచేసినా వాటరు రేటు గాని, శిస్తుగాని మార్చడానికి లేదు దర్కాస్తు సాగు భూముల విషయంలోకూడా అంతే. రిపేర్లు కొత్త అభివృద్ధి పనులవల్ల కూడా శిస్తు హెచ్చింపకూడదు.

ఫారెస్టు.

ఫారెస్టులో రైతులకు హక్కుంది. గవర్నమెంటు గ్రామాల్లోకూడా అట్టిహక్కు వుండబట్టే ఫారెస్టు ఆక్టుద్వారా దాన్ని ప్రభుత్వంలాగివేసింది. జమీందారీ ప్రదేశం అలాంటిదే కాబట్టి యిక్కడ రైతుహక్కులు అట్లావున్నవి. ఫారెస్టు ఆక్టులో రైతుహక్కుల్ని విచారించమన్నారే గాని జమీందారు మాటేలేదు. కావున ఫారెస్టు భూముల్లో రైతులకున్న హక్కులు అట్లావున్నవి ఫలసాయంకూడా రైతులకేహక్కు.

జమీందార్లు బలవంతులై అధికారం చలాయిస్తు గ్రామహక్కులు భంగం కలిగిస్తున్నంత మాత్రాన రైతుల అనాదిహక్కులు పోవు.

1802 సం॥ పర్మనెంటు సెటిల్ మెంటు రెగ్యులేషన్లలోగాని, 1865 రెంటు రికవరీ ఆక్టులోగాని, ఎస్టేట్సులాండు ఆక్టులోగాని, ఫారెస్టు ఆక్టులోగాని జమీందార్లకు యీఫారెస్టు సంబంధమైన హక్కులున్నట్టు ఎక్కడాలేదు. అట్టి హక్కులుంటే అధము ఫారెస్టు ఆక్టులోనైనా చూపరా?

కాబట్టి పూర్తిహక్కులు రైతులవే. అనాది హక్కులున్నా రైతుల్ని జమీందార్లు [illegible] పెట్టుకుంటున్నారు.

సాముదాయకభూములు

సాలు, డొంకలు, చెరువులు, [illegible] గ్రామకట్టాలు, మందబైళ్లు, స్మశానాలు, [illegible] జమీందారు భూములు ఎవరిక్రిందవున్నా [illegible] స్వాధీనంచేస్తున్న క్రిందలాగి [illegible] గ్రామపంచాయితీల క్రిందే వుండాలి.

కొండలు _ అడవులు

కొండలు- అడవి పోరంబోకులు అనాదిగా గ్రామస్థుల ఆస్తి (రహదారులు - దొంకలు మాదిరే) వగైరాలు అప్పటివారు లేకకాబట్టి సాక్ష్యం వుండదు, కాకితాలున్నవి.

దీని తరువాయి 11 వ పేజీ చూడుడు.

ప్రకటన.

దర్శిడివిజన్ బొడ్డికూరపాడు గ్రామ కాపురస్థులగు ; భోగసముద్రం వెంకటమ్మ మొదుగూరి కోటిరెడ్డి వగైరాలు కరణాలు బంధువులు [illegible] భరణంగానా యివ్వబడిన స్థిరాస్తిని యితర్లకు విక్రయించ ప్రయత్నిస్తున్నట్లు వదంతిగా వున్నది. ఆమెకు పరాధీనము చేయు హక్కులేదు. అట్టి విక్రయములు, లా, ప్రకారం చెల్లవని తెలుసుకోవలెను.

మొదుగూరి కోటిరెడ్డి,

2-11-38. బొడ్డికూరపాడు.

ప్రకటన.

ఇందువలన తెలుపడమేమనగా—:టి. వెంకటరత్నం మైకామర్చంటు, సంతపేట, నెల్లూరు, మా బ్యాంకులో తే 28-8-37 దిన బంగారు కాసులదండ మూరు తూకం 12 సవర్లు ఎత్తుగలది తనఖాపెట్టి రు 150-0-0 లు అప్పుతీసుకొని యుండెను. తే 28-8-38 దిన అసలు ఫాయిదాలు కట్టి సదరు నగను విడిపించుకొని పోలేదు కావున యిపై తే26-9-38,8-11-38వ అతనికి ఇచ్చిన రిజిష్టరు నోటీసులు అతను ఎక్కడ వుంటాడో తెలియదని వాపసు అయినది. తే 12-12-38 దిన నెల్లూరు ట్రంకురోడ్డులో వుండే మా బ్యాంకువద్ద పై నగను బహిరంగంగా వేలం వేయబడునని యిందుమూలంగా తెలుపడమైనది.

యస్. గోపాలరత్నం,
ఏజంటు - హిందూస్థాన్ బ్యాంకి
నెల్లూరు - బ్రాంచి.

నెల్లూరులో- ఇనుపపెట్టెలు



గట్టి ఘనమైనట్టి ఇనుప పెట్టెలు ఇనుప బీరువాలు, [illegible] రకాలు తయారు చేసి యిస్తాము—

మహమ్మద్ రంతుల్లా సాహెబ్,
[illegible] బజారు
నెల్లూరు

హిందీ

సాహిత్యరత్న, హిందీకోవిద, రాజకొండ నరసింహాచార్యులుగారు నెల్లూరులో క్రొత్తగాలు మొదలిడి మిద్దెమీద హిందీక్లాసులు జరుపుచున్నారు- దగ్గర పల్లెలవారికిగూడ అనుకూల సదుపాయముల నిర్ణయించి పాఠములు చెప్పుచున్నారు- కలయువారు వివరములు తెలిసికోవచ్చు-

జమీన్ రైతు

2—12—38

1

జమీందారీ విచారణ రిపోర్టు.

ఎస్టేటు ల్యాండుఆక్టు కమిటీరిపోర్టును తే 28-11-38 దినాడు మద్రాసు అసెంబ్లీ సమావేశంలో రివిన్యూమంత్రిగారైన ప్రకాశంపంతులుగారు ప్రకటించారు. దీనిని తే 20.1-38 ది శాసనసభలో చర్చింతురు.

ఈ రిపోర్టు జమీందారీ పద్ధతిఉండవలెనా! అక్కర్లేదా అనే విషయాన్నిగూర్చి బొత్తుగా చర్చించలేదు. దేశాన్ని కలవరపరుస్తున్న ఇంతపెద్ద ప్రశ్నను వదిలెయ్యడం న్యాయముగాదు. పై పెచ్చు పర్మినెంటు సెటల్ మెంటును భంగపరచగూడదనే అభిప్రాయంగూడా యిచ్చారు. జమీందారీపద్ధతి సంపూర్ణ రాష్ట్రీయ స్వాతంత్రం లభించినవెనుక దేశఆర్థిక, రాజకీయ, ప్రజాభివృద్ధికి పరిపాలనా సౌలభ్యానికి ఎంతో భంగకరంగా ఉండగలదు. కావున యిది ఏనాటికైనా పోకతప్పదు.

ఇనాందార్లను యీ చట్టాన్నుంచి వేరుచేశారు దీన్తోపెద్ద విపత్తుసంభవిస్తుంది కమిటీవారుపర్మినెంటుసెటల్ మెంటు రెగ్యులేషను కమ్ములమీదనే వెళ్లినందున. ఇనాముల ప్రశ్న ప్రత్యేకంగా కనుపడవచ్చుగాని, గ్రామాల యొక్క పునాదినిగూర్చి ఆలోచిస్తే జమీన్ రైతుల మాదిరే ఇనాం రైతులకుగూడా అన్యాయం జరిగిన మాట నిజం. వివాదగ్రస్త విషయాల నట్లుంచి జస్టీసు ప్రభుత్వం వారు ఏయుద్దేశ్యంచేతనైతేనేం లక్షలాది రైతులకు చేసిన ఉపకారాన్ని కాంగ్రేసుప్రభుత్వంవచ్చి ఊడబెరికిందనే అపవాదం భరించరానిది- ఇది అపవాదమే కాదు నిజంకూడా!

వెనుకటి చట్టాలన్నీ యీచట్టంతో రద్దవుతున్నవి కాబట్టి యీనాముల గూర్చిన సవరణచట్టంగూడా రద్దవుతుంది. దీన్తో ఇనాముల్లో రైతులకు-ఇనాందార్లకు పెద్దపోరాటం జరుగనుంది. రిపోర్టునుబట్టి చూస్తేఇనాము గూర్చి ఒకవిచారణ జరిగి తర్వాతగాని చట్టవిషయం తేలేట్టులేదు. ఈలోపల రైతులు మహాఘోరవిపత్తులో చిక్కోకతప్పదు. కావున ఆ విచారణ జరిగి చట్టం తయారు అయ్యేలోపల ప్రత్యేక ఉత్తర్వు ద్వారానైనా వారిహక్కులకు భంగం కలిగించకూడదని శాసించడం అవసరం_

రిపోర్టులోముందు భూమియొక్క-హక్కు ఎవరిది అనే విషయం చర్చింపబడి భూయుపరి- లోపలి భాగాల హక్కు రైతుదేనని తేల్చబడింది- 136 సం॥ల నాడు కలిగిన అపభ్రంశకు, అన్యాయానికి, ప్రతీకారం మధ్యమధ్యలో న్యాయస్థాన తీర్పుల ద్వారా అక్కడక్కడ కనుపడుచున్నను చట్ట నిర్వచనము లేనందున కోట్లకొలది రైతుల దశ తల్లక్రిందులుగానుండెను. నేటికి ఆ స్థిరణ చట్టరీత్యా తేలనుండుట భాగ్యోదయం-

రెండవది శిస్తునిర్ణయం:— 1865 మొదలు చట్టాలు, సవరణలు, ఎన్ని వచ్చినా న్యాయమైన- క్రమమైన శిస్తునిర్ణయం యీనాటికి తేలలేదు_ 1908సం॥ఎస్టేట్సుల్యాండు చట్టంలో రైతులకు జిరాయితీహక్కు-మాత్రం ప్రసాదింపబడి, శిస్తునిర్ణయం తేల్చనందున అప్పటికి అమల్లోఉన్న శిస్తులే నెత్తినబడి, జలాశయాలు రిపేరులేక, పంటలు పండక, శిస్తులు ముజరాలు లేక ఋణభారం నెత్తినెక్కి రైతును తారుమారు చేసింది. ఈ రిపోర్టులో న్యాయమైన, క్రిమమైన శిస్తు పర్మినెంటు సెటల్ మెంటుకు ముందు సంవత్సరం నిర్ణయించబడిన శిస్తేనని నిర్ధారణజేశారు. ఈప్రకారమైతే చాలాచోట్లశిస్తులు 1211 ఫసలీ సెటల్ మెంటు సంఘంవారి నిర్ణయాన్నిబట్టి వెనుకకు పోవలసిఉంటుంది. ఈవల హెచ్చించిన శిస్తులన్నీ పూర్ణాహుతి కావలసిందే! వెనుక భూమిహక్కు జమీన్దారుదన్నందున భూములు రైతులనుండి గూర్చడం పోటాపోటీలుగా శిస్తులు హెచ్చించడం జరిగింది. అవన్నీ యీ నిర్ణయంతో మాఫీఅయితీరవలెను. కాని అన్ని జమీందారీలు ఒకేమాదిరిగా లేవు. వెంకటగిరి- కాళహస్తి - కార్వేటినగరం జమీందారీలు 1802 సం॥ నాటికే పూర్తి నిరంకుశంలో ఉండి వారిష్టమొచ్చినటుల శిస్తులు హెచ్చించి, నానా చండాలంగా ఉన్నవి. ఇవి సైన్యాన్ని ప్రభుత్వానికి మద్దతుచేస్తున్న జమీందారీలు_ కావున్నే పీటి పేష్కష్ గూడా వీరు సప్లయిజేస్తున్న మిలిటరీకగు ఖర్చులను బట్టి పేష్కష్ నిర్ణయించారు.

ఈ జమీందారీల్లో కూడా 1802 లో శిస్తులు సెటల్ మెంటు సంఘంవారు సరిజేశారని నివేదికలోఉంది. 1802 సం॥ల నాటిశిస్తు నిర్ణయం వెంకటగిరి కాళహస్తి, కార్వేటినగరాలకు ఎంతవరకు ఉపకరిస్తుందో చూడవలసియుంది_

అనాది సిద్ధములైన గ్రామస్తుల హక్కులు గుర్తింపబడినవి_ సాముదాయకభూములు_ కొండలు, అడవులు, రైతులకేగాని జమీందారుకు హక్కులేదన్నారు!

ఎన్నికారులు సాగుజేసినా నీటి తీరవ హెచ్చించడానికవీల్లేదన్నారు! పంటలు ఎండిపోయినప్పుడు శిస్తురిమీషను హక్కు- ప్రాథమిక సామాన్యమైన హక్కుగా గుర్తించారు!

నీటివసతులు రిపేరు చేయించుటలో ఆలస్యంకాకుండా చూడాలన్నారు! శిస్తుకు అరెస్టుచేయరాదనీ, జప్తీలు జమీందారు స్వాధీనం నుండి తప్పించాలనీ వ్రాశారు_

రిపోర్టు చాలావిషయాలను న్యాయంగాను ధర్మంగాను 1802 సం॥ సెటల్ మెంటు విధులను, పెద్దల వాక్యాలను, వెనుక 1898 సం॥లో ప్రభుత్వంవారు తలపెట్టిన బిల్లులోని సూత్రాలను అనుసరించి ముందుకు నడిచారు.

కాని నివేదికకంటె చిత్తుచట్టము కొంత వెనుకకు నడిచినట్టు కనుపడుతుంది. వివరాలు ముందు చర్చిస్తాము-

ఇంతవరకు న్యాయదృష్టితో తీవ్ర కృషితో నివేదికను తయారుచేసిన కమిటీవారికిని, ప్రత్యేకంగా ప్రకాశం పంతులవారికిని మా కృతజ్ఞతాపూర్వక వందనములు-

ఈబిల్లు చట్టమగుటకు అన్నిపక్షముల వారును తీవ్రకృషి.చేసి సాయపడుట అవసరము ఈనివేదిక త్వరగా ప్రకటింపకుండా ఆలస్యం కావడానికి జమీందార్లే కారణం. ఎన్నో ఆటంకాలు, ఎన్నో యుక్తులు, ఎన్నో పన్నాగాలు సాగించారు. అన్నిగండాలు ఈశ్వరానుగ్రహమున దాటి నివేదిక ప్రకటితమైనది. రైతు సంఘాలు, కాంగ్రేసుసంఘాలు ఏకకృతంగా కృషి.చేసి చట్టాన్ని ఆమోదింపజేయడం అత్యవసరం

అబ్బా!!
ఎంత ఘోరం?
ఎంత ఘోరం?

వృషణాల్తోగూడా తెగ్గోసిందటఆమె·

ప్రియుడు తనతో యిష్టంలేకుండా వివాహం చేసుకోదలచుకొన్నందుకు ప్రియురాలి బహూకరణం.

ఎక్కడనోకాదు

మండపం గ్రామంలో

నెల్లూరు తాలూకా ఈదూరు రెండవబిట్టు. మండవంగారిమంలో కల్లెకాళ్ళు పేరాటి రాముడు అనే 25 సం॥ వయస్సుగల వ్యక్తికి తే 1 వి వివాహము నిర్ణయించబడి యుండెను. వస్తుసామగ్రి చేకూర్చబడింది. బంధు మిత్రాదుల నాహ్వానింపబడింది.

తే 30-11-38 వి రాత్రి ఈ యువకుని మర్మస్థానములోని పురుషాంగాలు కొడవలితో కోయబడినవి. మూడుపాతిక భాగం తెగిపోయింది ఇరన్ని అనుపతిరికి తీసుకపోయిరి. ఇందుకూరుపేట పోలీసుకు రిపోర్టుపోయింది-

ఈ యువకునికి ఒక బ్రాహ్మణ ఉంపుడుకత్తె యున్నదనీ, ఇతని వివాహానికి ఆమె సమ్మతించలేదనీ, అతడు తిరస్కరించి వివాహంచేసుకో బోతున్నందున ఆ యువతి తే 30 వి రాత్రి యీపనిచేసిందని దూమదు

ఈ యువకుడు ప్రమాదావస్థలో యున్నాడు బ్రతకడం దుర్లభంగా కనిపిస్తుంది.

మండపం 1-12-38 } ఎ. యస్.

నాయుడుపేట·

ఈ టవున్ కాంగ్రెసు సంఘం తే 30 వ సమావేశమై అధికార వర్గాన్ని ఎన్నుకొన్నది. అధ్యక్షులు కొట్టివల్లి కోటయ్య - కార్యదర్శి నయువప్పగారి సుబ్రహ్మణ్యంగారలు- వివరాలు ముందు-

—ఒక విలేకరి.

***

జమీందారీ విచారణ రిపోర్టు.

జమీన్ రైతు సంఘాధ్యక్షుని ప్రకటన.

ప్రభుత్వంవారిచే ప్రకటింపబడిన జమీన్దారీ విచారణకమిటీ నివేదికనుగురించి యీనెల 12 తేదీ లోపుగ ఆంధ్రరాష్ట్రీయ జమీన్ రైతు సంఘము చర్చించునదియు, అంతవరకును దీనిని గురించి వ్యక్తిగతంగా ఎవరును అభిప్రాయము వెలిబుచ్చరాదనియు ఆంధ్రరాష్ట్రీయ జమీన్ రైతు సంఘాధ్యక్షుడు శ్రీ కొల్లాప్రగడ మంగేశ్వర శర్మగారు ప్రకటించుచున్నారు.

నెల్లూరు ముచ్చట్లు:

—విమర్శకుడు.

జిల్లాబోర్డు ఎలక్షనులో- కల్యాణరావు- నారసింహారెడ్డి- దువ్వూరు నారాయణరెడ్డి- యీ ముగ్గురు కాంగ్రెసుకు యిచ్చారనీ, మహత్తరస్థంభం అనుకొన్న కందుకూరు డివిజన్ హరిజనుల రెండు ఓట్లు ఆటుపోయినవనీ రూఢీవార్త-

ఎన్ని నియత్నాలుచేసినా కల్యాణరావు ఓటు భూస్వామ్యకాంక్షలు ఏకమయినా ఆటుపోకదానికి అవకాశంలేదు- కావున ఇదిసంకేతానికి అవకాశంలేదని మాకట్టివాదం-

దువ్వూరు నారాయణరెడ్డిగారు, ముందులోనే జస్టీసు కక్షవారికి ఓటుయిచ్చేమా అని చెప్పి పంపి తరువాత వుదయము వారి అభ్యర్థనం కూడా లేకుండా గోయిందన్న పాదాలకు నమస్కరించాలసిన కారణం ఆతనికేమీలేదు- కావున ఆతనిఓటును అనుమానించ నక్కర్లేదు-

నారసింహారెడ్డి, చెంచయ్యనాయుడు మాదిరి లెక్క తెలియని యంగళేశ్వ కాదు- గాలిబేపుకు నీ ఓటు యివ్వాలెనని ఆతనిసంకల్పం- లెక్క తేడాతే ఆతని తలవతుంలో ఒకటితక్కువగా తేలింది- కాంగ్రెసు మెజార్టీతుంటని విస్పష్టంగా తేలినందున నారసింహారెడ్డి కాంగ్రెసుకే ఓటువేశారు-

చెంచయ్య నాయుడు నారసింహారెడ్డిమాదిరి లెక్క తెలియనందున తప్పుకూడితేనట్లు బొక్కవలోర్లే బడ్డారు-

***

చెంచయ్య నాయుడుగారికి ఉపాధ్యక్షత యివ్వాలెననిచాలు-కచ్చేలపెండ్లి ఎలక్షను లోపల కాంగ్రెసు పార్టీ మండి వెదరగొట్టాలనే కేవలం వారి సంకల్పం దానికి యింతకంటే అదును లేదు- రెడ్డిగారు చేసినపాపం పారింది-

***

చెంచయ్య నాయుడుగారికి కృతజ్ఞతగాని- దూరదృష్టిగాని బొత్తిగా లేదనాలి-

రేకులూర పాలెపాలకు దిగజార్చి ఏకాకిగా వర్చిన తనను, ప్రెసిడెంటు గెల్వలేకపోయినా, ఉపాధ్యక్షత యిచ్చారే కాంగ్రెసు అనే కృతజ్ఞత యినుమంతాకూడా లేదు-

ఇప్పుడుండే పరిస్థితుల్లో జస్టీసురాజ్యం చస్తున్నదే ఈచచ్చేపీనుగను బట్టుకుంటే మనకు పెట్టినం ఎట్లానడుస్తుంది అనేదూరదృష్టి అంతకమించే లేదు-

***

జిల్లాబోర్డుకు వచ్చేమాటు వద్దినప్పుడుగదా నాయుడుగారి భావియోగ క్షేమకాలసంగతి ఆకు యిప్పుడెందుకు?

***

ప్రెసిడెంటు కోదండరాం రెడ్డిగారూ! పదిమాసాలు యీబోర్డున్న నిస్వాధీనంలో ఉంటుంది- ఈ మెజార్టీ సర్దుకుంటు శైలి దిద్దుకోవలయ్యూ!

***

వెంకటగిరి, రాపూరురోడ్డు - వేగూరు-సైదాపురంరోడ్డు - గుండిగంగ, దగ్గురోడ్డు-వడిని, చంద్రశేఖరపురంరోడ్డు- ఇవన్నీ నిరుపేదు ప్రఖ్యాతులు సంపాదించినాయి కిర్తింగా ఊర్వెస్తున్నవి- రోడ్డెప్పుడురా! మహాప్రభూ వా! కొంచెం బాగుచేస్తే జిల్లా ఖాళీ నాణ్యముల సంపదం చదువు కోరిక-

***

వీరంగతులలో జిల్లాకోరు కాలిఫచెన్ను జరుపుతారన్నారు- రక్తాంతి ది సెంబరు- మరెప్పుడు ఆకర్షకాలో!

అన్ని తాలూకాల్లో కాటుకపరిస్థితులు తిక్కతేమ్మా తోచకుండా ఉన్నవి! జిల్లా కాంగ్రెసు సంఘమా! నీ సైస్యాన్నంతా తాలూకాల మీదకు బంపిత క్షామదాల విరి తగుకర్తవ్యాన్ని నిరూపించదం అవసరం-

***

కల్యాణరావుగారూ! నీ పిక్పెన్ చేతను, చుట్టుపక్కలవారి స్వార్థంచేతను పొరపాటు జరిగిపోయింది- ఎప్పుడూ మీరూ, రాజాలు, అంగరంగాను- ఇది జమీన్ రైతులకు నేడేచేయుటకు మంతిఅది- దయయుంచి తిరుగా యీ కార్యకలాపంలో కాలుబెట్టమని మాప్రార్థన-

***

కల్యాణరావు మిత్రులారా! ఇతరప్రతిక్షల్లో వార్లు తప్పచేయాలేదా? మీర్లు తప్పచేయలేదా? అని ప్రాయడంలో కల్యాణరావుకూడా ఆట్లనే తప్పచేశాడన్న నిందనూడా ఆంచులోనే ఆదీ నిస్తున్నారు- మీరు వారిని సమర్థించడంకేముడి నిధర్మాన్ని పూరుకోండుకు; అలే సమర్థించపోతుంది-

***

బొమ్మరెడ్డయ్యా! హస్తేఉండడం మనకు లాభమనుకోకుండా వెంకటగిరి తరచుకు సమీపుడుకాటు చేయాదయ్యా న్యాయదృష్టితో- లేక పోతే కాంగ్రెసు బలహీనం చేసినవాడి పొరపాటు మూమా!

***

బొమ్మగారూ! కాంగ్రెసు ఆఫీసు ఈ 12 లనుండి ఈ 17 లకు దర్శిస్తారు మూర్చాటే ఏం కారణం?

తింటాటీ-తింటాటీ" అని లక్ష్మయ్య అడిగితే ఇల్లా ఆదుకుంటూనా అతాచనలేకుండా?

***

కొండాయపాలెం రైలుస్టేషన్ 1 తేదినుండి ప్రారంభించారు- మెయిలు- ఎక్స్‌ప్రెస్ నిలవవు ప్యాసింజర్లన్నీ నిలుస్తవి-

నెల్లూర్లో స్టేషను లేదని కొండాయపాలెం అనడం అపహాస్యం- మునిసిపాలిటీవారు తీర్మానించినట్లు నెల్లూరుపేట్ అనడం బాగానుండి- పద్మనాభయ్యగారూ! కొంచెం కుంచతింపి అందాలేన సాగించవయ్యా!

పేరు తేరో టోటిన్నందున ఒకచిక్కు వచ్చింది- నెల్లూరునుండి వెంకటగిరికి 0-8-0 లు తప్పక దార్జి- కొండాయపాలెమునుండి తీసుకుంటే మాలాగా ఒకరూపాయ మెట్టాల్సింటే- ఈ లాంటి చిక్కులు కూడా ఉన్నవి- వెంకటగిరి పార్క్యేవారు దగ్గరే కూ యీ స్టేషనుకు పోకడా నికి లేదు- చచ్చినట్లు మైలుదూరం నడిచి పాత స్టేషను పోవాలసిందే- ఇది అన్యాయం-మునిసిపాలిటీగారూ!

డ్రెయినేజీ స్కీముకు హార్పి ఆందోళనన్నదిగదా? కరుపులో ఒక సహాయం జరిపి పెద్దలంతా గప్పించి దానికల్ల ఉండే సాధకబాధకాలు అన్నచెప్పి వారి అభిప్రాయం తీసుకోవడం చాలా అవసరమని మా సలహా!

***

కరెక్షన్ల గురించి కాటుకపరిస్థితుల గూర్చి అన్నితాలూకాలకు ఇంకా వార్తలు - తిని కర్తవ్య తీసుకున్నారని తెలుస్తున్నది- ఆక్కడక్కడ స్థానిక సభలు ఆయా అధికార్లమనుమాని అన్న పరిస్థితులు కోరుపదని - అనకర సహాయం న్ని కూడించడం అవసరం-

నవ్య సాహిత్య పరిషత్తుకు నాథుడు?

నెల్లూరు సమావేశానికి తీరని కళంకము.

ఎక్కడనో జరిగిన నవ్యసాహిత్య పరిషత్తుకు శ్రీ గొ॥ గోపాలరెడ్డిగారు నెల్లూరుకు యీవిజీకి అగ్రాసనిందారు- ఇది గొప్ప గౌరవం- వారు పిలువదగినవారు కూడాను-

ఇక తర్వాత కాంతిదండాలంధ అముదం వున్న చోట నిర్వాదమన్నది సంగతి మంత్రిసారు-ఇక అతరసంగావున్నట్లున్నది- వీరికి ఇప్పుడు మంత్రిగారు కార్యాంతర మగ్నులుకాబట్టి నాటక పరిషత్తు వారినే, వారి వుత్సవాలలో దీనిని జత పరుచుకున్నారట! (రెడ్డెంరెడ్డి పెండ్లి పేళం సందడిలో మాలాయన పెండ్లి అయినట్లు) ఇది సాహిత్య పరిషత్తుకు తీరని కళంకం; జరిగితే పరిశీలించగా జరపాలు, లేకుంటే సమాధిచెయ్యాలి- ఇట్లా యీడించడం నెల్లూరు సాహిత్య (నవ్య) ప్రియులకు యుక్తములకు అవమానకరం-

అసలు నాటక పరిషత్తు సందరంలోకం- నది భిక్షగా వుంటే ఇక యిదేమి హాస్యమంటే!

నాటకాల మూశాదారు శ్రీ జేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిని కోఆప్టు చేసుకొని ఆర్యకలాపం జరపుతున్నారట! ఇది unconstitutional! నాటకాలవారికి ఇదినేరమని నాస్కలేము- అది గాక వె. కృష్ణారెడ్డిగారికి కార్తవాసనలు లేవుపాటిని తీర్చదుకాలేదు- యీ పనికి వీరు పూనిపడం హాస్యాస్పదం-

నాటకాల సంబరంలో నవ్యపరిషత్తు జరపటానికి మాకు అభ్యంతరముకేదుగాని, నాటకాల కూడేం దీనుకేయటం మాత్రంచేము సమ్మతించము-

ఇక తేకు తేకు తక గారో - లేక ఇంకొకలో అందరిని, పిలచి ఆహ్వానసంఘం యేర్పరచండి; కథనడపండి-

లేకుంట్ల - వ్యక్తులు ఎంత గొప్పవారైనా మండలిసహకారం - వుండదు వృధాగా చిత్రాలు ఏర్పడతవి.

—కవికుమార్.

వెంకటగిరి జింక కేసు

వెంకటగిరి తాలూకా పారపోలు వాస్తవ్యులు (1) తోట వీరాఘవయ్య, (2) పల్నాటి సుబ్బయ్య, (3) శ్రీరాము వెంకటసుబ్బయ్య, (4) తోట పిచ్చయ్య, (5) కాముపాలెం వెంకటసామిగారలు రాజాగారి అడివిలో రెండు జింకలను చంపి - రని వెంకటగిరి సబు మేజిస్ట్రేటు [illegible] వారు కేసుపెట్టిరి. విచారణ వా[illegible] 2-12-38 తేదీకి వాయిదాపడియున్నది.

—ఒక విలేకరి.

కాళహస్తి

జి. రై. కమిటీమీటింగు జరుగుట.

కాళహస్తి తా॥ జ రైతు సంఘ [illegible] సంఘ సమావేశం తే 4 న తొండమ [illegible] ఆయుగుడుని ప్రకటించియుంటిమి. కానీ [illegible] జరే నిలిచినది. ఎప్పుడు జరిగేది మా [illegible] తెలిపుదుము.

మల్లెమాల వెంకురెడ్డి,

జ. రై. సంఘాధ్యక్షుడు.

జమీందారీ విచారణ రిపోర్టు

9 వ పేజి తరువాయి.

లారిపోర్టు 40- ప్రదర్శనం:— దీన్నిబట్టి కొండలు, ఫారెస్టుపోరంబోకులు మాది అంటారు జమీందారులు ఆలా రిపోర్టు గరన్నమెంటు, జమీందారు మధ్య పుట్టలమించేగాని, రైతు-జమీందారు మధ్య పుట్టలనించికాదు. దీనిలో రైతుల పార్టీలుకూడా కాదు. ఉన్న విషయాన్ని రాస్తే ప్రభుత్వమువారుకూడా రైతులకే పార్క్యాలనేవారు.

శిస్తు రిమిషను.

పంటలు ఎండిపోయినపుడు శిస్తు యజరా యివ్వడం న్యాయాలనక్క, ప్రాధమికనక్కకూడా.

ప్రథమంలో ధాన్యంశిస్తు ఉండేవి. పండకపోతే రైతు ధాన్యం ఏలాచెల్లిస్తాడు? కావున రిమిషనుపాక్క ప్యాఖ్యానిక మైంది- జమీందారుకు షేర్కాన్ తగ్గదని కారణంతో రైతుకు రిమిషన్ యివ్వకపోవడం న్యాయంగాదు. జమీందారుకు కొంతలాభముకూడా ఉంది. రైతుకు ఆకే లేదు!

రివిన్యూ కోర్టులు.

రైతులు రివిన్యూ కోర్టుల కోర్టులు కట్టుటన్నారు. కోర్టునను ఏమీ అనదానికిలేదు. అసలు రీతి ఉంటేగా! సివిల్కోర్టులు అసలే అధ్యాన్నం. కావున స్పెషలు ట్రిబ్యునల్సుపెట్టి (ప్రత్యేక న్యాయస్థానాలు) జమీందారు - గవర్నమెంటు మధ్యనున్నూ, జమీందారు - రైతు మధ్యనున్నూ వివాదాలు పరిష్కరింప చేయవలెను.

రివిన్యూ బోర్డుకు అప్పీలుండ కూడదు.

అప్పీళ్ళకు రాష్ట్రంమీద ఒకటి రెండు స్పెషలు ట్రిబ్యునల్సు ఉంచేవాలి.

1898. బిల్లు

1898 సంll లో ప్రభుత్వంవారు తలపెట్టిన బిల్లు అమలుపరచి యుంటే రైతులకు సదుపాయముగా వుండేది. ఆలా జరగకపోవడంవల్ల రైతుల కష్టాలు మితిమీరినవి. శిస్తులు హెచ్చింది రైతులను పీల్చి పిప్పిచేశారు. 40 ఏండ్లనాడు జరగవలసినపని యింతకాలంవరకు నెరవేరకపోవడం విచారకరం. పర్మినెంటు సెటిల్‌మెంటు సంవత్సరానికున్నదు సంవత్సరం నిర్ణయించిన శిస్తురేటే న్యాయమైందని 1893 సంll మెండలు ప్రభుత్వంవారు, రివిన్యూబోర్డువారు చెప్పిన్నారే.

1908 ఆక్టు.

ఈయాక్టువల్ల రైతులకు ఏమీ ప్రయోజనం కనుపడలేదు. అసెక్షన్ల క్లాజాన్ని కొమ్ములుందిరిగి [illegible] [illegible] న్యాయ [illegible]

[illegible] 1909- 1918- 1914- 1924- 1926- 1936 [illegible] రాష్ట్రాల్లో [illegible]

1937 లో

రిమిషను, నీటిపరులు కోర్టులు పాలింపుట, న్యాయమైన శిస్తులు నిర్ణయించుటకు రివిజనల్ సెటిల్మెంట్లు ఏర్పరచడం, మొదలైన విషయాలకూర్చి 1937 సంll లో ప్రభుత్వంవారు [illegible] అది [illegible]

[illegible] కాంగ్రెసు [illegible] - [illegible] కాలంనుండి [illegible] ఈ రిపోర్టులో [illegible] 1938 సంll నుండి [illegible] అమలుపరచడం న్యాయం

అక్కపనాయుడు సోదరులు.

వీరయ్యనాయుడుగారి నిర్యాణం.

కరటంపాడు (నెల్లూరుజిల్లా— ఆత్మకూరు తాలూకా) వాస్తవ్యులు జిల్లాబోర్డు సభ్యులయిన శ్రీయుత అక్కపనాయుడుగారి అన్నగారైన వీరయ్యనాయుడుగారు నవంబరు 27 తేది రాత్రి 2 గం॥ కు అకస్మాత్తుగా మరణించిరి. వీరికి మూర్గురు కొమారులు యిద్దరు కొమార్తెలు గలరు— వీరు కాంగ్రెసు అభిమానులు, వివాహాదులకు అగ్రయజుర్వేదిదాన చరితులు. వీరి మరణంతో మా గ్రామానికేగాదు తాలూకా అంతటికిగూడ తీరని లోటు వాటిల్లినది. వీరియాత్మకు భగవంతుడు శాంతి నొసంగుగాక. దుఃఖితులగు వీరి కుటుంబానికి మాసానుభూతులు.

—పౌరుడు

—

మౌలానా షౌకతాలీ అస్తమయం

26 తేది ఉదయం 9-30 గంటలకు న్యూఢిల్లీయందు స్వర్గస్థులైరని విచారకరమైన వార్తను తెలుపుచుండెదము. సహాయనిరాకరణంలోపోరాడిన ప్రసిద్ధనాయకులలో వీరొకరు. 18 సం॥ క్రిందట అసహాయోద్యమందు వీరుచేసినసేవ ప్రఖ్యాతమయినది.

సోదరుడు మహమ్మదాలీతో కూడా గాంధిగారితోంటు దేశమంతటను సంచరించి హిందూ ముస్లిం ఐక్యతకు ప్రచారంచేసిరి. ముస్లింలీగు కాంగ్రెసునుండి విడిపోయిన తరువాత అలీ సోదరులు జాతీయమహాసభను వీడిరి. రెండు టేబిలు సమావేశమునకు ముస్లిముల పక్షాన వెళ్లిరి. అవసానకాలంలో కేవలం ముస్లింలీగు ప్రచారమునకే వినియోగించిరి. వీరి అస్తమయంవలన ముస్లిం ప్రపంచానికి, దేశానికి గొప్పలోటు కలిగినది.

—

పాదిలి తహశిల్ దారు.

—

శీతారామయ్య చీమలమర్రిగార్ని ఎస్టేటు తహశిల్ దారుగా నియమించిరి—

వీరికంద్రిడిగారు 31 యొక్క వద్దరా ఉద్యోగాల్లోకి భయంకరంగా కనిపిస్తున్నవ్యక్తి - ఇక వారియొక్కడి సహాయంగూడా దొరికిందని గంటలు కొట్టుతున్నారు ఈ జిల్లాలోనుండు—

హా! ఎస్టేటు లావాదేవిలకసే ఒక మహాకారిద్వారా యిరాయుద్యోగం వచ్చిందనే దురాప్యకీర్తి నిజమేనా!

—పౌరుడు.

—

కాంగ్రెసు శాసనసభ్యులమీద

డిసిప్లినరి చర్య.

మదరాసు శాసనసభలలోని కాంగ్రెసుసభ్య పార్టీసభ 27 తేది మద్రాసులో ప్రధానమంత్రిగారి అధ్యక్షతన జరిగింది.

పార్టీలోని కొందరసభ్యులమీద డిసిప్లినరిచర్య తీసుకోవడాన్ని గురించి ఆలోచించడానికి ఒక కమిటీ నియమింపబడిందరు సభ్యులు:— గౌ॥ టి. ప్రకాశంగారులు, డా॥ సుబ్బరాయన్, ఎస్. రామనాథన్, ఎ. కె. మొహిదీన్ మార్క్యార్, ఎ. వెంకటరత్నంగార్లు.

* * *

ఎవరన్నా చెప్పగలరా?

—

ఒక ఎస్టేటులో మేనేజరు పనిచేస్తూ, ఆ ఎస్టేటుకే పెట్టుబడిదారుగా వుండి, ఆయన కొడుకునే రాజాగారికి పర్సనల్ సెక్రటరిగా వుంచుకుంటే ఇక ఈరాజాగార్కి రైతుల మొర ఏవిధంగా తలకెక్కుతుంది?

—దేశదిమ్మరి.

రాపూరు తాలూకా క్షామం.

—

కలెక్టరుగారి సాయం.

రైతుసంఘంవారి కృషి.

—

రాపూరు తాలూకా వర్షాలు లేవు. పైర్లు ఎండిపోయినవి పశుగ్రాసం, నీళ్లుకూడా లేవు! పంచాయతీ పోరెంబులలో గడ్డిలేదు. పంచాయతీ పుల్లర్లు కూడా రైతులు కట్టలేక పోవుచుండిరి.

ముఖ్యరైతులంతా 21 తేది జిల్లా సభ్యులు, వెంకట నారాయణరెడ్డిగారితోటి వెళ్లి కలెక్టరు గారితో చెప్పుకొనిరి. సబ్ కలెక్టరువార్ని తనిఖీ చేసి ఏర్పాటుచేసి తగుసహాయం చేస్తానన్నారు—

తర్వాత శ్రీ గౌ॥ గోపాలరెడ్డిగారు 21 తేది రాత్రి నెల్లూరుకురాగా రైతులువెళ్లి అర్జీయిచ్చి చెప్పుకొనిరి. తగుసహాయం చేయుస్తామనిరి—

తర్వాత తే 24 ది సబ్ కలెక్టరు గారున్నూ, తే 25 ది కలెక్టరు గారున్నూ మాతాలూకావచ్చి స్వయంగా పంచాయతీ కంచెలు తనిఖీ చేసిరి. అచ్చటి పశువులోని— కాటక పరిస్థితులు, నీళ్లుకూడ లేకుండుట చూచిరి. కనికరంతో తగుసాయం చేయుస్తాననిరి.

—ఓ. వి.

ఆంధ్రనాటక కళాపరిషత్తు

—

అష్టమ వార్షిక మహోత్సవము,

నెల్లూరు.

—

తే 28—11—38 ది జరిగిన ఆహ్వాన సంఘ సమావేశములో శ్రీ గౌరవనీయులు అగు బెజవాడ గోపాలరెడ్డిగారు పై కళాపరిషత్తుతో కూడా సర్వసాహిత్య పరిషత్తు గూడ జరుపబడునని సూచన ఆమోదింపబడెను. డిసెంబరు తే 25, 26, 27 దీలలో రెండు పరిషత్తుల కార్యక్రమములు ఇదివరకలనిరిగాను, కార్యక్రమము రాగల ఆహ్వాన సంఘసమావేశములో తీర్మానము చేయవలసినదిగాను, రెంటియొక్క ఆహ్వానపు ఏర్పాట్లున్నయు సంయుక్తముగా జరుపవలెనట్లును తీర్మానించడమయినది—

నెల్లూరు నటీనటులచే ప్రదర్శింపవలసిన నాటకమునకై నాటక కళాభిమానులు తాము ప్రదర్శింపదలచిన నాటకముల పేర్లు—కుదు తే 3—12—38 ది లోగా ఆహ్వాన సంఘ కార్యదర్శి పేర దరఖాస్తులను పంపవలయును— ఆహ్వాన సంఘము వారు తే 4—12—38 దిన నిర్ణయము చేసెదరు— నిర్ణీతయయిన దరఖాస్తుదారులు నాటకము కొరకు వలసిన యేర్పాట్లను తామే చేసికొనవలయును— దరఖాస్తులందు, నాటకముల పేర్లు, పాత్రధారులపేర్లు, ఎంత కాలములో ముగియును— కనీసపు ఖర్చులకై కావలసిన సొమ్ము మొదలగు వివరములు వివరముగా నుండవలయును—

—నేలమూతల సుబ్బరాయుడు,

—

నెల్లూరు పత్రికలపై పరువునష్టపు దావాలు సర్చివారంట్లు.

—

జమీన్ రైతు పత్రికాధిపతిపై దాసంటి రంగయ్య వేసిన పరువునష్టపుదావా 29-30 తేదులు వాయిదా వేయబడినది. నిర్యాది తరఫుగా జమీన్ రైతుఆఫీసు సర్చిచేయుమని పెట్టిన పిటీషన్ పై వారంటుపోయి గవర్నమెంట్ పోలీసు ఆఫీసరుకద్ద నుండి సర్చివారంటు రిటరన్ కానందున తిరుగా విచారణకు 8-12-38 తేదికి వాయిదా వేయబడినది.

స్వతంత్రపై

5-11-38 తేది స్వతంత్రలో కన్నుహార్పి అవమానకరమయిన వ్యాసం ప్రకటింప బడినదని ఆపత్రిక ప్రచురణాధికారి వెన్నెలకంటి అంజనేయులుగారిపై 20-11-38 తేది నెల్లూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు కోర్టులో నాగభూరి వీర్రాఘవయ్యగారిచే పరువునష్టపుదావా దాఖలు చేయబడెను ఆవ్యాసం ఒరిజనల్ కొరకు సర్చివారంటు తీసుకరాబడి పోలీసు అధికారిచే సర్చిచేయబడి కావాల్సిలేని ఒక ఒరిజనల్ పట్టుకరాచుకోబడెను. కేసుకూడా నెల్లూరు ఆనరరీ ఫస్టుక్లాసు స్పెషల్ మేజిస్ట్రేటుకోర్టుకు మార్చబడి ముద్దాయి హాజరు 29 తేదికి వాయిదా వేయబడినది. ఆ తేది ముద్దాయి హాజరైనందున విచారణకు 8—12—38 తేది వాయిదా వేయబడియున్నది

జమీన్ రైతు పై మరొక నోటీసు

4.—11—38 తేది జమీన్ రైతు పత్రికలో "విచిత్రపురుషుడు" అనే వ్యాసం తనకు అవమానకరంగా ఉన్నదని అపాలజీ కోరనియెడల సివిల్— క్రిమినల్ చర్యలు జరుపబడునని డా. యం. సత్యనారాయణశాస్త్రి తనవకీలు జె. సంతరావుగారి ద్వారా రిజిస్టరునోటీసు యిచ్చిరి. పత్రికాధిపతి 29—11—38 తేదిచేరింది—

—

రాపూరు ఘోష

మంత్రులకు రాయబారం.

—

ఈ తాలూకా పరిస్థితులు మనవిచేసి పశువుల్నంతా ఫ్రీ పర్మిటుగా రిజర్వుకొండలలో మేసేట్టు అను గ్రహించమని— పెంట్ల, దూగాణులకు రిమూవను తిప్పించమని— ఫారెస్టు పంచాయతీల పుల్లర్లు పూర్తిగా రిమిషనుచేయించమని, కోరుటకు ఈ తాలూకా తరఫున రైతుసంఘాధ్యక్షులు బేగా రామిరెడ్డి— కార్యదర్శి వలపాటి వరప్పరెడ్డిగారలు తే 2-12-38 ది మద్రాసుకు వెళ్ళిరి. రివిన్యూమంత్రిగారిని— ఫారెస్టు మంత్రిగార్ని దర్శింతురు.

కలెక్టరువారు మా తాలూకా పరిస్థితులు సమగ్రంగా పైవారికి నివేదించి మాకు సాయపడుదురుగాక.

—రాపూరు రైతు.

—

కృష్ణజిల్లాలో 200 మరణాలు.

గాలివాన వలన కృష్ణాజిల్లాలో 200 మంది దాకా చనిపోయిరనియు, చనిపోయిన పశువులకు అంతులేదనియు జిల్లాకాంగ్రెసు కార్యదర్శి తెలుపుచున్నారు.

—

ముక్కోటి యేకాదశికి ప్రత్యేక కానుకలు

రు 20000 లు బహుమతి మీరేల గెలువరాదు?

ఆంధ్రదేశములో మన ఆంధ్రులకు యొక్కువ ప్రియమైన పంచిపెట్టినది యీ కాంపిటీషనే. అంకెల నిర్ణయమున నేర్పరితనమును వెల్లడింపుడు.

లక్ష్మిదేవి మీకొరకు కాచుకొని వున్నది.

West End Competition No. 15 లో పోటీచేయుము.

1-వ బహుమతి రు 12000 లు రెండు చతురములు రైటుగా పంపినవారికి, రెండవ బహుమతి రు 6000 లు ఒక చతురము రైటుగా పంపినవారికి, రు 1000 లు రైటు అన్నరువంపిన ప్రతివారికిన్ని రు 1000 లు విలువగల బంగారు వుంగరములు హార్మోనియములు, వాచీ సైకిళ్లు ముగింపు దినములోగా యొక్కువ చతురములు పంపినవారికిన్ని యివ్వబడును. మాసీలు అన్ని రుతో సరిగా పంపినవారికి రు 500 లు కంటె తక్కువ ప్రయిజు వుండనేరదు. సీలుచేసిన అన్సరు L. R. S. & Co., వారివద్ద జాగ్రత్తగా వుంచడమయినది

ప్రవేశరుసుము రు 1-0-0 మాత్రమే

ముగింపు దినము 31-12-38-స్థా॥ 1936

54

	18	

1

57

	19	

2

పైన వుదహరించిన చతురములలో 1 టి మొదలు 37 వరకుగల సంఖ్యలువాడి అడ్డముగాగాని, నిలువుగాగాని, యెదురుగాగాని కలిపి కూడినచో 1వ చతురములో 54 న్నూ 2వ చతురములో 57 న్నూ, రావలెను. ప్రతి చతురములోను ఒకసారి వాడినసంఖ్య తిరిగి వాడరాదు ఈ రెండు చతురములు 1కి రుసుము రు 1-0-0 చొ॥ మనియార్డరుద్వారాగాని పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపవలెను. మనియార్డరు కట్టినయెడల M. O. రశీదు చతురములతో పంపవలెను. ప్రతిదిన రుసుములనుబట్టి బహుమానము మార్చబడును. ఫలితములు తే 6-1-1939 దిన ఈపత్రిక ద్వారా తెలియపర్చెదము ప్రయిజులిస్టుకొరకు 0-0-6 లు స్టాంపు పంపవలెను. ఈ చతురములు 54, 57 కలసి 8 వేసి రు 5/- లకు పంపినవారికి వెండి యున్నూ, 16 చతురములువేసి రు 10/- లకు పంపినవారికి బంగారుయుంగరమున్నూ, 64 చతురములువేసి 40/- లకు పంపినవారికి బంగారు వుంగరంగాని, లేక హార్మోనియంగాని, పైసొమ్ము ప్రయిజులుగాక ఈ వస్తువులు ఫ్రీగా యివ్వబడును. 64 చతురములకు పైగాపంపుకొనువారు మా పేర్రచి కనుక్కోవలెను. మేనేజరు గారి ఆర్డరుఖాయిమైనదిగాను చట్టబద్ధమయినదిగానుంచునని తెలుసుకొనవలెను.

చతురములు మనియార్డర్లు పోస్టల్ ఆర్డర్లు యీ క్రింది అడ్రసుకు పంపవలెను.

మేనేజరు:—వెస్టు అండ్ కాంపిటీషను,

రాజమండ్రి, తూర్పుగోదావరి.

దివితాలూకా - అతి అనావృష్టి

—x—

రెమీషనుకు రైతులు ఆందోళన చేయవలెను.

—x—

తాలూకా రైతుసంఘ కార్యదర్శి
పేకేటి రంగారెడ్డిగారి విజ్ఞప్తి.

ఈసంవత్సరము కావుమర్లు జిల్లాకు పూర్వము లేని అకాల అతివర్షములవలన రైతులకు తీరని నష్ట కష్టములు కలిగినవి. కావుమర్లయందు నీరుపడి కారు యిబ్బంది కలుగ జేసినది. పొలములందు నీరు పడి దుక్కి దున్ననీయనందున లంక పెరిగి వ్యవసాయ ప్రయాసలతోను జేసినది. మితిమీరిన ఖర్చులు పడి ఎలాగో అలా నాటులు వేసితిమి. అంతటితో పూరుకోవక ఆగష్టు సెప్టెంబరు మాసములయందు జాస్తిగా వర్షించినది. అతివర్షములవల్ల నాటుభూములలో నీరు నిండాపడి నాటును విటినత్తనరివలు ములకపడి దుబ్బు విస్తరింపనీయక పెండలగు చెను పుల కటస్తించినవి.

మాతాలూకాలో తొలకరి మెట్టపైరులు పేరు కేనగ మాము లగ్గిరా పైర్లు మున్నుకేనను లేక మట్టు యిపోయినవి. రెండవపైర్లు వేయుదమన్నను ఆక్టోబరు మాసములో వర్షములేనందున భూములు దున్నుటకు వీలుపడక గడ్డికట్టుకపోయినవి ఆ కారణముచేత రైతులు రెండవపైరు వేయలేకపోయిరి. కొన్నిభూములలో తొలకరి పైర్లు వేయుటకు వీలుపడక నీరుపడినది. రెండవపైరు మిరప, పొగ వేయుదమన్నను సదరు మిరపనారు మళ్లు జెర్రకిజెపోయి చెడిపోయినవి. చావగా మిగిలిన సగముప్రాపిరితో వున్న కారు తలలు లంచి నాటగా అక్టోబరు మాసములో వర్షములేని కారణమున మిరపతోటలు నశించినవి. యిట్లు మెట్టపైర్లు పశువులమేత సహితము మార్గమయి రైతులకు తీరనినష్టము వాటిల్లినది.

యిక పల్లపుమాగాని రైతుల స్థితిచూడ మెట్ట పెండటి అకాల అతివృష్టివల్ల దెబ్బలుతిని చావగా మిగిలిన వరి పండవచ్చేసరికి, తే 24-11-38 దిన ఉదయం 11 గంటలకు గాలి ప్రారంభించినది. సదరు గాలివల్ల పాలుపోసుకొని గట్టిపడిన గింజలు రాలి నేలపడినవి. నిలువుగావున్న వరి యావత్తు భూమికి సాష్టాంగదండ ప్రమాణము లాచరించినది. అంతటితో రైతులకు స్వస్తి చెప్పక మధ్యాహ్నం ప్రకృతి రైతులమీద హిరణ్యాక్షు చందమున తన కోటకాలిన లంకపురు, పోరు, చిన్నచిన్న తుంపరలు ప్రారంభించి కదను రైతులపను ఘోరమయిన విధంబున రైతుల కన్నీటిధారలో యున్నట్లు సాయంత్రము 8 గంటలనుండి తే 25-11-38 ది రాత్రి 8½ గంటలవరకు అపరిమితమైన గాలితో నూడి యొకధారగా వర్షించినది. యీగాలి వర్షము వరపీడనా సైతానువలె రైతులను పీల్చి పిప్పిజేసినది. పాలు పోసుకొనిన గింజలు నేలరాలినవి. పైరు నేలబడి వరిపై సుమారు జానెడ పైగా నీరు నిలచినందున పాలు పోసుకొనవలసిన గింజలు నీరు పోసుకొనుచున్నవి.

యిక వాయుదేవుని ప్రతాపముచూడ అనాదిగా వరదానుకుని పుట్టాయనము పిరికి లంకదహింప జేసిన అంజనేయుని తండ్రినిపించుచు, తాతల నాటినుండి పెరిగిన వృక్షజాలములను బందేమాతరం మంచు నేలకూల్చినాడు, పెంకటి భవనముల సహితము నాలద్రోసినాడు. యిక వీదల పూరి కాటాకు కొంపలు మట్టమైనవి. కోతల తరుణము వచ్చినదని పొరుగూరినుండి కూలిజాలిజనం మా ప్రాంతములకువచ్చి 5, 6 రోజులనుండి గ్రామములో ధాన్యమువచ్చి పొట్టలో కూడుకొనుచుండ వారినోట మట్టికొట్టినది. పొరుగూరువారు రేపటికి అప్పులు పుట్టవు. అన్నమో రామచంద్రా అనుచు అల్లాడుచున్నారు. లేగలు పశువులు కొన్ని గొడ్ల పాకలు కూలినందున ప్రకృతికి ప్రాణము లర్పించినవి.

ఓ రైతు సోదరులారా! మన కర్తవ్యమేమి? ప్రకృతి మనలను పలుబాములపాలు జేయుచు, జీవనోపాధులు నీటముంచినది మనము వానలపై నుండుట భాగ్యము కాదు మన భూములకు సిస్తురిమీషనుల నిమ్మనుటపై ఎల్లరు తగు కోర్కెలు బూనవలయును పన్నులు వసూలు చేయు మాసములు సమీపించుచున్నవి. తీరువలను రిమీషను లన్నను, సాగుల తరుణమున D. P. W. వారికిన్ని పంటల సమయమున గ్రామరివిన్యూ వుద్యోగులకున్ను, మనము చెల్లించు మామూళ్ళకు మాత్రము రిమీషను వుండ నేరదు. గాన యికనైనను మేల్కొని సదరు మామూళ్ళ లంచాలను నిరాకరించి ఖండించుచు, మనకష్ట నష్టములను కాంగ్రెసు రైతుసంఘముల ద్వారా ప్రభుత్వమునకు యెరుకపరచి మిగుల ఆందోళన చేయవలయును. ఈ సంవత్సరము జమీను శిస్తుల యందున్న నీటి తీరువలకున్ను పంటలు పూర్తిగా నశించిన భూములకు పూర్తి రిమీషనులున్ను, ఒకపాలు అరపాలు పండిన భూములకు నాటికి కనీసము 100 కి 80 పాళ్ళు రిమీషనలు యిప్పించమని ప్రభుత్వమునకు యెరుకపరచి మన కష్టములను యీడేర్చ కొన ప్రార్థన.

నెల్లూరు మునిసిపల్ ముచ్చట్లు

మునిసిపల్ మీటింగులు చప్పగా వుంటున్నాయి. ప్రశ్న పరంపరలు గాని, ఏవిషయం మీదనైనా తీవ్రమగు చర్చలుగాని కనపడ్డంలేదు. మొత్తం 28 కవున్సిలర్లలో 12 మంది అపోజిషన్‌లో వున్నారని అంటుంటారు కాని, వీరందరు ఏకాభిప్రాయంగా, ఒకపద్ధతిగా, అర్గనైజుడుగా, నడవడంలేదు. ఎందుకీలావుంది మీపార్టీ అని ఎవరైనా అడిగితే మా లీడరు శివరామయ్యగారు పార్టీని నడిపిస్తేకదా అనే అపవాదాన్ని ఆయన నెత్తిన వేస్తున్నారు. అసలు సంగతి ఇంకేమ కూడాను.

***

26 తేది మీటింగు.

ఈనెల 26 తేదిన ఛెర్మన్ గారధ్యక్షతన మీటింగు జరిగింది. ఒక్క శివరామయ్యగారు తప్ప అందరు కౌన్సిలర్లు హాజరు తేలారు. ముఖ్యమైన తీర్మానాలు:—

(1) ప్రారంభంలో కెమాల్ పాషా, బి. అన్నాస్వామయ్యరు, కేలవారు రంగయ్యనాయుడు గారల నిర్యాణానికి సానుభూతి చూపుచు 5 నిమిషాలు సభను ఆపారు.

(2) మునిసిపల్ ఆఫీసుకు ఎలక్ట్రిక్ ఫానుల కోసం ఎస్టిమేటు రు 1000 లు నిరాకరింపబడింది.

(3) ప్రావిడెంటు ఫండుమీద అప్పులు సిబ్బంది తీసుకొనుట అంతక్షేమకరమయినది కాదని కొందరు సభ్యులు అభిప్రాయమిచ్చిరి కొంతచర్చమీదట అప్పు దరఖాస్తులు అన్నీ ప్యాసు చేయబడినవి.

(4) స్టోర్ హౌసుపేటలోని హాస్పిటలు కారేజి స్టాండును మార్చవలెనని స్టోర్‌హౌసుపేట కాపురస్తులు పెట్టుకొనిన పెటిషన్‌పై కొంత చర్చ జరిగింది.

పార్టీ కవున్సిలరు పెనుబోలు సుబ్బయ్యశెట్టిగారు మార్చకూడదని అభిప్రాయ మిచ్చారు. మార్చకూడదనే అత్యధిక సంఖ్యతో ప్యాసు చేయబడింది.

(6) ట్రంకురోడ్డుకు తూర్పువైపున 18 యకరాల 70 సెంట్లభూమిని నివాస స్థలాలకుగాను అక్వైరు చేయుటకు రు 15756 ల ఎస్టిమేటు అంగీకరించ బడినది. ఈమొత్తం వాటర్ అండ్ డ్రెయినేజి ఫండునుండి చెల్లించబడును. నివేశ స్థలాలు విక్రయించి యీమొత్తం మరల జమకట్టబడును.

(7) బడ్జటు సబ్ కమిటీలు నిర్ణయించబడెను. కమిటీ సభ్యుల పేర్లు కేశూను వెంకటప్పయ్యగారు కొన్ని సూచించిరి. గోపాలరావుగారు మరికొందరిని సూచించిరి. కడకు వీరిని నిర్ణయించుట ఛెర్మనుగారికే వదలివేయబడి, ఆయనే 11 మందిని ఎన్నుకొనెను.

(8) వర్లీను స్త్రైబరీల విషయంలో ఎక్స్‌ట్రాక్ మెంటు ఫీజులు వసూలు చేయకూడదని తీర్మానము గావించబడెను.

***

స్పెషల్ మీటింగుకు రెక్విజిషన్

డ్రెయినేజీ స్కీముకు అధికంగా పన్ను విధించుచు 22-12-37, 17-2-38 తేదులలో గావించిన తీర్మానములను రద్దుచేయవలెనని కోరుచు యీనెల 5-12-38 తేదిన స్పెషల్ మీటింగు పెట్టవలెనని 12 మంది కవున్సిలర్లు రెక్విజిషన్ పంపిరి. ఈపన్ను విషయంలో ప్రభుత్వంవారి శాంక్షన్ కూడా అయిపోయింది. అలాంటప్పుడు కవున్సిలువారికి పన్ను రద్దుచేయడానికి అధికారం వుందా అని సంశయం కలుగుచున్నది టెక్నికల్ పాయింటుమీద వ్యర్థమయిపోవుట్ చేయకపోతే ఈతీర్మానం ప్యాసు కావడానికి 15 మంది ఓటు కావాలె అపోజిషన్‌లో వున్నారనే వారు 13 మందే. వీరందరూ వచ్చి ఓటువేసినా కూడా, ఇంకా మూడుచేతులు కావాలి. దీన్నిబట్టి ఈ తీర్మానం ఒకవేళ చర్చకువచ్చి ఓటుకు పెట్టబడ్డా ఓడిపోగలదని చెప్పొచ్చు.

***

యూనాని డాక్టరు కేసు.

సస్పెండు చేయబడి, విచారణలోవుండే యూనాని డాక్టరు కేసులో కమీషనరు గారు ఆర్డర్లు ప్యాసు చేశారు. సస్పెన్షనులోవుండే పీరియడ్ను సెలవుగా భావిస్తూ మరల వుద్యోగ మిచ్చారు. అంటే డాక్టరుగారి యందు తప్పేమిలేదని తీర్మానించ బడిందన్నమాట.

స్వ. విలేఖరి.

గ్రంథాలయాలు

రష్యా

ప్రపంచంలోకల్లా పెద్దగ్రంథాలయం రష్యాకు ప్రధాన నగరమయిన మాస్కోనగరంలో వుంది. దానిలో 60 లక్షలకు పైగా పుస్తకాలున్నాయి. రష్యాలో మొత్తంపుస్తకాలు 10 కోట్లున్నాయి. 13 వేల సంచార గ్రంథాలయాలున్నాయి.

ఫ్రాన్సు

ఫ్రాన్సులో కల్లా పెద్దగ్రంథాలయం ప్యారిసులో 40 లక్షల పుస్తకాలను కలిగివుంది.

అమెరికా

న్యూయార్కు, వాషింగ్‌టన్ నగరాలలో 3, 4 లైబ్రరీలలో 80 లక్షల పుస్తకాలున్నాయి.

సోమశిలో నిరశనవ్రతం

ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీవారు కాంగ్రెసు సోషలిస్టు పార్టీని అధికారికొక్క అంగీకరించాలని, ఆపార్టీకి కాంగ్రెసు వర్కింగు కమిటీలో కొన్ని స్థానాలు ప్రత్యేకించాలని కోరుతూ తే 19 ది మంది నిరశనవ్రతం ఆరంభించెను.

పైల్‌సాల్ ఔషధము క్యూరాల్ లేబొరేటరి.

(రిజిష్టర్డు)

బెంగుళూరు సిటివారి ఆస్తిన్ని తయారునూ అయివున్నది.

పెద్దబుడ్డి వెల రు. 5-0-0. అర్ధబుడ్డి రు. 2-12-0 పోస్టేజి ప్రత్యేకము.

KUREALL LABORATORY — PILESOL — BANGALORE CITY

పైల్‌సాల్.

మొలల జాడ్యమునకు శస్త్రము లేకనే పూర్తిగా నయముగును. గొప్ప గొప్ప డాక్టరులవలన ఆస్పత్రులలో మెప్పుబడసి వాడబడుచున్నది బ్రిటిషు గవర్నమెంటు వారి వలన హిందూదేశములోను ప్రపంచ మంతటనూ రిజిష్టరు చేయబడిన ఔషధము. పైల్‌సాల్. విలువగల పైపూత ఔషధము ఇది లోపల మొలలు, వెలుపల మొలలు, రక్తము, చీముపడుట, ఎంత ఎక్కువ ఎక్కువ జబ్బులను వెంటనే కుదుర్చును.

పైల్‌సాల్ మందు చల్లగా వుండును. ఆసనమందు మంట, అశుద్ధ రక్తము మొలలు, మలమువల్ల వలననే పైపోవును. ఆసన మంట. జిల, మంటలను వెంటనే అణచును పైల్‌సాల్: సుఖ విరేచనము కలుగజేయును. ఉపయోగించు విధానము ఔషధముతో పంపబడును.

అనేక యోగ్యతాపత్రములు గలవు

కలయవలసిన చిరునామా:—

ది. మెడికల్ హాల్, — గుంటూరు.

★ గాలివాన ★

కృష్ణ, గోదావరి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాలలో భీభత్సం

పంటలు నాశనమైనవి - తోటలు శిథిలమైనవి - యిండ్లు కూలినవి - పశు నష్టము - ప్రాణనష్టము - చెట్లు భూమట్టమగుట - రైళ్లు ఆగుట - అనేక లక్షలకొలది నష్టము:—

—

తే 24 ది గాలివాన ఆరంభమై తే 25 దిన ప్రచండంగా చలరేగి అపారమగు నష్టం కలిగించింది. కృష్ణజిల్లా తూర్పు భాగమంతయు షుమారు 20 మైళ్ళ లోపలవరకు నాశనము చేసెను:—

సముద్రం పొంగి గోదావరి నదిగుండా ఊళ్ళపైకి దుమికెను.

వేనకువేలు పూరిండ్లు నేలమట్టమైనవి. పెంకుటిండ్లకు విశేషనష్టము కలిగినది. పశువులకు విశేషనష్టము కలిగినది. కోసిన పైరు, నిలువున వుండే పైరు నాశనమైనది. పశు గ్రాసమునకు కూడా కరవగుచున్నది.

బీదసాదలు నిలువ నీడలేక, తిండిలేక, బట్టలేక యల్లాడుచున్నారు.

ఒక్క కృష్ణజిల్లాలో 20 లక్షలు, మసూలిపట్నంలో 10 లక్షలు నష్టము కలిగినదట-

మసూలిపట్నంనుంచి కాకినాడ వరకు సముద్రతీరంలో 30 మయిళ్ళ వరకు అపార నష్టము:—

కైకలూరు

పంటలు నాశనమైనవి. చేలలోని కోసినపం కొట్టుకొనిపోయినవి. పూరిండ్లు, పెంకుటిండ్ల కప్పులు లేచిపోయినవి. పశువులపాకలు పడిపోయి పశునష్టము కలిగినది. పల్లెవాడ స్టేషనుమాస్టరు తుఫాను దెబ్బతో చనిపోయెను.

కొవ్వూరు

డోలాళీస్టీమరు మునిగి 5 గురు చనిపోయిరి 88 మంది మునిగి యీదుకొని ప్రాణములు దక్కించుకొనిరి.

పిన్నీ పోలవరముననున్న దగ్గర పట్టిసం గ్రామం వద్ద ఒక స్టీమలాంచి మునిగిపోయెను.

చీరాల.

తే 24, 25 వ రాత్రి ప్రచండ గాలివీచెను. ప్రజలు బయటికి రాలేదు. భీతిల్లిపోయిరి. కాని అంతా శాంతంగా జరిగిపోయినది. ప్రమాదా లేమీ జరుగలేదు

తుఫానువల్ల విపరీతమగు నష్టము వీరువరం, ఆనాకవరం, కైకవరం, గొల్లప్రోలు, పెద్దపూడి, పేట్లపాలెం, భుజబలపట్నం, నవుడూరు, పెదుపాడు, రామవరం, పోలమూరు, ఉండేల కోట కోటిపల్లి, శాస్త్రులపల్లి, సత్తారామేశ్వరం, అకిలిపల్లి, లింగంపల్లి, బెజవాడ ప్రదేశాల్లో కలిగినది.

రాజమండ్రి

పెద్ద పెద్ద చెట్లు కూలినవి. చెట్లు పడిపోవుటవల్ల ముక్కలైనాయి.

గోదావరిలోని ధౌళపాళి, గాదెపల్లి రేవులు మునిగి పోయినవి. పుంగవేశ్వర లాంచి రాజమహేంద్రవరం వద్దనుంచి కొవ్వూరువద్దనున్న కొట్టుకొని పోయెను. ఇంకొక లాంచి మునిగిపోయెను. 18 తొట్టి పడవలు, నావలు మునిగిపోయెను రేవులలో రు 20 వేల సరుకు పాడయినది. బ్రహ్మాండమగు 'డోరాతీ' స్టీమరు వాడపల్లి రేవులో లంగరు వేసినను గాలి వానకు ఆగలేక మునిగిపోయెను.

రేపల్లె

టెలిగ్రాపు స్తంభములు అన్నీ గాలికి ఎగిరిపోయినాయి. పట్టిగోడలయిండ్లు అనేకం కూలినవి. రోడ్లమీద చెట్లన్ని నేలమట్టమయినాయి.

తాలూకాలోని అరటితోటలు సంపూర్ణంగా నాశనమైనాయి. నారింజ, జామ, మామిడితోటలు కొంతవరకు, పనసతోటలు పూర్తిగాను చెడిపోయినవి. వరిఅంతయు పడిపోయి పైన నీరు ప్రవహించినది. యీయేడు గడ్డికూడా కరవు అయ్యేట్టుంది.

బందరు.

తాటాకు యిండ్లు, ఇండ్ల ప్రహారీగోడలు, పాతయిండ్లు కూలిపోయినవి- పెంకులు లేచిపోయినవి- అనేక గోడవులు చెడిపోయినవి, టింకు షీట్లు ఎగిరినవి- ఎలక్ట్రిక్ లైట్లు కొట్టుకొని పోయినవి- తీగెలు తెగినవి- బస్సు ట్రాఫికులకు చెట్లు పడిపోయినందున ఆటంకము కలిగినది- టెలిగ్రాపు, టెలిఫోను లైనులు చెడినవి, సముద్రపు రైలుస్టేషను వరకు తరుముకొని వచ్చినది గాని వూరిలోనికి రాలేదు- మార్కెట్టు, రోడ్లు శిథిలమయినవి ఇండ్లు పడిపోవుటవల్లను, పశువుల నష్టమువల్లను అనేకులకు నష్టము కలిగినది-

తెనాలి

25 తేది వుదయం మొదలుకొని బ్రహ్మాండమైన గాలివాన మొదలుపెట్టి మరునాడు తెల్లవారేవరకు వరకు కట్టిమయింది. అల్లకల్లోలము కలిపైవిరిది వీధుల్లో చెట్లు పడిపోయి యిండ్లకు చాలానష్టం కలిగినది. పంటకు చాలా చెడిపోయినది.

అమలాపురం

25 తేదిలో బజారుకు కొట్టయినను తెలుప లేదు పూరియిండ్లలోవారు పెంకుటిండ్లకు చేరుకొనిరి. పూరియిండ్లు నేలకూలాయి. పెంకుటిండ్లకు విశేషనష్టము కొబ్బరి, అరటి, మామిడి, జామ, నారింజ, తోటలకు విశేషనష్టం కలిగింది.

తూ॥ గోదావరి

నరసాపురం, రాజోలు, అమలాపురం తాలూకాలలో వరిపంటలు పూర్తిగా పోయినవి. గోగునమరం, అంతర్వేది, సఖినేటిపల్లి గ్రామాలలో ఉప్పెనవచ్చి మునిగిపోయినవి. అనేకయిండ్లు పడిపోయినవి. వరిపనలు కొట్టుకొనిపోయెను. పొట్టమీద పైరును దూసుకొని పోయెను. సామర్లకోట ప్రాంతంలో అరటి తోటలు పడిపోయెను. పశువులకు చాలనష్టము కలిగెను.

నర్సాపురం.

ఇచ్చట తుఫాను భీభత్సం జాస్తిగావుంది కొబ్బరి, తాడి, మామిడి మొదలగు చెట్లన్ని నేలమట్టమయినాయి- మిగిలిన చెట్ల ఆకులు వుప్పెనకు మాడి రగులబడినటుల నలుపెక్కినవి- ఇండ్లపై పెంకులు గాలిపడగలవలె ఎగిరాయి- నాటకశాలలు, సినిమా పెండాలు, ఫ్యాక్టరీలపై నుంచే రేకులు చెల్లాచెదరుగా ఎగిరాయి. 25 తేది రాత్రి 11 గంటలకు సముద్రమునందు ఒక గొప్ప కెరటము అతివేగంతో బయలుదేరి పశ్చిమ గోదావరి గుండా ప్రభుత్వంవారిచే నిర్మింపబడిన రాతికట్టడములను ధ్వంసముచేసి యీవూరిపై బడెను. ఒడ్డునవుండే పూరిళ్లన్నీ భూమట్టమయినాయి. నావలు, పడవలు, స్టీమలాంచిలు, కెరటములతో కొట్టుకొనిపాయి దిబ్బలెక్కినవి. పైరు నాశనమయినది. పశుగ్రాసమగు వరిగడ్డి చేలలో మునిగి దుర్వాసన బయలుదేరుచున్నది. అనేక చెట్లు సమూలముగ కూలినవి. చింత, ఉసిరి, నిమ్మ, నారింజ, బత్తాయిలు ముందు వచ్చునవికూడ దొరకనట్లు తోచుచున్నది. కొబ్బరిచెట్లు సగం విరిగినవి. అరటితోటలు ధ్వంసమయినాయి.

పరిసరగ్రామాలు లక్ష్మేశ్వరం, పేరుపాలెం, దర్భరేవు, లిఖ్యపురప్ప, తూర్పుతాళ్లు, మైనవానిలంక, ఇంగినవోయిచర్ల మొదలగు గ్రామాలు సముద్రానికి దగ్గరగా వుండుటచేత యిండ్లన్ని యీ కూలిపోయెను. పశువులు కొట్టుకొనిపోయెను. ప్రాణనష్టముకూడ కలిగెను.

నూజవీడు

పశువులకు పైరుకు విశేషనష్టం 1000 గొర్రెలకు పైగా చనిపోయినవి. గుడిసెలన్ని కూలినవి.

గుడివాడ

చెట్లు, పశువులు కొట్టాములు పడి నష్టమయెను. దినిపైన నష్టంచెప్పవలసి కాదు- బందరు తిరువూరు, పామర్రు పాలకొల్లు రోడ్లలో బస్సులు చెట్లు పడుటవలన ఆగిపోయినవి-

రైల్వే గండ్లు

అన్నవరం, హంసవరం స్టేషన్లమధ్యనూ, తేటగుంట యలమంచిలి మధ్యా, యలమంచిలి నర్సీపట్నం మధ్యా రైల్వేగట్లు తెగి పెద్దగండ్లు యేర్పడెను. రైళ్ల రాకపోకలు ఆగినవి గండ్లు పూడ్చి యథాప్రకారం రైళ్లను నడుపడానికి ఒక వారం పట్టును.

—

గంపలగూడెం వార్తలు.

ధర్మమివ్వ కూడదని ఆర్యవైశ్య సంఘంవారి తీర్మానము

యీ గ్రామములోని వైశ్యులు పోలీసులు గత ర్షమెంటువారి తదితర ఉద్యోగస్తులకు యిచ్చే లంచాలు మామూళ్ళు తప్ప గ్రామములోనికి యెవరైనా అతిథి అభ్యాగతివస్తే వారికి ధర్మంయిస్తే మన వైశ్యసంఘంవారికి అపరాధం క్రింద 116-0-0 చెల్లించాలి అని తీర్మానించుకొన్నారు. యీతీర్మానం శాసనంపై గ్రామస్తులంతా సంతకాలు చేసినారు. యీ తీర్మానానుసారంగా గ్రామములోనికి యెవరైనా అతిథి అభ్యాగతులు వస్తే ధర్మం యివ్వకుండా వెళ్లగొడుతూ వున్నారు. కాని యీ గ్రామస్తులకు మరాఠీలకు ఎంతో భయం వారువస్తే వారు అడిగినంత యివ్వకపోతే లూటీలు చేయుస్తారని-

యీతీర్మానం చేసుకొనిన తర్వాత మరాఠీ దేశస్తులు యీమధ్యవచ్చారు. వారు ప్రతియింటికి వచ్చి ధర్మం అడిగితే వేదవారంతా సంఘంవారు తమపై కేసి నిర్బంధమును చెప్పినారు. వారు ధనవంతుల వద్దకుపోయి అడుగగ సరిగల్లా రు 20/- లు చేతులోపెట్టి గవుడూపుగా వెళ్లమన్నారు.

గ్రామములోని వరకు పెద్దలను మరాఠీలు వచ్చిరి. వెళ్ళినారా వారికి [illegible] ఇవ్వలేదు గదా మన సంఘం యొక్క కట్టుబాటు వలన మంచివారే జరిగింది. అని అనగా వారికి పెద్దలు యీవిధంగా సమాధానం చెప్పినారట. వచ్చిన మరాఠీలకు డబ్బు యివ్వకపోతే ఊరికేపోరు. డబ్బు యివ్వమని ఊరొక్క [illegible] మన తీర్మానానికి విరుద్ధంగా మనము నడుచుకొన్న వాళ్లం అవుతాముగాన కూన్యకంటు మానవలెనుగాని శాంగ్రాముల వారు ఉద్యోగం యివ్వకుండా తీర్మానించటానికి గాను వసూలు చేసిన చందా రు 800—0—0 లలో యింకా రు 20—0—0 లు మిగిలితే అది యిచ్చి పంపినామని చెప్పినారట- యిదిమాత్రం కట్టుబాటుకు విరుద్ధంకాదా అంటే అవును రహితంఅన్నారట.

—ముదుకుంట్ల వెంకటప్పయ్య,

—

నమ్మకమైన నగల వర్తకులు

గుండాల వెంకటసుబ్బారెడ్డి గారు.

చిన్న బజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల కెంపులములతో నగలు తయారు చేసియివ్వబడును.

తిరువూరు తాలూకాలో కరవు.

———x———

కూలీరైతుల యిబ్బందులు.

యీతాలూకాలోని గ్రామాలు 90 మచ్చుకైనా గవర్నమెంటు గ్రామము ఒకటిలేదు. పోష్టు అయిదు. రోడ్లులేవు. చిన్నచిన్న చిట్టడవులు, గుట్టలు, కొండలు, వాగులు. రాళ్లతో మెరక పల్లములుగల నిస్సారమైన గరపభూమి. ఒక ఎకరము వెడల్పు అయినను, చదును లేదు. నెలకునూరు వర్షములు పుష్కలముగాకురిసి, చాలినంత ఎరువుపుంటేనే విత్తనపు గింజలైనా యింటికివస్తవి. ఏదిలోకైనా పంటసున్న. వున్నకాస్త మెరువు జమీందారుగారి పొగతోటకే తోలాలి. పశువులువారికే పెంటపెట్టాలి. కొంత చెరువులక్రింద మాగాణి వున్నది. చెరువునిండా నీరున్నా రైతుల భూములు జమీందార్ల అనుమతి వుంటేనేగాని పండవు. శిస్తులు మాత్రము పండిన, పండకపోయినా తప్పవు. విపరీతమైన రేట్లు. ప్రజలలో చదువులేదు స్కూళ్లు అరుదు. ఉన్నవాటికి పిల్లలుంటే, మాస్టరు వుండరు మాష్టరుంటే పిల్లలువుండరు. రెండూవుంటే బడికి ఇల్లువుండదు. అడవులపై పెత్తనము జమీందార్లగుటచే, పశువులమేత, పొయిలోకికట్టెలు, కూడాలేవు. జమీందారీబాధలు విపరీతము. ఇట్లాంటి ఇబ్బందులు అనేకములున్నవి.

ఈసాలున పంటలుచాలా తక్కువ పండినవి. వేరుశెనగ అర్ధపంటే. యకరానికి చాలావరకు పుట్టికంటే తక్కువేగాని పంట ఎక్కువలేదు. పండిన దానికి ధరలేదు. (పుట్టి 14, 15 రూపాయలు) యకరానికి 10 రూపాయలు కూలేలయింది. మిగిలేదేమిటి? దీనిలోనే ప్యాక్టరీలదోపిడి. గవర్నమెంటు ఫుట్టికి 480 పౌనులు అయితే పీరిపుట్టికి 512 పౌన్లు. కాటాఖర్చు 5 పౌన్లు. దుబారు క్రింద 20 నుండి 60 పౌన్లవరకు పుట్టికి పెచ్చు వేసుకుంటారు. కాయ తూచిన నాడు డబ్బుఅడిగితే, ఆరురోజుల వడ్డీ మినహాయిస్తారు. పండింది కాస్తా యీ విధంగావుంటే జొన్నపైరు అసలే పోయింది. వర్షాలులేక మెండింది కొంత, తెగులువల్ల చంచ్చిందికొంత. కంది, మిర్చిమీద ఆశవుంటే మబ్బులు, చినుకులవల్ల పురుగుపట్టింది. 3 రోజులనుంచి వీచే ఈతుపానుగాలికి పయిర్లు నష్టమైపోయినవి. ఆశనిరాశ. బీళ్లలోను యింటివద్ద మేతలేకపశువులకు చావులు. పైగా పశువులకు జబ్బులవల్ల వ్యవసాయం మూలబడింది. రైతులకు గింజలు పశువులకు మేత కూలీలకు కూలీలేదు. కష్టపడి రు 0-4-0 డబ్బులు కూలీచేస్తే కూటికిచాలవు గింజలు. రూపాయికి 5 మానికెలు జొన్నలు. సం॥ నాలుగు అయిదు మాసాలే కూలి దొరకేది. ముఖ్యమైన పంటకే యీవిధంగాపోతే యేమితిని బ్రతకాలో కూలీరైతులు? గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు పెట్టుబడిదార్ల పెట్టు ఇబ్బందులు విపరీతము. బిల్లుకుచెందిన అప్పులుకూడా తీర్మానము చేసికొనక, కోర్టుకెక్కి యిబ్బంది పెడుతున్నారు. రైతుల్ని కోర్టులో తీర్పే లేదు. కోర్టుచుట్టూ తిరుగలేక భూములను కాస్తారైతులు షావుకార్ల పరం చేస్తూవున్నారు. బిల్లువల్ల వుపయోగమేమి? రైతులు కూలీలు అలోలక్షణా అంటూ అలవరిస్తున్నారు- కరువు తప్పదని ప్రజలు భయపడు తున్నారు-

సుంకర వీరభద్రరావు,

సెక్రటరి

తిరువూరు తాలూకా రైతుసంఘం.

———

జమ్మలమడుగు పంచాయతీ ఎన్నికలు

———

ఈనెల తే 29 ది పైతోర్డు ఎన్నికలు జరుగును. 5-వ వార్డుకు నిలిచిన కాంగ్రెసుఅభ్యర్థికి పోటీలేదు, తక్కిన 18 వార్డులకు నిలిచిన కాంగ్రెసుఅభ్యర్థులకు పోటీచేయు వ్యక్తులు గలరు. స్థానిక కాంగ్రెసువారున్నూ, నెల్లూరునుండి వచ్చిన శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యంగారున్నూ కలిసి ఓటరులందరిని పసుపుపెట్టెలలో ఓట్లు వేయమని ప్రచారం చేయుచున్నారు.

—ఒక విలేకరి.

———

నూజవీడు పోలీసువారి చర్యలు

———x———

యీనాం రైతుల చేతులను త్రాళ్లలో గట్టి బజారులలో త్రిప్పినారు- భోజనం పెట్టలేదు—

నూజవీడు తాలూకా బొమ్ములూరు శివారు కంద్రిక అనే అగ్రహారం లోని రైతుల స్వాధీనములోనున్న భూముల నుండి వారిని వెళ్లగొట్టుటకు అగ్రహారందారు ప్రయత్నించుటయు మున్నగు తగాదాలు జరుగుచున్నవి. రైతులు తమచేలో బడిన పశువులను బందెదొడ్డికి తోలుకొని పోవుచుండగా అగ్రహారం అగ్రహారందార్ల మనుష్యులు అడ్డగించినారని నూజవీడు పోలీసు యిన్ స్పెక్టరుగార్కి రిపోర్టు చేసినారు. అగ్రహారందారు రైతులు తన పొలములో ప్రవేసించుచున్నారనీ, తన మనుష్యులను రైతులు కొట్టబోవుచున్నారనీ, రిపోర్టు చేశారు. 14-11-38 తేది ఉదయం వీరవల్లి పోలీసు సబిన్స్పెక్టరు గ్రామం వచ్చి యినాందారు యింటికివెళ్లి రైతులకు కబురంపాడు. రైతులు యినాందారు యింటికి రాజాలమన్నారు. సబ్ ఇన్ స్పెక్టరుగారు బయటికివచ్చి విచారించారు. సబ్ యిన్ స్పెక్టరుగారి ఆఉదయ భోజనం యినాందారుగారి ఇంటివద్దనే! తరువాత నూజవీడు పోలీసు సర్కిల్ యిన్ స్పెక్టరు శ్రీ నారాయణమూర్తి గారు నూజవీడు పోలీసు సబిన్స్పెక్టరు గారున్నూ యింకాపోలీసులున్నూ వచ్చారు. మొత్తం నలుగురు కాన్స్టేబిల్సు యిద్దరు సబిన్స్పెక్టర్లు ఒక సర్కిలు యిన్ స్పెక్టరు వుండిరి. ఒకతుపాకి రెండు రైఫిల్సుకూడ వారివద్ద నున్నవట. రైతులను తొమ్మండుగురను అరెస్టు చేశారు. వారి చేతులను త్రాళ్లతో కట్టారు మొదటి అయిదుగురు రైతులను నూజవీడు తీసుకొని వెళ్లిరి. అచట అనవసరముగా బజారులో త్రిప్పినారు. చుట్టుపట్ల గ్రామముల రైతులు చాలమంది యీనిర్భాగ్యపు యినాంరైతులు పోలీసువారిచే వీధులలో త్రిప్పబడుటచూచి కాంగ్రేసు ప్రభుత్వములోనే రైతులను పోలీసువారిట్లు అవమానపరచుటచూచి ఆశ్చర్యపడ్డారు. తరువాత మిగతా నలుగురు రైతులనుకూడా నూజవీడు తీసుకొచ్చారు. యీ నలుగురు రైతులను మార్గమధ్యమున బెజవాడ యేలూరు రోడ్డుమీద పశ్చిమ కృష్ణ జిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శ్రీ పేట బాపయ్యగారు, కాంట్రగడ్డ వెంకటనారాయణరావు యం. యల్. ఏ. గారు చూచిరి. యీ తొమ్మండుగురు రైతులను అరెస్టు చేసిన తరువాత సర్కిలు యిన్స్పెక్టరు నారాయణమూర్తిగారు వారిని అగ్రహారందారు చెప్పినట్లు విని రాజీ పడవలసినదనిన్నీ బెదరించాడు. రైతులు తామనుభవించుచున్న భూమిని యినాందారుకు వదలి వేయజాలమనిరి. నూజవీడుకు అరెస్టుచేసి తీసుకపోబడ్డ తొమ్మండుగురు రైతులకు ఆరాత్రి భోజనం పెట్టలేదు. దీనికంతా కూడా కారణము నూజవీడు సర్కిల్ పోలీసు యిన్స్పెక్టరు నారాయణమూర్తిగారేనని తెలుస్తున్నది. మరునాడు (15-11-38) ఉదయం శ్రీ పొన్నం వీరరాఘవయ్య బి. ఏ. బి. యల్., (జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యుడు) గారు వగైరాలు హామీయిచ్చి రైతులను వదలించారు. యిందును గురించి కాంగ్రెసు మంత్రివర్గము వెంటనే తగు చర్య తీసుకొనవలెనని రైతులమనవి.

పై విషయములు రైతులచు, శ్రీ కాంట్రగడ్డ వెంకటనారాయణరావు యం, యల్, ఏ, శ్రీ పొన్నం వీరరాఘవయ్య బి-ఏ-బి-యల్, గార్లను విచారించగా తెలిసినవి.

సుంకర సూర్యనారాయణ,

ప్రధాన కార్యదర్శి.

కృష్ణాజిల్లా రైతుసంఘం.

———

తలమంచి- బొడ్డ్వారిపాలెం ఫారెస్టువాచరు లంచంకోసు

———

ఈనెల 16 తేది ఫారెస్టు రేంజిరు ఆఫీసరు విచారించారు. పంచాయతీ ప్రెసిడెంటుకు ఈ వాచరు పోషణ యిష్టంలేదు-

ఈవాచరును యిదివరకు చాల శిక్షించినట్లు తెలుస్తున్నది-

ప్రజలు పీడించుటలో యిక అంతము యెప్పుడని గోల-

—ఒక విలేఖరి

వెరాలిసిస్ క్యూర్

———

ప డిపోయినకాళ్లు చేతులను బాగుపర్చును.

క్ష యించిన అవయవములను చక్కజేయును.

వా తమునెల్ల ధ్వంసమొనర్చును.

త క్షణమే గుణమునిచ్చును.

ము ఖ్యమైన మందని వేనోళ్ల చాటినది.

న యముగుటకు మెట్టి సందియము లేదు.

కు దరని జబ్బులను నశింపజేయును.

వారంమందు వెల రు 5-0-0 లు.

డాక్టరు. బొమ్మా కేశవులు,

పక్షవాత స్పెషలిస్టు సంజీవని, నెల్లూరు.

కులప్రాతినిధ్యము - బ్రాహ్మణేతరోద్యమము.

—x—

ఇందులో అన్యాయ మేమిగలదు?

(పంద్రంగి కేశవరావుగారు)

'మాలపిల్ల' పై నేను వ్రాసిన విమర్శను చూచి కొందరు కమ్మ మిత్రులకు అసంతుష్టి కలిగి యుండెను. కాని నా పవిత్రమైన హృదయము తెలియక వారట్లు పొరబడిరని గ్రహించితిని. ఆ మిత్రులందరు నేను నిజముగా సంఘ సంస్కరణాభిలాషినైనపుడు నా యీ వ్యాసమును గ్రహించగలుగుదురు. నా సలహా ప్రకారము ఆంధ్రులందరు అలవాటు చేయుచో మనలో మనము ఒకరి కొకరు దూషించకుండానే సౌఖ్య స్థానమును చేరగలమని నా యాశ.

శాసనసభకును, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమునకును, జిల్లాబోర్డునకును, మునిసిపల్ కౌన్సిలు బోర్డులకును నియోజకవర్గము లన్ని సంకర్ణ ముల తరహాగాని లేక జాతికుల భేదములు అంత రించు విధముగాని కులప్రాతినిధ్యముతో నుండు టయే న్యాయము. సగమంతయు ప్రత్యేక నియోజ కవర్గముగాను, సగముభాగము సంయుక్త నియోజ కవర్గములుగాను యుండవచ్చును.

ఆంధ్ర శాసనసభలో ఒక నూరుమంది సభ్యు లుండగలరనుకొనుడు. నాలుగు కులములలోను కుల ములకు పనిఅంతశ్శాఖలు చెప్పనవసరములేదు. అంత శ్శాఖలు అన్నియనుకొనుడు. ఈ అంతశ్శాఖ లెటులుండ వలెననగా వారిలోవారికి అంతర్వి వాహములు జరగక పనికిరానట్లుగా నుండవలె ను. అట్టిశాఖల కన్నింటికి కనీసము ఒక్క సీటు రిజర్వు చేయబడవలయును. అనగా బ్రాహ్మణు లను జూడుడు. నియోగికి ఒకటి వైదికి ఒకటి, వారిలో అంతర్వివాహములు లేనివారైతే కల ఒకటి వైశ్యులలో అంతే. శూద్రులలో రాజులకి ఒకటి, వెంగలికొకటి, వెలమకొకటి, కాపుకొకటి ముత్రాసునకొకటి- గొల్లకొకటి- సాతానికి కొకటి- మాదిగకొకటి- మాలకొకటి- ఇట్లు 40 జాతులుంటే షెడ్యూల్డు జాతుల ప్రకారము 40 రిజర్వుసీట్లు ఉండవలసినదే అయితే సపరేట్ ఎలొక్టరేటులో 40 న్నూ జాయింటు ఎలక్ట రేటులో ఇంకొక 40 ఉంటే మంచిదే. జిల్లా బోర్డుకు అంతమంది చాలా ఎక్కువయితే ఒక్క ఎలక్టరేట్ 40కి చాలును. జాయింటు ఎలొ క్టరేటు అనవసరము. ఈసంగతులు చదివినవారికి పరిహాసము. నాయీవ కోపము రావచ్చును. కాని హిందూజాతిని ఉద్ధరించుటకు నాకింకొకమార్గము కనుపడుటలేదు.

అక్కడ కాంగ్రెసువారు చూడబోతే అంతా వైజాతుల చేతిలోపెట్టి ఒక్క హరిజనులకే ఏదో ప్రాముఖ్య మివ్వుచున్నారు. కాని పై జాతులు కానివారు హరిజనులు కానివారు హరిజనులకంటె అధోగతిలో నున్నవారు చాలామంది త్రిశంకు స్వర్గములోవలె మధ్యలోనే వేలిగిపోవుచున్నా రని అందరకు తెలియును. చాకలి మంగలి మొద లగు కొన్నిజాతులు ప్రస్తుత కాంగ్రెసు పరిస్థితు లలోగాని, బ్రాహ్మణేతరోద్యమ పరిస్థితులలో గాని ఎన్నటికైనను పైకిరాగలరా? నాకు అట్లు కనుపడుటలేదు ఆంధ్రదేశములో రాష్ట్రీయ శాసనసభలోగాని రాష్ట్రకాంగ్రెసు సంఘములో గాని, జిల్లాకాంగ్రెసు సంఘములోగాని బ్రాహ్మ ణులు, కమ్మవారు, రెడ్లు, కొందరురాజులు నా

యుడ్లు, వీరే ప్రాముఖ్యము వహించి తమ తమ జాతులకై పోరాడుచున్నారు. కృష్ణా జిల్లాబోర్డు అంతా బ్రాహ్మణులు కమ్మవారే వీళ్లల్లో వీళ్లకు వైమనస్య ప్రబలి చున్నదేగాని, యీ చాకలి యీ మంగలి, యీ కుమ్మరి యీ దిగువ జాతుల కందరికి దిక్కెవ్వరు? హరిజనుల పేరుతో కూడ ఉత్తమ జాతులకే ఎక్కువ లాభం కలుగుచున్నది.

పైన చెప్పిన ప్రకారము సంపూర్ణమైన కుల ప్రాతినిధ్యము నిచ్చుటవలన బ్రాహ్మణులకు గాని కమ్మవారికి గాని నష్టమేమి కలదు? బ్రాహ్మణుల యిండ్లలో బ్రాహ్మణీకము పూర్తిగా ఉంచుకొన వచ్చును. రాజకీయములలో సర్వము సమానమే గనుక ఎవరు అభ్యంతరం పెట్టరాదు.

కాని ఇంకొకటి వెంటనే జరుగవలసియుండు ను. ఎంతధనం ఖర్చు పెట్టి అయినాసరే కంపల్సరీ ప్రైమరీ ఎడ్యుకేషన్ అనగా నిర్బంధ ప్రారంభ విద్యను వెంటనే అమలు జరుపవలెను. అట్లు జరుపుతే ప్రతి జాతిలోను క్రమముగా చదువుకుండి ప్రతిజాతి యువకులు ప్రతిజాతి బాలికయు కలసి వారి హైస్కూలు వరకు కలసి చదివితే అప్పుడు అంతర్జాతీయ వివాహములు సుసాధ్యమగును. మనహిందూదేశములో వేరే సోషలిజం అక్కర లేదు అందరు జాతులుకలసి సౌభ్రాతృత్వమునకై పాటుబడెదరు. ఇంతకంటె మంచి ఉపాయమును ఎవరు చెప్పలేరను కొనెదను. పై సీట్లుగాక ప్రత్యేక విద్యాసంస్థలు తరపున యితర వైజ్ఞానిక సంస్థలతరఫున ఉద్యోగస్థుల తరఫున యితరసీట్లు రిజర్వుచేస్తే గొప్ప తెలివితేటలు గల ప్రతివారు శాసనసభలలో చేరవచ్చును.

ఇది నేను మనస్ఫూర్తిగా వ్రాయుచున్నాను. గాని వేళాకోళముగాగాదు. [ఇంకొకదారి నాకు కనుపడలేదు

పైవిధముగా శాసనసభలు తయారుచేస్తే ఉద్యోగస్థులను మాత్రము ఎక్కువ తెలివి తేట లతో పరీక్షలు ప్యాసయినవారికి అన్ని జాతుల కోట్లతో నియమింప వచ్చును.

పక్షవాతం వచ్చినా కుట్రఖైదీని వదలలేదు.

లాహోరు సెంట్రలుజైలులో శిక్ష అనుభ వించుచుండే లాహోరు రెండవకుట్రకేసు ఖైదీ కామ్రేడ్ ఇంద్రపాలునకు రెండునెలల క్రింద పక్షవాతం జబ్బువచ్చి కాలు పూర్తిగా పడిపో యినది. ఏమాత్రం నయంకాలేదు. ఇతనిఆరోగ్యం ప్రమాదస్థితిలో వుండిగాన విడుదల చేయవలసిం దని అతనిసోదరుడు పంజాబుప్రధానికి వ్రాసి యున్నాడు. తీవ్రముగ అస్వస్థతలో వున్నాడు. కాబట్టి ఏవిధమైన రాజకీయప్రచారానికి అతను పూనుకోజాలడనికి, అసలు అతనికి దీర్ఘవ్యాధి మీద విశ్వాసం లేదనియుకూడ వ్రాశాడు.

ఆంధ్రనట లోకానికి ఆదర్శకుడు

ఆంధ్ర సుప్రసిద్ధ నటులలో కొందరగు పులి పాటి వెంకటేశ్వర్లుగారు యీవరకు జమీన్ రైతు పత్రికలో ప్రకటించినదెల్ల విపులముగా చది వితిని. ఆంధ్రనటులలో కొందరైనను నేటికి కళ్లు విప్పి నిద్రలేచినారని తెలియుట చాలా ఆనంద కరమే. కాని వెంకటేశ్వర్లుగారు తలపెట్టిన పని చాల గొప్పదనియు, దానిగూర్చి విమర్శించుట వలన అపని సమకూడుటకు బహుక్లేశముల కోర్వ వలయుననియు, అట్లుచేసినచో తిరిగి జయాపజయ ములు దైవాధీనములనియు తెలియుచున్నది. కాని వారియున్న అభిప్రాయము యీవరలోనే అందరికి తెలపాలేదు వారి అభిప్రాయ ప్రకారమే అనేక మంది నటులు ప్రయత్నించి కుదరక చెట్టుకొకరు పుట్టకొకరుగాపోయిరి. అట్టివానిలో మొదటిది మైలవరం కంపెనీ థియేటరు, రెండవది రంగూన్ ఆంధ్రజాతీయ నాట్యమండలియు, ఇంకను యిట్టివి ఎన్నియో కలవు. సురభి కంపెనీ, గుబ్బి హెచ్. వీరన్నగారి కంపెనీలు నేటివరకును చిరంజీవులై యున్నవి. అసలు మన ఆంధ్ర రాష్ట్రమందు నట కులకు కొద్ది పాటిలో వారి ఐకమత్యత లేకుండు టయు, నాట్యకళలను బాగుగ అభివృద్ధిచేయక పాడుచేయుటవలనను అట్టివిపత్తులు సంభవించును. కావున ఇకమీదట అట్టిదిరాకుండ ఆంధ్రరాష్ట్ర నాట్యమండలిని వెంకటేశ్వర్లుగారు అభివృద్ధిచేయ దురనియు, వారికి నాశక్త్యానుసారము నేను సాయ పడుదుననియు, నటసాభిమానులు ఎల్లరు సాయ పడుదురనియు ఆశించుచున్నాను.

సి. ఆర్. కృష్ణమాచార్య,
నాటకుడు.

చిత్తూరు జిల్లాబోర్డు ఎన్నికలు

మొత్తం 52 స్థానాలకు కాంగ్రెసు 51 పోటీ చేసి 48 గెల్చెను. క్రిస్టియనులు,ముస్లిములు,స్త్రీల రిజర్వు స్థానములన్నియు, కాంగ్రెసునకే లభిం చెను. సినిటుబోర్డువారు నిలుపలేదని కొందరు కాం గ్రెసుకు ఎదురు తిరిగి పోటీచేసిరి. వీరిపైన ఎ. పి. సి. సి. వారు క్రమశిక్షణచర్య గైకొన నున్నారు. ఇండిపెండెంట్లు అనిపేరు పెట్టుకొనిన అభ్యర్థులు దుష్ప్రచారమును, దౌర్జన్యములను గావించిరి. కాం గ్రెసు ప్రచారకులు వీరి ఆటలు సాగకుండా చేసి నందులకు కృతజ్ఞులము. పుంగనూరు, చంద్రగిరి ప్రదేశములలో ఇండిపెండెంటుఅభ్యర్థుల ఏజంటు కాంగ్రెసు వర్కరులను కొట్టిరికూడాను. ఒక పోలీసు కంప్లైయింటుకూడా చేయబడియున్నది

ఈ ఎన్నికలలో అఖండవిజయమునకు కష్ట పడిన, సాయపడిన కాంగ్రెసువర్కరులకు, అభి మానులకు, ఓటరులకు చిత్తూరుజిల్లా కాంగ్రెసు కమిటీ పక్షాన వందనము లర్పించుచున్నాను.

యం. శేషయ్య,
ప్రధాన కార్యదర్శి.

పాము మందు.

ఏపామైనను ఎట్టిపరిస్థితిలో నైనను యీ మందు అద్భుతముగ పనిచేయును.

అనేకములకొన్ని యెన్నియో కేసులలో పనిచేసినది.

డబ్బీ వెల రు 1-0-0

తేలుమందు.

ఈమందు ఎలక్ట్రిక్ వస్తువులతో తయారు చేయబడినది. అద్భుత గుణమిచ్చును.

సీసా వెల రు 0 12-0.

అజీర్ణ విధ్వంసిని

అజీర్ణమువలననే అన్ని వ్యాధులు కలుగు చున్నవి. ఆహారము జీర్ణించినచో శరీరమునకు పోషణగలుగును. కావున మానవుడు అజీర్ణ మును ముందు రూపు మాపవలసియున్నది

ఈమందు నాలుగు విధము లైన అజీర్ణముల యందును బ్రంహాస్త్రమువలెపని చేయును. ఇం తకు మించినదిలేదు.

డబ్బి వెల రు 1-8.0

వాడుకొనవలసిన విధులు మందుతో పంపబడును. మందులు వి. పి. ద్వారా పంపబడును. పోస్టేజి ప్రత్యేకము.

నిడుబోలు వెంకటసుబ్బయ్య,
పాముమందు డిపో,
పూరందూరు
కాళహస్తిపోస్టు,
చిత్తూరు జిల్లా

యూనాని వైద్యసారము

(తెలుగు)

నాడిపరీక్ష, వ్యాధులపేర్లు, వాటి గుణములు తగు చికిత్సలు ధాతుపుష్టి, క్షయ, పుబ్బసము కష్టవు, యిటువంటి కఠిన వ్యాధులకు నమ్మక మైన చికిత్సలు వ్రాయబడియున్నవి. సుమారు 400 పేజీలుకలిగిండుబౌండుచేసియుండు కాపీ1-కి రు2-8-0 పోస్టుఖర్చులు 0-7-0. కలయువారు.

రాజవైద్య H. M. కమాలుద్దీన్,
కార్వేటినగరం (చిత్తూరుజిల్లా)

---

2 రత్నములు

మహాత్మునిచే కనిపెట్టబడిన పునర్జన్మము కలిగించు, రెండురత్నములు

పుంసత్వ ఖర్జూరపు కాయలు-అమృతతిలా

నపుంసకత్వమును పోగొట్టి ధాతుపుష్టి వీర్య వృద్ధి దీర్ఘస్కలనమువల్ల స్త్రీ పురుషులకు ఆనం దము యిచ్చును. నరములకు పటుత్వము కలి గించును. ముసలివారు సహా 20 యేండ్ల బాలుర వలె శక్తికలిగియుందురు. 11 రోజులు 22 కాయ లున్న అమృతతిలా 1 సీసా సహా రు 6-0-0 పోస్టుఖర్చు వేరు. నిజమైన శక్తి, పుష్టి, కావలయు వారు 1 తూరి వాడి చూడుడు. మోసముకాదు

రాజవైద్య
H. M. కమాలుదీన్,
కార్వేటినగరం (చిత్తూరుజిల్లా)

ఆంధ్ర- అరవ విద్యార్థుల వివాదము:

—కోటపెద కృష్ణయ్య.

అరవ విద్యార్థి:—

చిత్తూరుజిల్లాలో - ఏ క్షణకోపమైన
గుర్తుకానోకఫాలు - వెత్తురివ్వనసామి
మిత్రనీ చెప్పుతో - వెంకటేశ్వరయాసామి
కొత్తిగామావాడే - ఒక్కమాట యామాట
యున్నగా నెల్లూరు - చెన్నపురమునింటి
పున్నారు మావారు - ఎన్నోకందలమంది
"చెన్నపట్నమేవారు - చెన్నానదీమాదే"
'ఆచెన్నదరిదాక - అరవకేకమురా'

ఆంధ్ర విద్యార్థి:—

అరవలోకి కీర్తి - అరవకే యికపైని
ఆర్యావులు...తో - ఎన్నాళ్లు బ్రతికెకే
చెన్నలో కేలాలు - పన్నయికు గా తింటు
పున్నారు మావారు - చెన్నదరి యాదెదవా"

***

ఎన్నగా మీవారు - అన్నానికే లేక
చెన్నపట్నము చేరి - తిన్నగా బలిశారు
చెన్నపురి చరితమును - విన్నావ యెవ్వరైన
తిరుపతి మాదనీ - తెగుర గా బలికేవు
తిరుమలా క్షేత్రాన - శ్రీ వైష్ణవులు మెంచు
మీకు సంబంధించు - మాకలా కోరు లే
కాని మీవా రెవరు - కానగా వచ్చుట
విన్నవో యెన్నవో - చెన్నపురి చేరితి
అన్ని మాకేనని - అరవబోకుమురా!

అరవ విద్యార్థి:—

ఏలరా యీరీతి - హేళనా చేతువు
రాష్ట్రవిభజనవాదు - రంగాని కెక్కరా!
మహామంత్రి రాజాజి - మావాడుగాదా!
మద్రాసు మెందలుగా - మరి చెన్నపురము
మనాకేమ లెవ్వని - మనముతో మాట
మరపిపోగలడోకొ - మాతోడ చెప్పే"
'మాయాజ్ఞ కానెట్లు - మరి మీరుగలరు'
మాదన్న చెన్నను - కాదనగలడా?

ఆంధ్ర విద్యార్థి:—

నోరుమూయర యింక - ఓయరవ పలువా!
మహామంత్రి మీవాడు - మమ్మేమిచేస్తాడు
"మద్రాసు మీకెట్లు - మరి లభ్యపడుతుంది
చెన్నమీదమనుటకు - యున్నవా! గుండెలు
తిరుపతి మీదనుట - కలలెక్కరా మీకు"
'రాజాజీ కానెట్లు - కాదేమనున్నాడో'
గాజులను తొడిగినా - ఓటలను కొన్నాడో"
'మనముతో మాటలను - మరికట్టి పెట్టండి!
మద్రాసు కాగటను - మరివిల్చి పలకండి!

***

తెలుగుబిడ్డలకోర్కె - తెలుసగవా! ఏరా!
ఆంధ్రజిల్లాల్లోన్ని - తిరుపతీ యారా!
ఆంధ్రపీఠులయొక్క - ఆస్తియదిరేయిరా!

***

"మద్రాసు, ఆర్కాటు, - కోలారు కుమారూరు
చెంగుల్పట్టు నగరము - చిత్రదుర్గముజిల్లా
బళ్ళారి, రాయచూర - రాణగము, మహాబూబు
నగరమును, మెదకును - నిజాం, ఆదిలా,
మధ్యరాష్ట్రములోని - ఆంధ్రచాందాజిల్లా,
బస్తరూరాజ్యంబు - జయపురము గంజాము,
వైజాగు, గోదావరి - కృష్ణ, గుంటూరు,
నెల్లూరుజిల్లాలు - చుట్టూనిలిచియుండ
అద్వైతమధ్యలో యుండుగా - అమరంగలారిదిగో!
కర్నూలు, కడపయును - అనంతపురమును,
కర్నూలు, నలగొండ - ఆంధ్రదేశ బల్లారియు
ఆవరంగలు తోడ - కరీంనగరమును"
"యీ తోమ్మిదియిదే - యాంధ్రప్రదేశమను
యీమండలములన్ని - యాంధ్రకేకమురా!
మా ఆంధ్రప్రస్తులను - మాకిచ్చితిరా!
యీమండలములన్ని - మాదన్నవాళ్ళురా"

రైతు:

—విశ్వనాథం.

పల్లెపట్టులా
పట్టపురాజా
ధరణీరత్నం
మా హాలధరుడూ?

ఆకలిబాణపు
దెబ్బలుతింటూ
చింపిరి గుడ్డలు
అంటుదొక్కతో
నవయుగగీతపు
రాగాలాపం
చేసేవాడే
మాకృషికుండూ

ఆకలిజ్వాలకు
ఆహుతియయ్యా
క్రాంతిపుజారిగ
కనబడువాడే
మా కర్షకుడూ

నలపినకొద్దీ
నలుగుచునుండీ
మూగనుబోలీ
యున్నవాడెగా
సింహానాదమున
గర్జిస్తుండెను
గజకేసరిమా
పశుపాలకుడూ

సన్యాసులవలె
శాంతినికోరక
క్రాంతినికోరే
కాలమూర్తిగా

పల్లెపట్టులా
పట్టపురాజా

సోమరిపోతుల
మసిజేయంగా
అగ్నికణంబయి
అవలోకించెడి
రౌద్రమూర్తిగా
మహాలధరుడూ

చిరకాలంబుగ
సిథిలతనొందీ
భావికాలపూ
భాగ్యవిధాతను
నేసేయంటూ
పల్కెనుగా మా
ధరణీరత్నం

స్వతంత్రభారత
గగనపుతారమె
రణరంగంబున
విహరిస్తుండెను
చూడండోయీ
సోమరు లెల్లరు

ముక్తిమార్గపూ
పథికుండయ్యా
ప్రాణదాతయే
పోవుచునుండగ
మార్గంబడ్డెదు
మానవు డెవ్వడు
కానగవచ్చును
కలియుగమందున

నకల మందుల చూచి మోసపోకుడు

40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలముబాధనివ్వాలిని.

అమృతాంజనము



అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయునొప్పులను బాపును, పార్శ్వపు నొప్పుల వారతొలగును, బెణ్లుకులు పోగొట్టును, జెలుబును తేలిచును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, మరియు తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,

మద్రాసు, బొంబాయి, కలకత్తా.

ఆంధ్రనాటక కళాపరిషత్తు.

నెల్లూరు సమావేశము.

డిసంబరు తే 25, 26, 27 దిలలో జరుగబోవు పరిషత్తుయొక్క ఆహ్వానసంఘసభ ఈనెల 23 తేదీ జరిగి అందు క్రిందితీర్మానములు చేయబడెను

(1) ఉపాధ్యక్షులతో రాజీనామా కోసం గిన శ్రీ కొత్తపల్లి లక్ష్మయ్యగారి స్థానమునకే శ్రీ రావుసాహెబు చుండూరు సుబ్బయ్యశ్రేష్ఠి గారినిన్ని, మరియొకస్థానమునకు శ్రీ కూనులూరి వెంకట శివరామయ్యగారిని ఎన్నుకొనడమైనది.

(2) ఆహ్వానసంఘాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తాము చేర్చుకొనే ఇతరసభ్యులతో చేరి కార్యనిర్వాహక సంఘముగానుండి ఆహ్వానసంఘమువారు చేయవలసిన అన్నిపనులు చేయవలయును.

(3) నెల్లూరు మండలములో నటీనటులను యీనెల తే 26 ది సాయంత్రము ఘం॥ 5-30 లకు పురమందిరములో సమావేశపరచి వారి సహకారమును కోరవలయును.

(4) ఆహ్వానసంఘ కార్యనిర్వాహకులతో ఈక్రిందివారు ఆయాపనుల విషయములలో ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసినది.

1. శ్రీ నేలనూతల సుబ్బరాయుడుగారు:— జనరల్ విషయములు, ఉత్తర ప్రత్యుత్తరములు.

2. శ్రీ కలువాల పట్టాభిరామిరెడ్డిగారు, శ్రీ రావుసాహెబు చుండూరు సుబ్బయ్యశెట్టిగారు, శ్రీ కూనులూరు ఆర్. పరమశివంగారు ప్రతినిధులకు భోజనాదివసతుల నేర్పరచుట.

3 శ్రీ కూనులూరు శివరామయ్యగారు, శ్రీ కలువాల పట్టాభిరామరెడ్డిగారు శ్రీ కాకుటూరు వెంకట రమణారెడ్డిగారు, శ్రీ పులిగుండ్ల వెంకటకృష్ణయ్యగారు ఆహ్వానసంఘ సభ్యులను చేర్చుట, చందాలను వేయించి వసూలుచేయుట.

4. శ్రీ మేనకూరు ఆదిశేషారెడ్డిగారు ఆర్థిక విషయము.

5. శ్రీ యరబడిపాటి సుబ్రహ్మణ్యంగారు విద్యార్థి సేవాదళమును ఏర్పించుట.

మరల తే 28 ది సాయంత్రం ఘం॥ 5-30 లకు పురభవనమున ఆహ్వానసంఘమువారి సమావేశము జరుగును. నెల్లూరు మండ లీయులు విరిగా ఆహ్వానసంఘములో చేరి పరిషత్తుయొక్క కార్యక్రమమును జయప్రదముగా సాగింపవలయునని కోరుచున్నాను.

నేలనూతల సుబ్బరాయుడు.
సంయుక్త కార్యదర్శి.

ప్రపంచ విమానాలు.

రష్యా	6500
జర్మనీ	4500
ఇటలీ	4200
ఫ్రాన్సు	3500
బ్రిటను	3500
అమెరికా	3000
జపాను	2500

1931 జనభా ప్రకారం హిందూదేశంలోని అంధులు 6 లక్షలు.

మునగాల ఎస్టేటు దౌర్జన్యములు.

—(†)—

శిస్తులకై స్త్రీ మెడలోని నగను జప్తుచేయుట.

ఈనెల 22, 23, 24 తేదులలో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి చలసాని వాసుదేవరావుగారు, నందూరి ప్రసాదరావు, అల్లూరి అప్పారావు గార్లతో కలసి మునగాల ఎస్టేటులో సంచారముచేసి అచ్చటి రైతులయొక్క కష్టాలను స్వయంగా చూచిరి. రైతులందరును తామ చెల్లించవలసిన శిస్తులకు సరియగు లెఖలను తెలుపవలసినదిగాను పంటలు లేనిలోకి తమ్ముకరకు శిస్తు తగ్గింపు వాయిదా చేయవలసినదిగాను, కోరగా ఎస్టేటువారు నిరాకరించి జప్తులను ప్రారంభించినారు. మగవారు ఇండ్లలో లేనపుడు తోరబడి, స్త్రీలను బెదరించి, జప్తులుగావించి నట్లును, ఒక స్త్రీ మెడలోనుండే కంటెను కూడా జప్తుగావించినట్లున్నా, పట్టా ముచ్చెలికాలు ట్రాన్సుపరు కాకుండానే, పట్టాదారు కానివారి ఆస్తినికూడా జప్తుచేసినట్లున్నా, ఒకరి బాకీలకై ఇంకొకరి ఆస్తి జప్తుచేసినట్లున్నా, సాగుచేయని భూములు పైన నూ, స్వంత భావుల క్రింద సాగర్యే భూములు సాగుకాక పోయిననూ శిస్తులకై జప్తులు చేసినట్లున్నా, ఇండ్లలో ఎవరున్నా లేకుండా తాళము వేయబడియుండగా తలుపులు పూడదీసి, తాం బడి బిందెలు దగ్గరా జప్తుచేసి, ఎచ్చట నుండి రావలసిన ఆపట్టాదారుతల్లిని నిర్బంధపర్చి దీనిమీదు మొత్తాన్ని రనూలు పర్చినట్లున్నా, రైతులచేత ఏవో కాగితములపై చేలిముద్రలు వేయించుకొన్ని వీమ్మకు చెల్లించిన రశీదు లిచ్చినట్లున్నా, ఇట్టివే అనేక విధములగు అక్రమాలు జరుగుచున్నట్లు రైతులు తెలుపుచున్నారు. ఈవిధంగా, దౌర్జన్యంగా జప్తులు చేయబడు చున్నపుడు, పోలీసులు దగ్గరనే యుండి అడ్డగించలేక పోగా, ఎస్టేటువారికి ప్రోత్సాహమిస్తూ రైతులను బెదరించి నటుల తెలిసినది. ఇట్టి అక్రమములు జరుగుచుండుగానే జమీన్ రైతుసంఘ ఉపాధ్యక్షులు ఉప్పల గాదయ్యగారు సె 144 క్రింద పిటీషన్ పెట్టగా జగ్గయ్యపేట సబ్ మేజస్ట్రీటు దానిని త్రోసివేసెను. రైతు నాయకులిచి యింతయుదిని రైతులను ధైర్యముచిదవలదనియు; ఎస్టేటువారి దౌర్జన్యములను ఎదుర్కొనుటకు సంసిద్ధులు కావలసినదనియూ, ఆంధ్రదేశమంతయూ మునగాల రైతుపోరాట మును ఆసక్తితోచూస్తూ సానుభూతిని చూపుచున్నదనియూ, జమీందారీ అక్రమాలను అరికట్టుటకు సత్యాగ్రహమునైనా జరపుటకు సంసిద్ధులు కావలసినదనియూ, ఇన్ని అక్రమాలు జరుగుచుండగా చూస్తూ మిన్నకుండిన ప్రభుత్వం తమకు సహాయం చేస్తున్నదని భ్రమపడక స్వశక్తిమీదనే ఆధారపడవలసినదనియూ, ఈ దౌర్జన్యములకుగల జమీందారీ విధానమునకు జనినదనియూ, పోషకియగు సామ్రాజ్యవాద ప్రభుత్వాన్నే రైతులు ఎదుర్కొనవలసియున్నదనియూ, అంతవరకు జమీందారీ బాధలు తప్పవనియూ అందుకై రైతులందరును రైతుసంఘాలలోను, కాంగ్రెసులోను చేరి తమ హక్కులకొరకై పోరాడ సిద్ధము కావలసినదనియూ, త్వరలోనే ఎస్టేటులన్నిందు ఆక్ట వరకింపబడి రైతులకు కొద్దిగా మేలుకలుగబోవుచున్నదనియూ, ఆ పరిణామము నడ్డగించుటకై జమీందారు ప్రయత్నములు గావించుచున్నారనియూ, వారి కుయుక్తులు నరికట్టుటకై రైతులు తీవ్ర ఆందోళన, పోరాటములను సాగించవలసినదనియూ, కాని జమీందారీ విధానాన్ని కుదుటుట్టించా లంటే సామ్రాజ్యవాద ప్రభుత్వమే నశించాలనియూ, అందుకై రైతులందరును స్వరాజ్య పోరాటంలో పాల్గొనవలసినదనియూ హెచ్చరించిరి. ముందు జరుగబోవు జమీందారీ దౌర్జన్యాల నెదుర్కొనుటకు ముందుగానే ప్రయత్నాలను సాగించవలసినదిగా జమీన్ రైతు సంఘమును కోరిరి.

మునగాల, నడిగూడెం ఎస్టేటు (ఎస్టేటు ముఖ్యపట్నం) శిరిపురం, శ్రీరంగాపురం, రామచంద్రాపురం, కరివిరాల, రేపాల గ్రామాలలో సభలు జరుపబడెను. వందలు వేలకొలదిగా రైతులు హాజరైరి. అప్పారావుగారి గీతాలు రైతులలో మిక్కిలి ఉత్తేజమును కల్పించి వారిమన్ననలకు మిక్కిలి పాత్రములైనవి. రైతులలో ఉత్సాహము, పట్టుదల, ఉద్యమమందు గాఢవిశ్వాసము నాయకుల సంచార ఫలితంగా ఇనుమడించినవి.

దివి తాలూకా కాంగ్రెసు సంఘము

కృష్ణాయీస్టు బ్యాంకు కాలువ రైతులకు హెచ్చరిక

దివితాలూకా కాంగ్రెసు సంఘము వారికి పై కాలువ క్రింద సాగుచేసిన భూమి 20 వేల యకరములకు 30 గ్రామములనుండి యీ నెలా కరు వరకు నీళ్లు యిప్పించవలసినది గనుక, మురుగు నీటి ఇబ్బందిని గూర్చియు అర్జీలు వచ్చినవి. సూపరింటెండెంటు ఇంజనీయరు గార్ని బెజవాడలో గొర్రెపాటి వెంకట వెంకటసుబ్బయ్యగారు (డి. తా. కాం. అ) శ్రీయుత కావూరి కోదండరామయ్య (డి. తా. రై. సం. ఉపాధ్యక్షులు) కలసి మాట్లాడిరి. అర్జీలలోని విషయములు యింజనీయరుగారు చూచుకొని వెంటనే ప్రభుత్వంవారికి పంపియుండిరి.

అర్జీలఫలితముగ రైతులిచ్చింది ప్రభుత్వమువారు గ్రహించి నీళ్లు వదలుచునే యుండిరి. నీటిని సఫరాచేయు కాలపరిమితి ప్రస్తుతం నిల్వవున్న నీటి మీదను పాతలాంగు కాపు పైరుకు అవసరం అనవసరమును బట్టి వుండునని యు పాతలాంగు కాపు రైతులకు యిబ్బంది లేని మొదల నవంబరు నెలాఖరు వరకు నీటిని సప్లయి చేయుటకు ఏర్పాటు చేయడమైనదనియు జవాబిచ్చిరి గాన రైతులకు తెలియపరచుచున్నాము.

కార్యదర్శి.

స్వామి సహజానంద సరస్వతి

ఆంధ్రదేశ సంచారము

అఖిలభారత కిసానుసభాధ్యక్షులును, సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులును అగు స్వామి సహజానంద సరస్వతిగారున్నూ కార్యదర్శులగు ఇందులాల్ యాజ్ఞిక్ బంకిం ముఖర్జీగారున్నూ జనవరి మొదటివారములో గుంటూరులో జరుగనున్న సెంట్రల్ కిసాను కాన్ఫరెన్సుకు హాజరై అటుపిమ్మట కొలది రోజులు ఆంధ్రదేశములో జమీందారీ ప్రాంతములలో సంచారము చేసెదరు. వీరి సంచార కార్యక్రమముయొక్క వివరములు త్వరలోనే ప్రకటింపబడును.

—నందూరి ప్రసాదరావు,

ప్రపంచంలో చదువు రానివాళ్లు

దేశం	100-కి
కెనడా	5
ఫ్రాన్సు	5
అమెరికా	6
బెల్జియం	7
ఎస్తోనియా	10
హంగేరీ	18
లిత్వేనియా	18
ఇటలీ	28
చెకొస్లొవేకియా	32
పోలండు	32
బల్గేరియా	39
రష్యా	40
గ్రీసు	43
స్పెయిన్	43
చైనా	45
పోర్చుగల్	62
ఈజిప్టు	85
ఇండియా	90

బొంబాయిలో లైబ్రరీలు

బొంబాయిలో కాంగ్రెసు మంత్రివర్గం యేర్పడిన తరువాత వయోజన విద్యావ్యాపక సంఘాలను విరివిగా ఏర్పాటుచేశారు. వీటి యాజమాన్యం క్రింద 8 వేల రీడింగురూములు, 2 వేల గ్రామ సర్క్యులేటింగు లైబ్రరీలు, 20 జిల్లా గ్రంథాలయాలూ వున్నాయి.

పంచాయతీకోర్టు - సైదాపురం

సైదాపురం గ్రామంలో పంచాయతీ కోర్టు వుంటూవున్నది. శ్రీ కన్నమేటు గారు, ఉప్పేడు మారేపల్లిగా, చుట్టుప్రక్కల 10 పరిగ్రామములకు గ్రూపుకేసి యీ గ్రామములకు గాను సైదాపురంలో, కోర్టుస్థాపించినారు. అన్ని గ్రామముల వంచి, మెంబర్లు యెలక్షు కాబడి తే 26-11-1938 తేది న రా-రా- శ్రీ, పాకాల లక్ష్మీ నరసారెడ్డిగారిని యీ కోర్టుకు, ప్రెసిడెంటుగా, యెన్నుకొన్నారు. కొన్ని గ్రామములు, గ్రూపుచేసి, పంచాయతీ కోర్టులేర్పాటు చేసిన విషయములో సివిల్, క్రిమినల్ కేసుల విచారణకు, చాలా అనుకూలత అని, ప్రజలు, వారి వుత్సాహమును వెలిబుచ్చుచున్నారు. యిదే ప్రకారము అన్నిచోట్ల, యేర్పాటు చేయుట యుక్తమని ప్రజాభి ప్రాయము.

—అన్నదానం రామయ్య

అద్భుతమగు

గ్రహచికిత్స.

సామాన్యములగు గ్రహములు, గాలి, మొదలగువానికి పోస్టుద్వారానే చికిత్స చేయబడును. సదరు గ్రహములు ఇచ్చటనుండియే ఆకర్షింపబడి కట్టుబాటు చేయబడును.

కఠినములగు గ్రహములు, ప్రయోగములు, మొదలగువానికి ప్రత్యేక చికిత్సలు చేయబడును.

సోమవుూడి కనకయ్య,
కాలినికేతన్, కోటెటిమిట్ట,
స్టేషనువాదాము పేట, నెల్లూరు.



పేలకొలది
కుష్ఠు బొల్లి సుఖ వ్యాధులు కుదర్చిన వైద్యులు
బి. రెడ్డి. అండ్ కో
గోపాలపురం, తూర్పు గోదావరి
ప్రొప్రయిటరు జి.వి.రెడ్డి

ముఖ్యముగా బిడ్డలకు
డోంగ్రే గారి
బాలామృతము

★ కరవు ★

వెంకటగిరి ఎస్టేటు.

రివిన్యూమంత్రిగారికి యస్టేటురైతులు సమర్పించుకొన్న నివేదిక.

వెంకటగిరి సంస్థానం యిలాకా దక్షిణ ఖండం (1) నాయుడుపేట (2) పోలూరు (3) మల్లాం (4) వెంకటగిరి (5) మనుబోలు యీ తాలూకాలలో యీ సంవత్సరము హస్త కార్తె మొదలు వర్షములు లేక పొలములు మెట్టపైర్లున్నూ యెండిపోయినవి. పశువులకున్ను గడ్డి దొరకకున్నది. మొత్తం భూములలో దున్న కే యిదివరకున్నూ వర్షము కురియలేదు. భూముల ఆధారం క్రిందనే కైనా పైరు పెట్టుకొనుటకు గడ్డి గ్రామములలో చాలా గ్రామములు రాతినేలలు కలిగిన గ్రామములైనందున అట్టి గ్రామములలో బావులు లేవు. యిట్టి పరిస్థితులలో యిప్పుడు ఒకవేళ వర్షముకురిసినను చెరువులు దుస్థితిలో యుండినందున రెండవ పంటకు తగినంతనీరు నిల్వకొని పైరు పాడు చేసుకొనుటకు వీలుపడదు.

యిప్పటికే రైతులకద్ద యున్న గింజలు సేద్యమునకు ఖర్చుపెట్టుకొని, తిన తిండికేక, కట్టు గుడ్డలులేక అల్లాడుచున్నారు. యిట్టి రైతులు జీవించుటకే దుర్లభముగా యుంటూ యున్నవి. యికకటకాటకాదా వర్షముకురియనిచో మనుష్యులకు కూడా త్రాగుటకు నీరు దొరకుట చాలా గ్రామములలో దుర్లభమైయున్నది.

యిప్పట్లో గవర్నమెంటు వారు కరువుపనులు పెట్టకున్న రైతులు బ్రతుకలేరు.

యీ యస్టేటులో చెరువులు మరమ్మతు చేయక శిథిలపడియున్న సంగతి లోకవిదితమైయున్నది యిట్టి తరుణములో కాంగ్రెసు ప్రభుత్వమువారు ప్రజల క్షేమమే తమ ఆదర్శముగా యుంచు కొనువారైనందున యీ గ్రామముల రైతులు జీవించు ఉపాయములు కలుగజేయుదురని మా ప్రార్థన.

ఎస్టేటులోని చెరువులు శిథిలమైయున్న విషయము పైన వుదహరించియేయున్నది

అట్టి చెరువులకు గవర్నమెంటువారి కరవుపని ఎస్టిమేట్లు చేయించి అట్టి ఎస్టిమేట్లకు ఆయా గ్రామములకు కావలసిన ద్రవ్యమును గవర్నమెంటువారే అప్పుగా వాయిదాలతో నిర్ణయించి ఇచ్చుచేయించుచు గ్రామము మరమ్మత్తు పనులు ఆ గ్రామ పంచాయితీలకే అప్పగించి, ఆ గ్రామ రైతులవల్లనే పనులు జరిగించవలెను. లేకున్నా, పరత పంచాయితీలకు పనులు జరిగించుట కున్నా, ఆ గ్రామమునకు కర్చుపడిన మొత్తము, ఆ గ్రామకిస్తు చేరినాలోనుండి పేష్కషు మొత్తం గాక తక్కిన మొత్తములతో వాయిదాల ప్రకారం రాబట్టు కొనుటకున్నూ, పుత్తర్వు కరుణించ ప్రార్థన.

ఈసంవత్సరం మెట్టలతోసహా యెండిపోయినది కనుక గవర్నమెంటు రెవిన్యూ అధికారులవల్ల తనిఖీ చేయించి కిస్తుమాఫీరాయి తీ ఇప్పించ వలెనున్నూ, గవర్నమెంటు అధికారులకు పుత్తర్వు దయచేయించ ప్రార్థన.

యిటువంటి పరిస్థితి ప్రకారం 1846 సంవత్సరములో ఎస్టేటు చెరువుల మరమ్మతు సంవత్సరాలు వాయిదా పొడిగించుటకు కరుణించ ప్రార్థించు చున్నాము.

పి. కోదండరామిరెడ్డి.

ఉదయగిరి తాలూకా

వర్షాభావమైనది. ఆరుక ఆడిగారుల మెట్ట పైర్లన్నియు కుడుముట్ట వగింపుచున్నవి. రాగి సంకటి తినదగిన ప్రజలకు పుష్టిని ఆహారముగా పోగించుచుండు రాగిపయిరు లేకుండుటకు చాడలు కట్టలోనే బావులలో నీరులేదు. గడ్డి నీరులో పెట్టబడిన వరిపయిరు గడ్డిపరకతో పెట్టబడిన కొన్నిపైరు క్షేత్రోద కలిపించి ఈ తాలూకా గ్రామములన్నిటిలో, దాళోలు, వెంకటాపురం మొదలు గాగల కొండపరకర గ్రామములవారిస్థితి వర్ణించనలవి కాదు. బంగారుభారిము వావి కొనిపోయిండు తూర్పుపాటివారి పశువులను యీ కలిగొండ ప్రాంతములకు తోలుటవల్ల పశువుల వ్యాధులు ప్రారంభమై, పశువుల మాథారముగా జీవించువారిని పశుసాలన పెంపకము కష్టమైనది. తూర్పు పాటిపశువులు ఈ కొండప్రాంతములలో వండల కొలది చనిపోవు మరణపు ప్రకటించకనే తెలుపలగుటకే తెలుపనలేని యీ వివరములస్థితి చెప్పలేరు. పైపలా లేవు ధాన్యమా లేదు. ద్రవ్యమా నున్న పశువుల మరణములా అసంఖ్యాకములు. త్రాగుటకు జలమభావము. ఇంతకంటె ఘోరక్షామ మెద్దియైనా యుండు నాయని తలంపు.

యిప్పటికి మూడు ఒకనెలలోపలనుండి పై గ్రామములలో పశువాద్యము ప్రారంభమైనది. యిప్పటికి దాదాపు 550 పశువులవర్కు చనిపోయినవి. ప్రజాప్రభుత్వ పరిపాలనలో యిందు విషయమై ఏలాటి చర్యతీసుకొనకుండుట మిక్కిలి శోచనీయమని చెప్పవలసియున్నది.

నారపరెడ్డి వోబులురెడ్డి.

శ్రీ

వేదం వేంకటరాయశాస్త్రి వర్థంతి.

నెల్లూరు ప్రొగ్రెసివు యూనియను వారి యాజమాన్యమున డిసెంబరు 31 తేదీన జరుగబోవు శ్రీ వేదము వెంకటరాయశాస్త్రి వర్థంత్యుత్సవ సందర్భమున సంస్కృతాంధ్ర ముఖపాఠములలో పోటీపరీక్షలు జరుగును.

సంస్కృతములో నియమిత భాగము:— రఘువంశము 16 సర్గలో 10 మొదలు 22 కొనవరకు శ్లోకములు.

తెలుగులో నియమిత భాగము:— వేదము వెంకటరాయశాస్త్రిగారి రత్నావళీ నాటకకృతి యారంకమున రాజు స్వగతము మొదలు వసంతుని ప్రవేశమువరకు.

కళాశాలలలోను, ట్రయినింగు స్కూళ్లలోను హైస్కూళ్లలోను చదువు విద్యార్థులు, విద్యార్థినులు పోటీచేయ అర్హులు. అభ్యర్థులు ఒకదానికి గాని రెంటికిగాని పోటీచేయవచ్చును. పోటీచేయ దలచినవారు డిసెంబరు 15 తేదిలోపుగ తామ పోటీచేయదలచుకొన్న పత్రికలను, తమ పాఠశాలాధ్యక్షులవారి సర్టిఫికేటు యూనియను ఆఫీసులో యివ్వవలెను.

బహుమతులు పరీక్షలపు ప్రకటించబడును.

జె. వి. సుబ్బారామయ్య,
కార్యదర్శి

సంస్థానాల విషయాలు

—x—

మయూరభంజి

ప్రజాభివృద్ధికరమైన విషయాల్లో ప్రజాభిప్రాయాన్ని పరిపాలకుల దృష్టిలోనికి తీసుక రావడానికిగాను "ప్రజాసభ" ఒకటి నిర్మించబడింది. దీనిలో సగంమంది సభ్యులు దివాను నియోగితులు. మిగతవారు సంస్థానంలోని పురుషులచే ఎన్నుకోబడ్డవారు.

మణిపూరు

అస్సాములో నుండే మణిపూరు సంస్థానంలో ప్రజాప్రతినిధులుగల శాసనసభను యేర్పాటు చేయవలసినదిగా కోరుచూ సంస్థాన ప్రజలు 500 మంది సంతకములుచేసి మణిపూరుమహారాజా గారికి, అస్సాం గవర్నరుకు, మణిపూరు పొలిటికల్ ఏజంటుకు పంపిరి.

హైదరాబాదు

సత్యాగ్రహం జరుగుతూనే వుంది

అఖిల భారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు డా॥ పట్టాభిగారును, హైదరాబాదు సంస్థాన కాంగ్రెసు సంఘ తాత్కాలిక అధ్యక్షుడు దామోదర దాసుగారు తే 23 ది సెయిగాన్లో గాంధి మహాత్మునితో హైదరాబాదు సత్యాగ్రహాన్ని గురించి చర్చించారు. సేత్ జమ్నాలాల్ బజాజి, జవహారిలాల్ గార్లుకూడా యీచర్చలో పాల్గొన్నారు.

నైజాం సత్యాగ్రహ ఉద్యమాన్ని అణచివేయడానికి బ్రిటిషు ప్రభుత్వం వారు హైదరాబాదులోనూ సరిహద్దు ప్రాంతాలలోనూ సంస్థానాధీసుల పట్టాన్ని అములు పెట్ట బోతున్నారని తెలియుచున్నది ఇందువల్ల ఇతర ప్రాంతాలనుండి హైదరాబాదుకు వెళ్లేవారిని బ్రిటిషు ప్రభుత్వంవారు ఆటంకపరచి శిక్షిస్తారు. నైజాము రాజ్యంలో బ్రిటిషు పటాలాలు ఉద్యమాన్ని అణచివేయడానికి పూనుకొంటవి- అని తెలియుచున్నది.

పోలీసు కుండగాలు.
గోలకొండ పత్రికనుండి.

అయిలాపురం పద్మశాలీయులు మొహతరపు పన్ను విషయంలో దొరగారితో మొరపెట్టుకొనుటకు బండలింగాపురమునకు వెళ్లిరట వారి మొరవిని ప్రభువుగారు సంకు రాములు, సంకు మల్లయ్య మొదలగువారిని వంగబెట్టి బండలెత్తించినారట. ఇట్టి దారుణములు పీరికి లోబడిన గ్రామములాదంతట ను విరివిగజరుగుచున్నవి.

భవనగరు

ప్రజలకు స్వపరిపాలన ఏవిధముగ యివ్వవలయునను విషయమై దివానుగారు గాంధీజీ, పటేలుగార్లతో సంప్రదించిరి.

రాజకోట

ఈసంస్థాన విషయంలో సమాధానం కుదర్చడానికి గాంధిమహాత్ముడు, వల్లభాయిపటేలుగారతో సంప్రతింపులు జరిపినారట

బరోడా

ఈసంస్థానంలో పరిస్థితులు విషమిస్తున్నాయనియు శాంతిని నెలకొల్పమనియు బరోడ దివాన్ సర్. వి. టి. కృష్ణమాచారిగారికి అఖిల భారత కిసాన్ సంఘకార్యదర్శి ఇందులాల్ యాజ్ఞిక్ గారు క్రిందిటెలిగ్రామును పంపారు:

"హాలీలతో సఖ్యభావం చూపినందుకు మర్యాదస్థులైన పౌరులను భూస్వామి వర్గంవారు పట్టపగలు బజారులలో కొడుతున్నారు. మంగ్రోలులలో పరిస్థితులు చాలా ఘోరంగా వున్నాయి. రాణిపరాక్ కర్షకులను, హాలీలను భయకంపితులను చెయ్యడానికి భూస్వాములవర్గంవారు లాఠెట్ మొదలైన గ్రామాలమీదికి దోపిడి వెళ్లుతున్నారు. రక్తపాతం జరుగవచ్చును. పోలీసు కమీషనరునుపంపి శాంతిని నెలకొల్పవలెను.

స్టౌ బీడీ



వార్తాలహరి

విదేశీ సారాయిమీద పన్ను

విదేశీ సారాయి దిగుమతిమీద దిగుమతిపన్ను విధించాలని మధ్యరాష్ట్రాల కాంగ్రెసుమంత్రివర్గం తీర్మానించింది. పెద్ద బాటిలుమీద 0-8-0 చిన్న బాటిలుమీద 0-1-0 పన్ను వేయబడును.

* * *

భారత క్షీర పరిశ్రమ.

ఎక్కువగా పాలిచ్చేజాతుల పశువులను వృద్ధి చేయడానికి క్షీరశుద్ధీకరణ సంఘాలను నిర్మించుటకు వ్యవసాయ పరిశోధకసంఘంవారు ప్రయత్నిస్తున్నారు.

* * *

పండ్ల ప్రోత్సాహము.

పండ్లను అధికంగా తినవల్లు చేయడానికి బొంబాయి ప్రభుత్వంవారు కృషిచేయు చున్నారు. గ్రామాలలో ఫలవృక్షాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ శాఖవారు ప్రయత్నిస్తున్నారు.

* * *

దేవాలయాల్లో హరిజన ప్రవేశానికి వ్యతిరేకం

మలబారులోని అనేక పెద్ద దేవాలయాల ధర్మకర్తల పక్షాన హరిజనప్రవేశం ఆక్షేపించుచు ఎం. సి. ఉదయవర్మగారు మద్రాసు ప్రభుత్వం వారికి ఒకవిజ్ఞప్తిని సమర్పించారు.

* * *

త్రాగుడు మానినందున రు 5440-12-0 మిగులుబాటు.

మదనపల్లిలో మద్యనిషేధము మొదలు పెట్టినప్పటినుండియు కార్మికులు, కూలీలు, బీద రైతులు త్రాగుడు మానివేయుటవల్ల మదనపల్లి కోఆపరేటివ్ బ్యాంకునందు రు 5440-12-0 లను దాచిపెట్టకల్గిరి.

* * *

గడ్డిబీడుల అభివృద్ధి.

మద్రాసురాష్ట్రంలో గడ్డిబీడుల అభివృద్ధి చేయడానికి క్రొత్తస్కీము రావొచ్చు ఇంపీరియల్ పరిశోధకసభలో యస్. వరదాచారి యం. యల్. ఏ. గారు ప్రవేశపెట్టెదరట.

* * *

ఆసుపత్రులలో దంపుడుబియ్యం

ఉత్తరఆర్కాడు, దక్షిణఆర్కాడు, తిరుచునాపల్లి, తిరునల్వేలి, తంజావూరు, గుంటూరు, జిల్లాలలోని ఆసుపత్రులలో దంపుడు బియ్యము ప్రవేశపెట్టబడినవి. ఇచ్చటి ఫలితాలచూచి మిగతా జిల్లాలలో ఉపయోగించ బడును.

* * *

కెమాల్ పాషా మరణశాసనం.

ఆస్తి 10 లక్షల పౌన్లు దీనినంతా టర్కీలోని ప్రధాన రాజకీయసంస్థయగు పీపిల్సుపార్టీకి వదలిపెట్టారు. ఎస్టేటుమీద వడ్డీమొత్తం సోదరికి, 5 గురు పెంపకపు కూతురులకు వ్రాశారు. గుర్ఘట్ అనే ఆమెకు ఒకయిల్లు కట్టియివ్వడానికి ఏర్పాటు చేశారు. ప్రెసిడెంట్ ఇస్మాయిల్ పుత్రులిద్దరికి విద్యాగరపడానికి కొంతధనం ఇచ్చారు. మిగిలిన వడ్డీమొత్తం టర్కీ భాష, చరిత్ర పరిశోధన సంఘంవారికి ఇచ్చారు.

* * *

బొంబాయి ప్రభుత్వంవారి వైద్య విధానము.

బొంబాయి ప్రభుత్వంవారు గ్రామాలలో వైద్యసహాయాన్ని ఎక్కువగా కలిగించడానికి ఏర్పాట్లు గావించుచున్నారు. బీదవారికి ఉచితంగా వైద్యసహాయం చెయ్యాలనీ, భాగ్యవంతుల వద్ద ఒక నిర్ణీతరేటుప్రకారం ఫీజు వసూలు చెయ్యాలనీ ప్రభుత్వంవారు నిశ్చయించారు

* * *

గ్రామోద్యోగుల హక్కు.

వంశపారంపర్యానుసారంగా గ్రామోద్యోగుల నియమించు పద్ధతి తొలగించెదరా అని అసెంబ్లీలో మాధవరావు గారు ప్రశ్నించగా ప్రభుత్వము వారు అట్టి ఉద్దేశ్యములేదని జవాబు చెప్పిరి.

* * *

ఫెడరేషను గురించి రాజప్రతినిధి ప్రకటన.

డిసెంబరు 19 తేదీన కలకత్తాలో అసోసియేటెడ్ కామర్సు ఛేంబరు సభలో ఉపన్యసించేటప్పుడు రాజప్రతినిధి గారు ఫెడరేషన్ గురించి ఒక ప్రకటన గావిస్తారని ఆధ్యక్ష పత్రికలు తెల్పుచున్నవి

* * *

ఫ్రాన్సులో లక్షమంది సమ్మె.

25 తేదీన లక్షమంది కార్మికులు సమ్మెకట్టిరి. ఒక్క మార్సెయిల్స్ జిల్లాలో 25 వేలమంది గనిపనివారు, 25 వేలమంది మెటల్ పనివారు సమ్మెచేశారు.

* * *

హైదరాబాదు ముస్లింలీగు

ముస్లింలీగు సభ్యులెవ్వరు ప్రభుత్వం వారితో ఏకీభవించి స్టేటుకాంగ్రెసు కార్యక్రమాన్ని అనుసరించరాదని ప్రయత్నిస్తున్నారు.

* * *

మద్రాసుకు కర్నల్ మ్యూర్ హెడ్

ఇండియాలో సంచారము చేస్తుండే ఇండియా సహాయ కార్యదర్శి మ్యూర్ హెడ్ గారు 30 తేదీన విమానంలో మద్రాసుకు వచ్చిరి.

* * *

వందేమాతరం గీతముపై నిషేధము.

హైదరాబాదులో ఉస్మానియాయూనివర్సిటీ హాస్టలులో హిందూవిద్యార్థులు వందేమాతరం గీతము పాడినందుకు ప్రొవైస్ ఛాన్సలరు వీరిని వెంటనే హాస్టలునుండి తరిమివేసిరి

లక్ష్మి వారి అసమాన చిత్రములకు ఎదురు చూడుడు

అపూర్వపౌరాణిక గాథ

రాధాకృష్ణ (తెలుగు)



తారాగణము:—

స్థానం నరసింహారావు

దక్షిణ ఇండియాలో ప్రఖ్యాతి గణించిన అమెచ్యూర్ నటీనటులు.

నూతన భావాలు- అపూర్వ పోకడలు- అందమగు సెట్టింగులు

ఇక్కడులోను, ప్రేక్షకుని వింతమైన విషయాలతో

దిగ్భ్రమ చెందించుటలోను, అద్వితీయమగు చిత్రము.

డైరెక్టర్:- ఆనందప్రసాద్, కపూర్.

స్టూడియో హన్సపిక్చర్స్. కొల్హాపూర్.

Apply for Booking:—
Lakshmi Cinetone- 146 Broadway - Madras.
or
Lakshmipuri - Kolhapur

Printer Publisher, and Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St., Nellore.